VASAVI SAROVAR
KUKATPALLY - HITEC CITY
TS RERA NO. P02200006766

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 222 పేజీలు : 10+4 వెల : 8.00

VASAVI GROUP
You dream. We deliver.




VASAVI GROUP
You dream. We deliver.
THE EPITOME OF
LUSH & LUXE
VASAVI SAROVAR
KUKATPALLY - HITEC CITY
TS RERA NO. P02200006766
CLUB VASAVI
96,660 Sqft.
3 Clubhouses
CELEBRATIONS
Business Lounge
Party Lawn
Multipurpose Halls
Swimming Pool
GAMES & FITNESS
Gym
Meditation & Yoga
Indoor Games
Shuttle Court
LIFESTYLE
Super Market
Clinic & Pharmacy
Spa & Salon
Creche
100+ WORLD CLASS AMENITIES
RECEPTION
GYM
KIDS PLAY AREA
THEATRE
YOGA & MEDITATION HALL
SWIMMING POOL
LOCATION MAP
MAP NOT TO BE SCALED
NH - 65
KUKATPALLY
SHANTHI NAGAR
D-Mart
Indus Fortune
RTA Office Kondapur
KPHP PHASE-4
IDL Lake
Y Junction Bala Nagar Rd
Moosapet Metro St.
Hi-Tec City Rly. St.
KIMS Hospital Kondapur
Yashoda Hospital
Site
Kamuni Cheruvu
Chinna Maisamma Cheruvu
Bharat Nagar Metro St.
KONDAPUR
KOTHAGUDA
Google Hyderabad
Borabanda Rly. St.
Sanathnagar Rly. St.
Erragadda Metro St.
N Convention
ERRAGADDA
HI-TEC CITY
BORABANDA
MOTI NAGAR
Cyber Towers
Hi-tec City Metro St.
Medicover Hospital
MADHAPUR
AIG Hospital
Durgam Cheruvu Metro St.
Hotel Jubilee Ridge
YOUSUFGUDA
Krishna Kanth Park
IKEA
Tonique
Madhapur Metro St.
VASAVI GROUP dives into Hyderabad's environmental growth with LAKES ADOPTION
SRI YERRAM VIJAY KUMAR
Chairman & MD, Vasavi Group
and SRI RAJIV KUMAR AGARWAL
Vice Chairman, Vasavi Group
Receiving a copy of the MOU signed for
DEVELOPMENT OF LAKES IN HYDERABAD UNDER CSR
From SRI K. T. RAMA RAO
Hon'ble Minister for Municipal Administration & Urban Development, Telangana State
KOMATI KUNTA CHERUVU Bachupally
CHINNA MAISAMMA CHERUVU Kukatpally
MUNDI KUNTA Hitec City
LOCATION HIGHLIGHTS
3 MIN.
Moosapet Metro Station
Asian Cinema
D-Mart
Vishal Mega Mart
Restaurant & Bar
5 MIN.
Jubilee Hills
Sarath City Mall
Nexus Mall – Lulu Mall
JNTU – Omini Hospital
Ankura Hospital
10 MIN.
Novotel – Shilparamam
KIMS – Hitex
Cyber Tower
Yashoda Hospital
Hitech MMTS Station
+91 90191 00099 | www.thevasavigroup.com |
SALES OFFICE : VASAVI GROUP, 1st Floor, North End, Opp. Park Hyatt, Road No. 2, Banjara Hills, Hyderabad
SCAN TO DOWNLOAD BROCHURE
Disclaimer: This advertisement does not constitute an offer and / or acceptance and / or contract and / or agreement and / or transaction and/or any intention thereof and / or a disclosure under any statute of any nature whatsoever. The pictorial/other representation herein, the layout, number of buildings / towers / wings / structures, facilities and amenities are merely creative imagination and an Architect's impression and are only indicative. Actual product may vary / differ from what is indicated herein. The photograph contained herein may be stock/standard photography used for the purpose and have been taken at a location other than the project site and are used to indicate a conceptual lifestyle. All norms, requirements pertaining to the environment, Fire Services, GHMC Rules and Regulations have been adhered to while designing the property.

# హైదరాబాద్‌లో టిపిసిసి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అరెస్ట్



తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్‌ను చార్మినార్ పోలీసులు అరెస్ట్ చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పాతబస్తీ చార్మినార్ సమీపంలోని గుల్జారా హౌస్ వద్ద శనివారం రాత్రి టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్‌ను చార్మినార్ పోలీసులు అరెస్ట్ చేశారు. పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గుల్జారాహౌస్ వద్ద తిరగబడదాం, తరిమి కొడదాం కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్ విడుదల చేసే కార్యక్రమం జరగవలసి ఉంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి,ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావ్ ఠాక్రే,ఎఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, పులిపాటి రాజేష్ కుమార్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమానికి చార్మినార్ పోలీసులు అనుమతి ఇవ్వలేదు.ముందస్తు జాగ్రత్తగా చార్మినార్ పోలీసులు టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్‌తోపాటు మరో ఐదు మంది కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు.కొంత సమయం తర్వాత పోలీసులు వారిని విడిచి పెట్టారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మహ్మద్ నిజాముద్దీన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లీయుల్లా షరీఫ్,జి.కన్నయ్యలాల్, రాజేష్, అర్షాద్, కె.వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విజయవాడ వెళ్లేందుకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లేందుకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్‌కు గన్నవరం విమానాశ్రయ అధికారులు అనుమతి నిరాకరించారు.శనివారం సాయంత్రం గం 4.40నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ బేగంపేట నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకు నేందుకు వచ్చారు. తన ప్రత్యేక విమానం ఇంజన్ ను కూడా స్టార్ట్ చేసారు.అయితే అక్కడి అధికారులు అనుమతించకపోవడంతో ఆయన గం 4.40నిల నుంచి గం 4.55నిమిషాలు అంటే 15నిమిషాలపాటు బేగంపేట విమానాశ్రయంలోనే ఎదురు చూసి ఆ తరువాత వెనుదిరిగి వెళ్లిపోయారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### ఆర్థికమంత్రి హరీశ్‌రావుకు సిపిఎస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సీపీఎస్ యూనియన్ నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న 1,72,000 ఉద్యోగ, ఉపాధ్యాయులకు కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్‌లు మంత్రికి విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ రద్దు మరియు పాత పెన్షన్ విధానం అమలుపై సమగ్ర నివేదిక అన్ని వివరాలతో కూడిన నివేదికను వారు మంత్రికి అందజేసినట్టు తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు గురించి మంత్రి హరీష్ రావు వివరాలను తెలుసుకున్నారని తెలిపారు. 2004సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము మరియు ఉద్యోగి కంట్రీబ్యూషన్‌లు కలిపి ప్రస్తుతం ఎన్‌పీఎస్ ట్రస్టులో జమ అయిన పెన్షన్ నిధి మొత్తం రూ. 16,500 కోట్లు ఉంటుందన్నారు. సీపీఎస్ రద్దు వల్ల ప్రతి ఏడాది ఎన్‌పీఎస్ ట్రస్టులోనికి వెళ్లే ఉద్యోగి కంట్రీబ్యూషన్ మరియు ప్రభుత్వ కంట్రీబ్యూషన్ ప్రస్తుతం రూ. 2000 రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మిగులుతుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగి సర్వీస్ పెరిగిన కొద్ది ఉద్యోగి కంట్రీబ్యూషన్ మరియు దానికి సమానంగా ప్రభుత్వం ఇచ్చే కంట్రీబ్యూషన్ కూడా పెరుగుతుందని గుర్తుచేశారు. భవిష్యత్‌లో ఇది ప్రభుత్వం పాత పెన్షన్ విధానంలో ఇచ్చే పెన్షన్‌ల కన్నా ఎక్కువ ఉండే అవకాశం ఉంద న్నారు. సీపీఎస్ రద్దు మరియు పాత పెన్షన్ అమలు వలన ప్రభుత్వానికి ఇప్పటి కప్పుడు ఆర్థికభారం నయాపైసా ఉండదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# ‘బిసి బంధు’ జిఓకు బిఆర్ఎస్ సర్కారు తూట్లు

● బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఆ పార్టీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** బిసి కులవృత్తి దారులకు రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఇసామంటూ బిసి బంధు స్కీం ప్రకటించి జాతీచేసి జీఒకు బిఆర్ఎస్‌స సర్కారు నిబంధనలకు తూట్లు పొడుతుందని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్పంచులు మొదలు ప్రతిపక్ష శాసనసభ్యుల వరకు ఏ ఒక్కరికి బిసి బంధు జాబితా ఇవ్వం లేదన్నారు. అధికార పార్టీ నాయకులకు నచ్చినోళ్లకే బిసి బంధు ఇస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా ప్రతి యేటా శాసనసభ్యులకు ఇవ్వాల్సిన రూ.5కోట్లు ఎగ్గొడుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కలవరు, గౌరవించరన్నారు. బిసి బంధులో పేరు నమోదు కోసం అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి మొదలు ఉన్నతాధికారుల వరకు అర్హులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన 93 కులాల్లో కేవలం 14 కులాలకు మాత్రమే బిసి బంధు ప్రకటించి మిగితా కులాల వారికి ఇబ్బడం లేదన్నారు. బిసి బంధులను శాసనసభ్యుల ద్వారా అందజేస్తామని జిఓలో ప్రకటించిన ప్రభుత్వం ప్రతిపక్ష శాసనసభ్యులను మాత్రం విస్మరిస్తోందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్న చోట కనీసం బిసి బంధు లబ్ధిదారుల జాబితా కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమైన ప్రక్రియ అన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వాలని జిఓలో పేర్కొన్న, కొన్ని చోట్ల ఒక్కో ఇంట్లో ఇద్దరు చొప్పున బిసి పథకం అందిస్తున్నారన్నారు. బిసి బంధు జాబితా వివరాలు గ్రామ పంచాయతీల్లో బోర్డులోనూ నమోదుచేయడం లేదన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యులకు బిసి బంధు జాబితాను ఇవ్వని కలెక్టర్‌పై చీఫ్ సెక్రటరీ, ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామన్నారు. బిసి బంధు పథకం కోసం సిద్దిపేట జిల్లా నుంచి ఆన్‌లైన్ ద్వారా 26 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. 55శాతం ఉన్న బిసిల్లో కేవలం మూడు నుంచి నాలుగు శాతం బిసిలకు మత్రమే కల్పించడం దుర్మార్గం అన్నారు. 93 బిసి కులాల వారందరికి బిసి బంధు అమలుచేయాలి, పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పాలమూరు ప్రజలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలి

పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభించడం సిగ్గుచేటు

కృష్ణా జలాలు ఎపి దోచుకుంటున్నా సిఎం మౌనం

కాంగ్రెస్ సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తిగా నిర్మించకుండా ప్రారంభించడం సిగ్గుచేటని పాలమూరు ప్రజలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి నిందించారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లా డుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సొంత జిల్లా నేతలే అడ్డుకున్నారని సిఎం కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకడు నాగం జనార్దన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు తాను అడ్డుపడ్డట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాని నాగం ప్రకటించారు. ఒకవేళ నిరూపించకపోతే కెసిఆర్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని సవాల్ విసిరారు. జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో కేసులు వేసిన వ్యక్తులు ఇపుడు మీ పంచనే వున్నారని ఈ విషయం కెసిఆర్ పోటీ చేసే నియోజకవర్గంలో ధీటుగా ప్రచారం చేసి ఆయనను ఓడిస్తామని నాగంజనార్థన్‌రెడ్డి శపథం చేశారు. పాలమూరు రంగారెడ్డి 30నెలలలో పూర్తి చేస్తానని చెప్పి 90 నెలలు అయినా పూర్తి చేయలేదని దుయ్యబట్టారు,.పాలమూరు రంగారెడ్డి నిర్వాసితులకు దేశచరిత్రలో ఇవ్వని పరిహారం ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తలనర్కుంటానని ఆయన గతంలో నిర్వాసితులనుద్దేశించి చేసిన ప్రకటనలు గుర్తుచేశారు. నలుభైశాతం కూడా పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభం చేయడం కాదు ముందు ముక్కు నేలకు రాసి తలవంచి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ప్రాజెక్టులో 31 పంపులు వుండాలి కాని ఒకటే పంపు ఏర్పాటు చేసి దానిని మాత్రమే వెట్ రన్ చేస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు. తెలంగాణకు 574 టిఎంసిలు కెటాయించాల్సి వుండగా 299 టిఎంసిలకు కెసిఆర్ ఒప్పుకొని ఆంధ్రారాయలసీమకు నీళ్ళు కొల్లగొట్టే అవకాశం ఇచ్చారని ఆరోపించారు. రాయలసీమను సస్యశ్యామం చేసి దక్షిణ తెలం గాణను ఎడారిగా మారుస్తావా కేసిఆర్ అంటూ ప్రశ్నించారు.వర్కింగ్ కమిటీ సమావేశాలనుంచి మీడియా దృష్టి మరల్చడానికి ఈ ఎత్తులు వేస్తున్నారనిఆయన అన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ పాలమూరు రంగారెడ్డిపై చూపడం లేదని ఆరోపించారు.

# రాష్ట్రంలో గంగపుత్రులు రాజకీయంగా ఎదగాలి

● గంగపుత్ర ఆత్మీయ సమ్మేళన సభ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంగపుత్రులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గంగపుత్ర చైతన్యసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగపుత్ర ఆత్మీయ సమ్మేళన సభ నిర్ణయించింది. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమితి సమావేశంలో గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. గంగపుత్రులు రాజకీయంగా ఎదగాలని, ఏ పార్టీలు నుంచి ఎవరు పోటీ చేసినా కూడా ఒకరినొకరు సహకరించుకోవాలని, మన జనసంఖ్య తక్కువగా ఉందని, రాజకీయంగా బలంగా లేమని కొన్ని సామాజిక వర్గాలు ఈ వర్గాలకు అన్యాయం చేస్తు న్నాయని, పార్టీలకతీతంగా సంఘటితం అయి ఐకమత్యంతో కనీసం రాష్ట్రంలో ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఖచ్చితంగా గెలవాల్సిన అవసరం ఉందని నినదించారు. మంగిళిపల్లి శంకర్ మాట్లాడుతూ గంగపుత్రులంతా గెలవగలిగిన అంబర్‌పేట, ముషీరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, నాంపల్లి, బాల్కొండ, మంచిర్యాల, రామగుండం, నిజామాబాద్ రూరల్, జగిత్యాల, ఆర్మూరు నియోజకవర్గాలను అన్ని ప్రధాన పార్టీలు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గంగపుత్రుల జనాభా దాదాపుగా 40లక్షలు ఉంటుందని, జనాభా దామాషా ప్రకారం ఈ వర్గాలకు రావాల్సిన రాజకీయ వాటా మాకు కేటాయించాలని, లేనిపక్షంలో గంగపుత్రులం ఏకమై మిగతా బీసీ ఏ కులాల సహకారంతో ఎన్నికలలో పోటీ చేసి సత్తా చూపిస్తామని తెలిపారు. ఈ వర్గాలు గెలవలేని చోట తమకు సీట్లు కేటాయించని, మా కులవృత్తి దోపిడీ చేయించి తమకు అన్యాయం చేసిన వారిని ఓడిస్తామని హెచ్చరించారు. గంగపుత్రులు పోటీ చేసిన నియోజకవర్గాల్లో గంగపుత్రులు, బీసీ ఏ కులాలు ప్రతి గడపకు తిరిగి ప్రచారం నిర్వహించి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కైరంకొండ గంగపుత్ర, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, మెట్టు సాయి కుమార్ గంగపుత్ర, మద్దెర్ల శ్యామ్ సుందర్ గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర, కావూరి వెంకటేశ్ గంగపుత్ర, గడ్డం సాయి గంగపుత్ర, పూస సత్యనారాయణ గంగపుత్ర,పల్లికొండ నర్సయ్య గంగపుత్ర, అంసోల్ లక్ష్మణ్ గంగపుత్ర, పూస బాలకిషన్ గంగపుత్ర, పూసబాలకిషన్ గంగపుత్ర, తవిడిబోయిన గిరిబాబు గంపుత్ర, బైరు శేఖర్ గంగపుత్ర, ఉట్నూరు బాలయ్యగంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.



గంగపుత్ర ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ వైద్యుడు

## ఇంటర్ తప్పి, కాంపౌండర్‌గా పనిచేసి.. పదేళ్లుగా డాక్టర్‌గా చలామణి!



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ వైద్యుడు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** అతడి పేరు ప్రదీప్ జైన్ దంగూర్ (46). విద్యార్హతలు ఇంటర్ బైపిసి ఫెయిల్. కొంతకాలం ఆయుర్వేదిక్ వైద్యుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేయడంతో రోగులకు ఇచ్చే మందులపై కొంత అవగాహన వచ్చింది. ఇదే సమయంలో వైద్యుడితో విభేదాలు రావడంతో బయటకు వచ్చి తనకు తాను ఆ యుర్వేదిక్‌తో పాటు ఆలోపతిలో బిఎంఎస్ చదివినట్లు నకిలీ సర్టిఫికెట్లు తెచ్చుకుని ఏకంగా హైదరాబాద్ నగరంలో పదేళ్లుగా వైద్యుడిగా చలామణి అవుతూ రోగుల ను ంచి దండిగా ఫీజులు వసూలు చేయడంతో పాటు వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడు. కాగా ఈ నకిలీ వైద్యుడి గురించి సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇతగాడి ఆట కట్టించారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు.

నగరంలోని బేగంబజార్‌కు చెందిన ప్రదీప్ జైన్ షా..ఇనాయత్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో గల జిన్సి చౌరస్తాలో శ్రీ నామన్ క్లినిక్ పేరిట ఓ ఆసుపత్రిని పదేళ్లుగా నిర్వహించసాగాడు. వాస్తవానికి ఇతగాడు చదివింది ఇంటర్ వరకే. బైపిసి గ్రూప్‌లో ఇతను ఫెయిల్ అయ్యాడు. అయితే 15 ఏళ్ల క్రితం కొంతకాలం ఓ ఆయుర్వేదిక్ వైద్యుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేశాడు. ఈ సమయంలో రోగులకు వైద్యుడు ఇచ్చే మందుల గురించి కొంతమేర అవగాహన పెంచుకున్నాడు. ఇదే సమయంలో తాను పనిచేసే వైద్యుడితో విబేధాలు రావడంతో అతని వద్ద పనిమానేశాడు. దీంతో కుటుంబ పోషణ కష్టం కావడంతో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన రితురాజ్ అనే వ్యక్తి సహాయంతో 1999లో ఆయుర్వేదిక్ వైద్యుడుగా పాస్ అయినట్లు నకిలీ డిఎంఎస్‌తో పాటు ఎండి (ఎ) సర్టిఫికేట్ సంపాదించాడు. ఈ నకిలీ సర్టిఫికేట్ ఒడిషా లోని కటక్‌లో గల బిరజ మెడికల్ కాలేజి పేరిట జారీ అయ్యింది. కాగా దీంతో పాటు ఆలోపతిక్ వైద్యంలో బిఎంఎస్ ఎండి జనరల్ పిజిషియన్ పాస్ అయినట్లు ప్రదీప్ జైన్ మరో నకిలీ సర్టిఫికేట్ సంపా దించాడు. దీనిని న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫారెస్ట్ యూనివర్శిటీ పేరిట పొందాడు. ఇలా ఆయుర్వేదిక్‌తో పాటు అలోపతిక్‌లో నకిలీ పట్టాలను 40 వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేసిన ఈ నకిలీ వైద్యుడు హైదరాబాద్ నగరంలో పదేళ్లుగా వేలాది మంది రోగులకు తనకు తెలిసిన అంతంతమాత్రం వైద్యాన్ని అందించడంతో పాటు వారికి ఇంజక్షన్లు కూడా ఇచ్చాడు. ఇతగాడి నుంచి వైద్య సేవలు పొందిన వారి ఆరోగ్యం ఎలా వుంద నేది తెలియడం లేదు.

ఇదే సమయంలో తన పేరిట విజిటింగ్ కార్డులు, క్లినిక్ పేరిట చీటీలు తయారుచేసుకుని రోగుల నుంచి పరీక్షలు, చికిత్సల పేరిట వేలాది రూపాయలు గుంజసాగాడు. కాగా ఈ నకిలీ వైద్యుడి గురించి అదే ప్రాంతంలో వున్న అసలైన వైద్యులకు అనుమానం వచ్చి దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారం మేరకు రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం సాయంత్రం అతగాడి క్లినిక్‌పై దాడిచేసింది. ఈ సందర్భంగా ప్రదీప్ జైన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు బుకాయించేందుకు యత్నించగా అతడి ఆటలను పోలీసులు సాగనివ్వలేదు. అతగాడి లైసెన్స్‌లను ప రిశీలించగా అవన్నీ నకిలీవని తేలింది. దీంతో అతన్ని అరెస్టు చేయడంతో పాటు క్లినిక్‌లో వున్న పెద్ద సంఖ్యలోని మందు లను ఇంకొన్ని ఔషధ పరికరాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం షా..ఇనాయత్ గంజ్ పోలీసులకు అప్పగించారు.

# మహిళా బిల్లుల్లో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలి

## పార్లమెంట్‌లోని అన్ని పార్టీలకు ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఈనెల 18నుంచి జరగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలోన్ల మహిళా బిల్లు ప్రవేశపెట్టి బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని అందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య పార్లవమెంట్‌లోని అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. ఈమేరకు శనివారం కాంగ్రెస్, జనతాదల్, తృణముల్ కాంగ్రెస్ ,డిఎంకే, అన్నాడిఎంకే, నేషనలిస్ట్ కాంగ్రెస్, బిఎస్‌పి, రాష్ట్రీయ జనతాదల్, సిపిఐ,సిపిఎం పార్టీల అధ్యక్షులకు లేఖలు రాశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా బిల్లులో బిసిమహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళాబిల్లుకు సార్థకత లేదన్నారు. మహిళలకు రాజకీయంగా అతితక్కువ ప్రాతినిథ్యం ఉంది కాబట్టి మహిళా రిజర్వేషన్‌బిల్లును తాము స్వాగతిస్తున్నామని కానీ బిసి మహిళలకు సబ్‌కోటా ఇస్తేనే మహిళలందరికీ న్యాయం చేకూరుతుందన్నారు. తమడిమాండ్‌ను అన్నిపార్టీలు అర్థం చేసుకుని కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయా రాజకీయపార్టీలకు రాసిన లేఖలో కృష్ణయ్య పేర్కొన్నారు.

# సమాజానికి టెక్నాలజీ ఉపయోగపడాలి

### అందుకు అనుగుణంగా కొత్త కోర్సులు రావాలి

### ఎంహెచ్‌ఆర్‌డి మాజీ కార్యదర్శి సుబ్రమణ్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సాంకేతికత(టెక్నాలజీ) సమాజానికి ఉప యోగపడాలని మాజీ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి సుబ్రమణ్యం అన్నారు. నేడు డిగ్రీలు పొందిన విద్యార్థులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణలతో ఆకాశమే హద్దుగా పయనించాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర స్నాతకోత్సవంలో సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెంకట రమణ స్వాగతోపన్యాసం చేస్తూ గత 15 నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన చర్యలను వివరించార. దాదాపు 18 ప్రఖ్యాతి చెందిన విద్యాసంస్థలు అంకుర సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయు) కుదుర్చుకున్నట్టు తెలిపారు. ప్రత్యేకంగా నిజామాబాద్‌లో ఆర్‌జీయూకేటీకి ఇన్నోవేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేయడం పట్ల ఐటీ శాఖ మంత్రి కేటీరామారావుకి వీసీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో నిక్షిప్తమైన జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను సమాజానికి అందించాలని సూచించారు. ఆర్‌జీయుకేటీ వారసత్వాన్ని దేశ ఆకాంక్షలను తగ్గట్టుగా ఉండాలన్నారు. సామర్థ్యాన్ని విశ్వసించే కలలను ఆలోచనలుగా రూపాంతరం అయ్యేవిధంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ప్రయాణాలను ప్రారంభించినపుడు పట్టుదల, సమగ్రత, వినయం ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. స్నాతకోత్సవం సందర్భంగా 11 బంగారు పథకాలను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో డిగ్రీ పట్టాలు పొందిన 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేసిన విదేశీ సిగరెట్లు

# అక్రమంగా విదేశీ సిగరెట్ల అమ్మకాలు

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పొగరాయుళ్లు ఇష్టపడే విదేశీ సిగరెట్లను అక్రమంగా దిగుమతి చేసుకుంటూ వాటిని అధిక ధరలకు అమ్ముతున్న ఓ కేటుగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి పెద్ద మొత్తంలో పలురకాల విదేశీ బ్రాండెడ్ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలోని అశోక్‌బజార్‌కు చెందిన మనోహర్ సంగ్ (26) సిగరెట్ లైటర్లు అమ్మే చిన్నపాటి డీలర్. అయితే ఇందులో ఆశించినంత మేరకు లాభాలు రాకపోవడంతో ఇతను ఖరీదైన విదేశీ సిగరెట్లను అమ్మేందుకు పథకం వే శాడు. ఇందుకుగానూ ఢిల్లీలో తనకు తెలిసిన ఓ వ్యక్తి నుంచి ఖరీదైన, మంచి బ్రాండెడ్ సిగరెట్లను తక్కువ ధరకు హైదరాబాద్‌కు తెచ్చేవాడు. వాస్తవానికి ఈ సిగరెట్లకు భారీగా పన్నులు చెల్లించిన తరువాతే భారత్‌కు తరలించి అమ్మకాలు జరపాల్సి వుంది. అయితే ఢిల్లీలో కొందరు వ్యాపారులు విదేశీ స్మగ్లర్లతో చేతులు కలిపి విదేశాల ను ంచి ఎలాంటి పన్నులు చెల్లించకుండానే భారత్‌కు అక్రమంగా తరలించసాగారు. వీటికి ఇక్కడ కూడా పన్నులు కట్టకుండా దేశ వ్యాప్తంగా ఆయా నగరాలలో తమకు పరి చయం వున్న లోకల్ వ్యాపారులకు కొంత ఎక్కువ ధరకు అమ్మసాగారు. వీటిని కొంటున్న లోకల్ వ్యాపారులు మరికొంత ధర పెంచి మార్కెట్లో చలామణి చేయసాగా రు. ఇదే విధంగా హైదరాబాద్‌కు చెందిన మనోహర్ సింగ్ ఈ గోల్‌మాల్ వ్యాపారం చేయసాగాడు. వాస్తవానికి ఇతను రాజస్తాన్‌కు చెందిన వాడు. ఆరేళ్ల క్రితం పొట్ట కూటి కోసం హైదరాబాద్‌కు వలసవచ్చి గోల్‌మాల్ వ్యాపారం చేయసాగాడు. కాగా మనోహర్ సింగ్ గురించి సమాచారం సేకరించిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పె క్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం సాయంత్రం అతగాడి గోదాముపై దాడిచేసింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అనేక రకాల విదేశీ బ్రాండెడ్ సిగరెట్లు పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితుడిని, విదేశీ బ్రాండెడ్ సిగరెట్లను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

# జాతీయ లోక్‌అదాలత్‌లో లక్షకుపైగా కేసులు పరిష్కారం

● రూ. 31,11,66,498 పరిహారం కింద చెల్లింపు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్ మొత్తం లక్షా 13 వేల 545 కేసులు పరిష్కరించబడినట్లు, 31,11,66,498 రూపాయలు పరిహారం కింద చెల్లించినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో నాంపల్లి క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్, మనో రంజన్ కోర్టు కాంప్లెక్స్, రైల్వే కోర్టు, సికిందరాబాద్ ఫ్యామిలీ కోర్టు పురానీ హవేలీలలో మొత్తం 29 బెంచీలను ఏర్పాటు చేసినట్లు, ఈ 29 బెంచీల్లో పరిష్కరింపబడిన 113545 కేసుల్లో ప్రధానంగా కుటుంబ తగాదా కేసులు 47; చెక్‌బౌన్స్ కేసులు 2411; ఎస్‌టిసి 103522; సిసి ఐపిసి 4047 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు.

ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సాంకోషి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ ప్రేమావతి చేతులమీదుగా మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ వారి లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసుల అవార్డు కాపీలను ఆయా పార్టీలకు అందజేశారు. అలాగే 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి రమాకాంత్ చేతులమీదుగా మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్, 4వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి భూపతి చేతులమీదుగా సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లలో జాతీయ లోక్‌అదాలత్‌లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇందులో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహహింస కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్క రించ బడినట్లు, పార్టీలు న్యాయవాదులు పెండింగ్‌లో ఉన్న కేసులను ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొన్నట్లు వివరించారు. మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ మాట్లాడుతూ జ్యుడిషియల్ ఆఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, పోలీసులు, మీడియా జాతీయ లోక్‌అదాలత్ గురించి విస్తృతప్రచారం చేసి లోక్‌అదాలత్ విజయవంతం కావడానికి పూర్తిగా సహకరించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యుడిషియల్ ఆఫీసర్లు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామ్‌రెడ్డి, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శిల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కారమైన కేసుల అవార్డు కాపీలను పార్టీలకు అందజేస్తున్న న్యాయమూర్తులు

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని, కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా డెలివరీ డేట్ తెలుసుకొని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. 102, 108 వాహన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల న్నారు. పాముకాటు, కుక్కకాటు ముందులను అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచామని, ఎక్కడా లేవని



మాట రావొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లా వైద్యాధికారులు పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మలేరియా, డెంగీ కేసులు నమోదైతే తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట ఓపీ సేవలను పెంచాలని ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలందించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.

# విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కొద్దిరోజుల వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలతోపాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతోపాటు ఈ సారి కొత్తగా కండ్ల కలక కూడా రాష్ట్రంలో తోడై ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. సీజనల్ వ్యాధులతోపాటు వైరల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ ఫీవర్ ఇంట్లో ఒక్కరికి వస్తే ఇంటి మొత్తానికి వస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక ఈ సీజనల్ వ్యాధులైతే ఏజెన్సీ ప్రాంతాల్లో మరీ దారుణంగా ఉన్నాయి. మన్యం ప్రాంతాల్లో గూడేలకు గూడేలు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగానే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మానవ జీవన శైలిలో మార్పుల కారణంగా క్యాన్సర్ రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. వారికి సాధారణంగా ఉండే దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా క్యాన్సర్ కూడా వారికి సోకుతోంది. అయితే ఇది వారికి సోకినట్టు కొన్ని సందర్భాల్లో త్వరగా తెలియడం లేదు. దీంతో వ్యాధి ముదిరిన తరువాత తెలియడంతో ప్రమాదకర స్థాయికి వెళుతున్నాయి. తద్వారా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. కాబట్టి క్యాన్సర్‌ను ముందుగానే తెలుసుకునేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి సీజనల్ వ్యాధులకు తోడుగా కండ్లకలక కూడా తోడయింది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కూడా కొనసాగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసులు కొనసాగుతున్నాయి. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 50 వరకు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ కొనసాగుతున్నాయి.

వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్ల కలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్ల కలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు.



అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని

హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవి ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి ఆగిపోయిన తరువాత ఇపుడు తిరిగి వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాల్లో వరద నీరు నిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. వీటితోపాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 12వేల నుంచి 15వేల వరకు నమోదవుతున్నట్టు వైద్య శాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరు నిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలుతుంది. డెంగ్యూ వ్యాధి పగలు కుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స

తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని.. అలాగే చర్మంపై దద్దర్లు వస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనే చికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరంచికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3, 4 రోజుల తరువాత పెరిగే అవకాశం ఉంటుందని.. ఇంకా సీరయస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తించకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతే మృత్యువాత పడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతోపాటు నీరునిల్వ ఉండకుండా పంచాయతీరాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తుంది. అలాగే నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతోపాటు ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ●

తమిళనాడు

# ఎందుకీ వివాదం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఉదయనిధి స్టాలిన్ అనే తమిళమంత్రి చేసిన ఒక వ్యాఖ్య చినికిచినికి గాలివానగా మారుతోంది. వారం రోజుల క్రితం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలు చేయడం, అవి కొందరిలో ఆగ్రహావేశాలను కలిగించడంతో కొన్ని చోట్ల పరిస్థితులు ఉద్రిక్తంగా మారడం చాలామందిలో ఆందోళన కలిగించాయి. ఆయన ఆ మాటలు ఏ సందర్భంలో అన్నారు. ఎందుకన్నారన్నది వదిలేసి ఆందోళనలు ప్రారంభించడంతో అది దేశవ్యాప్తంగా కూడా సంచలనం కలిగించింది. ఒకరి తర్వాత ఒకరు వివాదాన్ని పొడిగించడంతో అది ఇప్పుడు ఓ పెద్ద జాతీయ సమస్యగా కూడా మారుతోంది. రాజకీయ రంగంలోని వారే గాక ఇతర సామాజిక రంగాలకు చెందిన మరికొందరు ముఖ్యులు కూడా 'తమవంతు' ఆజ్యంపోయడంతో వివాదం ఆరకుండా రగులుతోంది. నిజానికి దానిపై ఇంత రాద్ధాంతం అవసరమా? అనే అభిప్రాయం కూడా చాలా మందినుంచి వినిపిస్తోంది. గత శనివారం (2, సెప్టెంబర్) 'తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల అసోసియేషన్' అనే సంస్థ చెన్నైలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసింది. దానికి ఉదయనిధిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన మంత్రి, దానికితోడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు కావడంతో అతిథి మర్యాదలు బాగానే లభించాయి. ఆయనకు రాజకీయ అనుభవం, ప్రసంగాలు చేసేఅనుభవం రెండూతక్కువే. కానీ వచ్చినవేదిక అభ్యుదయ కళాకారులది కావడంతో దానికి తగ్గట్లుగా మాట్లాడాలి గనుక సనాతన వాదానికి వ్యతిరేకంగా ఓనాలుగు మాటలు మాట్లాడారు. అయితే ఆ మాటల్లో కొంచెం శ్రుతిమించడంతో అదే పెద్దవివాదానికి దారితీసింది. సనాతన భావజాలాన్ని వ్యతిరేకించాలనీ, సనాతనధర్మం డెంగ్యూ, మలేరియా, కరోనా వైరస్ వంటిదనీ, దాన్ని పూర్తిగా తొలగించడం అవసరమనీ కొంచెం ఆవేశంగానే మాట్లాడారు. రాజకీయాల్లోకి రాకముందు సినిమా రంగంలో కొంత కృషిచేసిన ఉదయనిధి (45)కి కొంత నాటకీయంగా మాటలు పలికే అలవాటుండడంతో ఈ

ప్రసంగం కూడా అదే ఫక్కీలో సాగింది. ఆయన పార్టీ డిఎంకె కావడం, తాత కరుణానిధి ద్రవిడ ఉద్యమ నేతల్లో ముఖ్యుడు కావడంతో ఉదయ నిధి మాటల్లో కూడా ఆ ఛాయలే కనిపిస్తాయి గనుక సనాతనధర్మం మనకు పనికిరాదన్నట్లుగా ఆయన ప్రసంగం సాగింది. కుల, మతాలకు వ్యతిరేకంగా ద్రవిడ ఉద్యమం సాగిందనీ, పెరియార్ రామస్వామి, కరుణానిధి వంటి అగ్ర నేతల బాటల్లో సాగాలనీ, అక్కడకు వచ్చిన వారందరికీ ఓ సందేశం కూడా ఇచ్చారు. నీట్ పరీక్షలను వ్యతిరేకిస్తూ ఇటీవల స్టాలిన్ అనేక ప్రకటనలు చేసిదేశ వ్యాప్తంగా అందరి దృష్టిలో పడడంతో ఉదయనిధికూడా ఆ తరహాలోనే ఈ ప్రసంగం కూడా చేశారు. మామూలుగా అయితే ఆయన ప్రసంగాన్ని ఎవరూ ఎక్కువ పట్టించుకొనేవారు కాదు. ఎందుకంటే



ఉదయనిధి స్టాలిన్

డిఎంకె నాయకులు ఎప్పుడు ఎక్కడ మాట్లాడినావారి ప్రసంగాలు మూసలోపోసినట్లు అదేవిధంగా ఉంటాయి. కానీ దేశంలో ఎన్నికల వాతావరణం కనిపిస్తుండడంతో ఆయన ప్రసంగం ఒక్కసారిగా పెద్దరాజకీయ దుమారాన్నే రేపింది. దానిపై వెంటనే బిజెపి, కొన్ని హిందూ సంఘాలు కత్తులునూరడంతో అదిదేశమంతా చర్చనీయాంశమైపోయింది. 'సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం చాలదు, దాన్ని పూర్తిగానిర్మూలించాలి' అని ఉదయనిధి చేసిన మరో వ్యాఖ్యకూడా అగ్గిని రాజేసింది. అమిత్ షావంటి అగ్రనేతలుకూడా కామెంట్లు చేయడంతో చిన్నవారందరికి ధైర్యంవచ్చి యధాశక్తి వివాదాన్ని 'లైవ్'లో ఉంచుతూ వచ్చారు. దానితో సనాతనవాదులు, దానిని వ్యతిరేకించేవారుగా రెండు వర్గాలు ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలుపెట్టారు. అయోధ్యకు చెందిన ఓ స్వామిజీ కూడా రంగంలోకి

ప్రవేశించి ఉదయనిధి తలనరికితెస్తే పదికోట్లు ఇస్తానంటూ చేసిన ఓ ప్రకటన వివాదం ఎలా పక్కదారి పడుతున్నదో తెలియచేస్తుంది. ధర్నాలు, దిష్టిబొమ్మల దగ్ధాలు మొదలయ్యాయి. ఈ ఆందోళనలు పెరుగుతున్నదశలో ప్రధాని మోడీ స్వయంగా స్పందించడం, దానిపై ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిస్పందించడంతో ఇరువైపులనుంచి మరింతగా వాదోప వాదాలు పెరిగాయి. ఈమధ్యలో ఒకచోట కేంద్రమాజీ మంత్రి రాజా (డిఎంకె)కూడా మరికొన్ని సమిధలుపేర్చుతూ'సనాతన ధర్మం క్షయ, హెచ్ఐవి వంటి' దంటూమరో తీవ్రమైన వ్యాఖ్యనుచేశారు. పెరుగుతున్న వేడిని దృష్టిలోఉంచుకొని దయానిధి 'నాఉద్దేశం అదికాదు, మీడియాలో వక్రీకరించారు' అంటూ కప్పదాటు యత్నాలుచేస్తుండగా, రాజా వంటివారు సమస్యను ఎగదోసే యత్నం చేయడం ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. బిజెపి సీనియర్ నేత ప్రకాష్‌జావ్డేకర్ వివాదాన్ని మరికొంచెంముందుకు తీసుకువెళ్తూ, 'ఉదయనిధి సనాతన ధర్మాన్నేకాదు, మొత్తం దేశప్రజలందరిని అవమానించారంటూ మరింత నిశితంగా విమర్శించడంతో దీనినిమొత్తం ప్రజలందరి సమస్యగా మార్చి వేస్తారేమోననే ఆందోళన కనిపిస్తోంది. ఏదిఏమైనా, ఒక పాత అభిప్రాయంతో (బహుశా, ద్రవిడ సిద్ధాంతం కూడా సనాతనం దశకు వచ్చిందేమో!)వివాదాన్ని సృష్టించడానికి ప్రయత్నించడం, అది రకరకాల రంగుల్ని పులుముకొని దేశంలో ఇంకే సమస్యలేదన్నట్లుగా పెద్ద సమస్యగా పరిణమించడం ప్రస్తుత సంక్షుభిత వాతావరణంలో అవసరం లేదనేచెప్పాలి. అది బహిరంగ సభకాదు. ద్రవిడకజగం, డిఎంకె అభిమానుల కార్యక్రమం గనుక అక్కడి ప్రసంగాలను అంతకే పరి మితంచేసి వదిలివేయడమే ఉత్తమం. అయినా సనాతన ధర్మంకాని, దాని అనుయాయులుగాని అంతబలహీనులు కాదుకదా! ఏదో జరిగిపోతుందనుకోవడానికి, వివాదాన్ని పెంచకపోవడమే మంచిది. అలాగే దయానిధిగాని, ఆయన అనుచరులుగాని మళ్లీమళ్లీ అటువంటి వివాదాస్పదవ్యాఖ్యలుచేయకుండా నిగ్రహంతోవ్యవహరించడం కూడాఅవసరం. ●

మాలీ

# సోలీ భవిష్యత్తుకు అధ్యక్ష ఎన్నికలే దిక్సూచి!

**గన్ని మోహన్**

ద్వీపకల్ప దేశం మాల్దీవుల ప్రజానీకం కొత్త అధ్యక్షుడి ఎన్నికకోసం ఉరకలు వేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీమ్ సోలీహ్‌తోపాటు మొత్తంఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సోలీహ్ రెండోసారి ఎన్నికయ్యేందుకు అహరహం శ్రమిస్తున్నా గట్టిపోటీ ఎదురవుతోంది. అధికార పార్టీ మాల్దీవ్స్ డెమొక్రటిక్ పార్టీ (ఎండిపి) సోలీహ్ అభ్యర్థిత్వానికి మద్దతునిచ్చింది. ఆయనతోపాటే మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ కూడా బరిలో నిలిచారు. తనకు అధికారపార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయకపోవడంతో అలిగినఆయన కొందరు ఎంపిలతోకలిసి రాజీనామాచేసి పార్టీనుంచే బయటికి వచ్చేసారు. ఎండిపి అభ్యర్థిగా సోలీనే ఎంపిక చేయడంపై ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనతోపాటే ప్రోగ్రెసివ్‌పార్టీ ఆఫ్ మాల్దీవులు (పిపిఎం), ప్రోగ్రెసివ్ నేషనల్ కాంగ్రెస్(పిఎన్‌సి) సంకీర్ణ అభ్యర్థిని మాలే మేయర్ డా.మహ్మద్ మ్యూయిజ్జును పోటీకి దించింది. సంకీర్ణకూటమి నుంచి ఏకాభిప్రాయంతో అతడిపేరును ప్రతిపాదించారు. మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌పై ఎన్నికల బహిష్కరణ వేటు వేలాడుతోంది. మాల్దీవుల సుప్రీంకోర్టు ఆయనకు 11 ఏళ్ల జైలుశిక్షను విధించింది. పిపిఎం, పిఎన్‌సిలు రెండూ కలిసి సుప్రీంను ఆయన శిక్షపై సమీక్ష చేయాలని, అంతేకాకుండా యమీన్‌ను ఎన్నికల్లో పోటీకి అనుమతించాలంటూ అభ్యర్థించాయి. అయితే సుప్రీంకోర్టు మాత్రం మాల్దీవుల రాజ్యాంగం 109(ఎఫ్)ను అనుసరించి నేరపూరిత శిక్షను అనుభవించాల్సి ఉన్నందున ఆయనకు అనుమతించడం వీలుకాదని స్పష్టంచేసింది. దీనితో యమీన్ తన పార్టీ పిపిఎంకు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈరెండు పార్టీల సంకీర్ణ కూటమి డా.మహ్మద్ మ్యూయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా మద్దతిచేందుకు ముందుకువచ్చింది. డా.వహీద్ మంత్రివర్గంలో ఆయన గృహనిర్మాణ మంత్రిగా కూడా పనిచేసారు. ఇక ఆయనతోపాటే జుమ్‌హూరీపార్టీ నేత ఖాసిం ఇబ్రహీం కూడా రాష్ట్రపతి ఎన్నికల రేసులో ఉన్నారు. మాల్దీవులెన్నికల రాజకీయాల్లో కీలకమైన

నాయకుడుగా ఆయనకు పేరుంది. పిపిఎం ప్రభుత్వం, 2018లో ఎండిపి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఖాసీం విల్లాగ్రూప్‌కు ఛైర్మన్. మాల్దీవుల్లో స్పీకర్ పదవిని కూడా నిర్వహించారు. రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన ఉండటంతో ఆయన అధ్యక్ష పదవికి పోటీలోకి వచ్చారు. మొదటిసారి ఆయన పోటీపడినా రెండోరౌండ్‌లో పిపిఎం అభ్యర్థి యమీన్‌కి మద్దతిచ్చాడు. ఎండిపి అభ్యర్థి మహ్మద్ నషీద్‌కు వ్యతిరేకంగా ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తోనే ఓటమి పాలయ్యాడు. ఎండిపి నుంచి విడిపోయిన డెమొక్రాట్లు సొంతపార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ పార్టీ యువ ఎంపి ఇలియాస్ లబీద్‌ను అధ్యక్ష అభ్యర్థిగా ఎంపికచేసింది. ఇక మాల్దీవ్స్ నేషనల్‌పార్టీ రెండేళ్ల క్రితమే వచ్చినపార్టీ వ్యవస్థాపక సభ్యుడుమహ్మద్ నజీమ్ అధ్యక్షుడుగా బరిలో ఉన్నారు. మాల్దీవుల సంస్కరణ ఉద్యమం నాయకుడు అహ్మద్ ఫారిస్ మెమూన్ స్వతంత్రునిగా ఉన్నాడు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా గయూమ్ కుమారుడు. ఫారిస్ పిపిఎం ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఉన్నా విభేదాలతో రాజీనామా చేశాడు. రక్షణశాఖ ఉపమంత్రి హాసన్ జమీలల్, మాజీ హోంమంత్రి ఉమర్‌నసీర్ మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నా ఇపుడు ఇబ్రహీం సోలీ ఎంతవరకూ నెట్టుకురాగలరన్నదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. జనాభాలో యువత ఎక్కువ భాగంగా ఉన్నారు. 18 ఏళ్లకు పైబడి న వారు ఓటర్లుగా ఉన్నారు. మొత్తం 2,82,395 మంది ఓటర్లు ఉంటే వారిలో 27 వేల మందికిపైగా కొత్తగా నమోదయ్యారు. రుణాల చెల్లింపు అవధిని పెంచడం, రుణాల చెల్లింపులపై



ఇబ్రహీం సోలీహ్

శ్రద్ధచూపించడం, ఉపాధి హామీ, డిగ్రీస్థాయివరకూ ఉచిత విద్య వంటివి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలని వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీలు కూడా గుప్పించారు. ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలీ ఐదేళ్లలో ప్రభుత్వ విజయాలు, విదేశాంగ విధానంతో ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులను ఆకట్టుకునేందుకు మొత్తం 44వేలమందికిపైగా ఉన్నవారికి40శాతం జీతాలు పెంచుతామని హామీ ఇచ్చాడు. ఇక పిపిఎం పిఎన్‌సి మేనిఫెస్టో అయితే భారీ ఎత్తున హామీలిచ్చింది. 65 వేల ప్లాట్లను మాలే అటోల్స్ చుట్టుపక్కల మత్స్యకారుల కోసం కేటాయిస్తామని ప్రకటించింది. కాగా 58,035 మంది సభ్యులతో మాల్దీవుల్లో పెద్ద పార్టీగా ఉన్న ఎండిపి ప్రతిపక్షం నుంచి ఈసారి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. మొదటిరౌండ్ ఎన్నికల్లో గెలిచేందుకు 50శాతం మెజార్టీఅవసరం. 2,83,272 మంది ఓటర్లలో 1,62,935మంది రాజకీయ పార్టీల సభ్యులే ఉన్నారు. మిగిలిన 1,20,337 మంది ఎక్కడా నమోదుకాలేదు. ఈ ఓటర్లే అభ్యర్థుల విజయాన్ని నిర్ణయిస్తారు. ఐదేళ్ల పదవీకాలం కోసం రెండు రౌండ్ల ఎన్నికలు జరుగుతాయి. రెండో రౌండ్‌లో 50శాతానికిపైగా వచ్చిన మొదటి ఇద్దరు అభ్యర్థులే నిలుస్తారు. అయితే మొదటిరౌండ్‌లో మెజార్టీ సాధించిన అభ్యర్థిని ఓడించేందుకు మిగిలిన పార్టీలన్నీ సంకీర్ణ కూటమిగా ఏర్పడతాయి. బహుళ పార్టీల సంకీర్ణాలు ఏర్పడి అత్యధిక మెజార్టీ విజేతను ఓడించే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగాచూస్తే ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీం సోలీహ్‌కు విజయం అంత తేలిక ఏమీ కాదని స్పష్టం అవుతోంది. ఎండిపి అభ్యర్థిగా ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంస్కరణలు, కార్యాచరణను ప్రజలు విశ్వసిస్తే రెండో పర్యాయం కూడా రావచ్చు లేదంటే ప్రతిపక్ష కూటమి సంకీర్ణ అభ్యర్థికి ఈసారి ఎన్నికల్లో పట్టం కట్టే సూచనలే ఎక్కువ ఉన్నాయి. దీనితో సోలీహ్‌కి ఈఎన్నికలు భవిష్యత్ దిక్సూచిగా మారాయనడంలో సందేహంలేదు. ●

# సమస్యకు చావు పరిష్కారం కాదు!



రుద్రరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం. అయితే ఆమరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్ననిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణాశక్తి ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సులేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండుప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యలకు పాల్పడటం లేదు. ఒకష్టం ఒనష్టం, ఒఆవేదన, ఒఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సుకలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్లతరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండుప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదుకాదు ఎంత బలహీనత, మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం నుండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడంలేదని, భర్త వేధిస్తున్నాడడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు. క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరినొకరికి తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల నిష్పత్తి వలన ఆ వ్యవస్థ కనుమరుగైంది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్థత్వం కలిగినవారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, వరకట్న వేధింపులు పెరిగాయని, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం, కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం ప్రేమ వివాహం చేసుకోవడం, అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ఇక ప్రేమించిన వ్యక్తి నిరాకరించాడని, ప్రేమించి మోసం చేశాడని, ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతో మంది. తనకు ఎంతో ప్రేమను పంచిజన్మనిచ్చిన తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉన్నారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యలకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒంటరిగా ఉండే యువత వాటి మాయలోపడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్‌అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయామని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో



పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈ స్థితికి ఖచ్చితంగా తల్లిదండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు, ర్యాంకులే పరమావధిగా కొనసాగుతున్న విద్యావ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లిదండ్రులు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం.

మాదకద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమిపాలైనా తట్టుకోలేని మితిమీరిన అభిమానగణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతుఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణకోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు, అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంటనష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నాడు. కుటుంబం మొత్తాన్ని అనాధలు చేస్తున్నారు. మనదేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనుకబడి రైతాంగం ఆత్మహత్యలుయేటేటా ఎక్స్‌ప్రెస్‌వేగంతో దూసుకుపోతున్న చేదువాస్తవాన్ని మనంకళ్లారా చూస్తున్నాం. కోవిడ్ మహమ్మారి మానవాళిపై తీవ్ర మానసిక ఆర్థిక, సామాజిక ప్రభావాలను చూపిస్తూ ఉంది. దీనివలన ఆత్మహత్యకుకారణాలు ఈమధ్య ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. స్నేహితులతో, సన్నిహితులతో సమస్యలు, అనుకున్న ఉద్యోగం రాకపోవడం, తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం రాకపోవడం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హోదాను కోల్పోవడం, నిరాశ, నిద్రలేమి, ఒంటరితనం, మతిస్థిమితం కోల్పోవడం వ్యాపారంలో నష్టపోయామని, తనను దూషించారని, ఇతరులకు వచ్చిన పదోన్నతి తనకు రాలేదని, చేయని తప్పునకు తనపై నేరం మోపారని ఇలా చిన్న చిన్న కారణాలతోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు అనేకం. ఆత్మహత్యకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ శాతం మంది అక్షరాస్యులు, విద్యాధికులు. అయినా ఎందుకు అలా చేస్తున్నారంటే మానసిక దౌర్భల్యమే కారణం. విరక్తి, అనాసక్తి జీవితాన్ని చాలించేలా చేస్తున్నాయి. ప్రపంచం అంతటా రోజుకు మూడువేల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40 సెకండ్లకు ఒకరి ప్రాణాలు పోతున్నాయన్నమాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ మంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. 1996 నుంచి 2006 మధ్య ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యల రేటు 60 నుంచి 90శాతం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజా నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతి వంద మరణాలలో ఒకటి ఆత్మహత్యలవల్ల సంభవిస్తోంది. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మహత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులోఉందని గణాంకాలు చెబుతున్నాయి. యేటా లక్షా 35వేల మంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారత దేశంలోగంటకు 14ఆత్మహత్యలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్స్ రికార్డ్సు బ్యూరో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం, ఆత్మహత్య కేసులు మహిళల్లోకంటే పురుషుల్లో రెండురెట్లు ఎక్కువ. మహిళల్లో ఈసంఖ్య లక్షకు 5.4 శాతంకాగా అదే సమయంలో ఇదిపురుషులలో 12.6శాతంగా ఉంది. అన్ని దేశాలు, ప్రాంతాలు, మతాలు సంస్కృతులు, జాతులు సమాజాలు, సామూహికంగా ఎలుగెత్తి ఆత్మహత్యలు కూడదంటున్నాయి. ఆ దిశలో ఐక్య రాజ్యసమితి సైతం చొరవచూపింది. అది సెప్టెంబరు 10వ తేదీని ఆత్మహ్యల నిరోధక దినోత్సవంగా ప్రకటించింది. సమితి అధ్యయనంలో యుద్ధం, హత్యలు, నేరాలు, దాడులు వంటి వాటికన్నా ఆత్మహత్యల వల్లే ఎక్కువ మంది చనిపోతున్నారన్నది ఆందోళన కలిగిస్తున్న విషయం. ప్రతీసమస్యకి కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏ సమస్యఉండదు అనిగమనించాలి. ధైర్యాన్నికోల్పోకుండా ప్రతీఅడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానంకాదు. కష్టాలను, సమస్యలనుమిత్రులతోనో, కుటుంబ సభ్యులతోనో పంచుకుంటే తప్పకపరిష్కారం దొరుకుతుంది. బతికి సాధించాలితప్ప చావు ఎప్పటికీ పరిష్కారం కాదు కానేరదు. ఒకటే జీవితం మనకి. కనుక ధైర్యంగా సాగుదాం. ●


అమెరికా అధ్యక్షుడు బైడెన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌పోసా తదితరులతో ప్రధాని మోడీ


ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో..


రష్యా విదేశాంగమంత్రి సెర్జీలావ్రోవ్..


బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగంతో..


ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోతో..

# ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయంతో ఆమోదం

## జి-20 సదస్సులో కీలకపరిణామం

## సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకు కృషి చేస్తామని సభ్యదేశాలు హామీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సంపన్నదేశాల కూటమి జి20లో ఆఫ్రికా యూనియన్ దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించిన ఘనత సాధించిన భారత్ మరో అడుగు ముందుకేసింది. న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకాభిప్రాయంతో ఆమోదింప చేసుకోగలిగింది. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం లేకుండానే సదస్సు ముగుస్తుందని భావించిన తరుణంలో న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం వచ్చిందని ప్రధాని మోడీ స్వయంగా జి20 సదస్సులో ప్రకటించారు. భారత్‌మండపంలో జరిగిన తొలిరోజు సదస్సులో కీలకపరిణామాలుగా ఆఫ్రికా కూటమి దేశాలకు జి20లో భాగస్వామ్యం, న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు సంపూర్ణ ఏకాభిప్రాయం సాధించడం జరిగింది. భారత విదేశాంగశాఖ ఇందుకు సంబంధించి 37 పేజీల డిక్లరేషన్‌పత్రాన్ని విడుదల చేసింది. ఆరోగ్యసంరక్షణ నుంచి ఆర్థిక అంశాలవరకూ మొత్తం ఈ పత్రంలో పొందుపరిచారు. జి20 సభ్యదేశాలమధ్య అతిపెద్ద కీలక అంశంగా రష్యా ఉక్రెయిన్ యుద్ధం సమస్య వచ్చిపడింది. కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తాయని అందరూ భావించారు. అయితే నేటియుగం యుద్ధాలయుగం కాదన్న ఏకవాక్యంతో సభ్యదేశాలన్నీ ఆమోదం తెలిపాయి. ఐక్యరాజ్యసమితి పొందుపరిచిన నిబంధనల అధ్యాయాలను అన్ని దేశాలు సంపూర్ణంగా పాటించాల్సిందేనని తీర్మానించారు. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆహారభద్రత కొరవడుతుందని, ఇంధన భద్రత, సరఫరాచెయిన్స్, స్థూల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటాయని, ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతుందని, వృద్ధికి ఆటంకం కలుగుతుందని సభ్యదేశాలు పేర్కొన్నాయి. న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో సభ్యదేశాలన్నీ కూడా సమిష్టిగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు 2030 అజెండాను అంకితభావంతో అమలుచేస్తామని ఇందుకు కట్టుబడి ఉన్నట్లు మొత్తం ప్రతినిధులందరూ పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధంపై ఏకాభిప్రాయంతో ఉన్న జి20 కూటమి సదస్సు సమితి సుస్థిర లక్ష్యాల సాధనపైనా ఏకాభిప్రాయం ప్రకటించాయి. ఇక ఆర్థికరంగపరంగా ఈ డిక్లరేషన్‌లో ఎంఎస్‌ఎంఇలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించింది. అంతర్జాతీయ వాణిజ్యరంగంలోకి ఎంఎస్‌ఎంఇలను సమీకృతంచేయడం ద్వారా వాటికి ఆర్థికపరిపుష్టి చేకూర్చవచ్చన్న జైపూర్ జి20 సదస్సు పిలుపును స్వాగతించారు. అలాగే అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకులను మరింతగా అభివృద్ధిచేసి పటిష్టంచేసేందుకు నిర్ణయించాయి. భారత్ అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో అంతర్జాతీయ బ్యాంకుల పటిష్టత కీలక అజెండా అంశంగా నిలిచింది. ఇక అల్పాదాయం, మధ్య ఆదాయవనరులున్న దేశాలకు రుణపరపతిని మరింతగా చేరువచేసే అంశంపైనా చర్చకు వచ్చింది. ఇక క్రమ పద్ధతిలో సమగ్ర వ్యవస్థతో ఈ దేశాలను సైతం ఆదుకోవాల్సి ఉందని నిర్ణయించాయి. ఇక లింగవివక్షపరంగా జి20 సదస్సులో వివక్ష నిర్మూలనకు అత్యంత కీలకప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2030యుఎన్ లక్ష్యాలసాధనకు అన్ని వయసుల మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడం ఒక కీలక అంశమని అన్ని దేశాలు అభిప్రాయపడ్డాయి. అన్నిరూపాల్లో పొంచి ఉన్న ఉగ్రముప్పును జి20 దేశాధినేతలు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని పట్టుబట్టారు. ఫ్రాన్స్ ఆర్థిక కార్యాచరణ టాస్క్‌ఫోర్స్, ఎఫ్‌ఎటిఎఫ్ తరహాలో ప్రతి దేశంలోను ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మొత్తం డిక్లరేషన్‌లో ఉన్న 83 పేరాగ్రాఫ్‌లను ఏకగ్రీవంగా ఆమోదించారు. జి20 భారత్ అధ్యక్షతన జరుగుతున్న సదస్సులో ఒకే థీమ్‌తో నడిచింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకేభవిష్యత్తు నినాదంతో ఈ సదస్సును నిర్వహించామని ప్రధానిమోడీ తెలిపారు. జి20 కూటమి ఆవిర్భవింమచిన 199 తర్వాత మొట్టమొదటిసారిగా ఆఫ్రికా దేశాలకూటమి జి20లో శాశ్వత సభ్యత్వం సాధించింది.

ఢిల్లీ డిక్లరేషన్‌పై జి20 దేశాల షెర్పాల సమావేశం రెండురోజులపాటు సుదీర్ఘంగా సాగింది. ఉక్రెయిన్, వాతావరణ మార్పుల అంశాలపై ఏకాభిప్రాయం ఎలా ఉన్నా కొన్ని అంశాల్లో అంగీకారానికి వచ్చాయి. భారత్‌ప్రతినిధి అమితాబ్‌కాంత్ ఇదే సమాచారం వెల్లడించారు. ఢిల్లీడిక్లరేషన్‌కోసం కృషిచేసిన మంత్రులు, షెర్పాలు, అధికారులనుప్రధానిమోడీ అభినందనలతో ముంచెత్తారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రపైనే అన్నిదేశాల్లో ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. చివరకు రష్యా పేరు ఎత్తకుండా ఇది యుద్ధాల యుగం కాదని, యుద్ధంవల్ల ఎదురయ్యే చెడుప్రభావాలను సమిష్టిగా ఎదుర్కొనాలన్న తీర్మానంతో మొత్తం ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందింది.

# జి20 సదస్సుకు ఐ ప్యాచ్ ధరించి వచ్చిన ఒలాఫ్ షోల్స్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భారత్ మండపంలో జి20 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ప్రపంచ దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సుకు హాజరైన జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్స్‌కు ప్రధాని మోడీ సాదరంగా ఆహ్వానం పలికారు. అయితే ఒలాఫ్ మాత్రం కుడి కంటికి ప్యాచ్‌ను ధరించి వచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే, ఒలాఫ్ షోల్స్ నిత్యం వ్యాయామం చేస్తారు. గతవారం జాగింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన కంటికి చిన్నగాయం తగిలింది. దీంతో కుడి కన్ను ఎర్రగా మారింది. దీని కారణంగా ఆయన కొన్ని రోజులపాటు కంటి ఐ ప్యాచ్‌ను ధరించాల్సి ఉంటుందని షోల్స్ ప్రతినిధి స్టెఫెన్ హెబ్‌స్ట్రీట్ మీడియాకు తెలిపారు. తన కంటికి గాయమైనట్లు ఒలాఫ్ గతంలో ట్విటర్ వేదికగా తెలియజేశారు. అంతేకాకుండా ఐ ప్యాచ్‌ను ధరించి ఉన్న ఫొటోలను కూడా పోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఆయన కంటి చుట్టు గాయాలైనట్లు తెలుస్తోంది. కొందరు ఆయన గాయం పట్ల ఫన్నీ మీమ్స్ చేశారు. గాయం నయం కావాలని మీరు కోరుకుంటున్నందుకు ధన్యవాదాలు. నిజానికి గాయం కంటే ఐ ప్యాచ్ దారుణంగా కనిపిస్తోంది. మీమ్స్‌ను చూసి సంతోషిస్తున్నాను అని ఒలాఫ్ సానుకూలంగా స్పందించారు.

# అణు బెదరింపులు ఆమోదయోగ్యం కాదు

## ఉక్రెయిన్ యుద్ధంపై న్యూఢిల్లీ డిక్లరేషన్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో జరుగుతున్న జి20 సదస్సులో తీర్మానం రూపొందించడంలో ప్రధాన అడ్డంకిగా నిలిచిన అంశం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం. తాజాగా భారత్ దౌత్య బృందం ఈ అడ్డంకిని అధిగమించి డిక్లరేషన్‌కు మార్గం సుగమం చేసింది. అన్ని దేశాలు ఆమోదించే అంశాలను ప్రస్తావిస్తూ డిక్లరేషన్‌ను ఓకే చేయించారు. దాదాపు 37 పేజీలతో ఈ రూపొందించిన తీర్మానంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని నాలుగు సార్లు ప్రస్తావించారు. ముఖ్యంగా అణు బెదిరింపులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కావన్న అంశంపై అన్ని పక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌కు అనుగుణంగా ఏదైనా ప్రాదేశిక సమగ్ర, సార్వభౌమత్వానికి, రాజకీయ స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రాదేశిక దురాక్రమణలకు దూరంగా ఉండాలని పేర్కొంది. అణ్వాయుధాలను చూపి బెదిరించడాన్ని ఏ మాత్రం ఆమోదించమని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా ప్రజలపై అదనంగా వచ్చి పడిన ఆహార, ఇంధన సంక్షోభాలు, పంపిణీ వ్యవస్థల చిన్నాభిన్నం, ఆర్థిక అస్థిరత, ద్రవ్యోల్బణం వంటివి ఆయా దేశాల పాలనను కష్టతరం చేస్తున్నాయని తీర్మానం అభిప్రాయపడింది. రష్యన్ ఫెడరేషన్, ఉక్రెయిన్ నుంచి ధాన్యం, ఆహారపదార్థాలు, ఎరువులు, ఇతర ముడి పదార్థాలను ఎటువంటి అడ్డకులు లేకుండా సరఫరా చేయాలని పిలుపునిచ్చింది. అభివృద్ధిచెందుతున్న దేశాలు, ఆఫ్రికాలోని పేద దేశాల అవసరాలు తీర్చుకోవడానికి ఇది అవసరమని తెలిపింది. సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు, దానికి తగిన యత్నాలు, దౌత్యం, చర్చలు చాలా ముఖ్యమైనవని ఈ డిక్లరేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం కారణంగా పడుతున్న దుష్పరిణామాలను పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేస్తామని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఉపయోగపడే అన్ని సంబంధిత నిర్మాణాత్మక చర్యలను స్వాగతిస్తామని వెల్లడించింది.

# జాఫ్రానీ గుచ్చీ పులావ్, కుర్‌కురీ బెండీ

## విదేశీ అగ్రనేతలు దేశీయ రుచులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** జి20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచి చూపించనున్నారు. ఈ మేరకు భారత్ మండపం వద్ద వంటకాలను సిద్ధం చేశారు. ఈ రెండు రోజులపాటు ఈ విఐపి సదస్సుకు ఐటిసి హోటల్స్ ఆహారాన్ని అందిస్తున్నాయి. వివిధ దేశాల అగ్రనాయకులు బ్రేక్ ఫాస్ట్ మాత్రం వారికి కేటాయించిన విడిది హోటల్స్ అందిస్తాయని ప్రభుత్వ వర్గాలు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించాయి. లంచ్, స్నాక్స్, డిన్నర్, పానీయాలను మాత్రం భారత్ మండపంలో స్వీకరిస్తారు. అందుకోసమే ఐటిసి హోటల్స్ తమ పాకశాస్త్ర నిపుణులు మొత్తాన్ని అక్కడికే చేర్చింది. వసుధైక కుటుంబం థీమ్‌లో మెనూ సిద్ధం చేయడం కోసం వీరిని వినియోగిస్తోంది. భారత్‌లోని మసాలా, సుగంధ ద్రవ్యాల విశిష్టతను విదేశీ అతిథులకు తెలియజేసేలా మెనూను సిద్ధంచేశారు. తందూరీ ఆలూ, కుర్‌కురీ బెండీ, జాఫ్రానీ గుచ్చీ పులావ్, పన్నీర్ తిల్వాల వంటి శనివారం లంచ్‌లో అందిస్తున్నారు. డిన్నర్‌లో పెరుగు, చిరుధాన్యాలు, చట్నీతో కూడిన చాట్ ఏర్పాటు చేశారు. ఇక మెయిన్ కోర్స్‌లో పనసపండుతో చేసిన గెలెట్టె, గ్లేజ్‌డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రైస్, వివిధ రకాల బ్రెడ్‌లతో పాటు ముంబయి పావ్ కూడా అందిస్తారు. ఇక అతిథులు ఎక్కువగా ఇష్టపడే డెజర్ట్‌లో యాలకులు, ఊదలతో చేసిన మధురిమ అనే పుడ్డింగ్, ఫిగ్ పీచ్ కంపోట్, ఆంబేమొహోర్ క్రిస్పీస్, పాలు, గోధుమలతో చేసిన నట్స్ ఉంటాయి.

పానీయాల్లో కశ్మీరీ ఖావా, ఫిల్టర్ కాఫీ, డార్జిలింగ్ టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్ ఏర్పాటు చేశారు.




చంద్రయాన్-2 ఆర్బిటర్ తీసిన చంద్రయాన్-3 ఫొటో

# జాబిల్లి ఫొటో మరొకటి వచ్చేసింది

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత ఎప్పటికప్పుడు జాబిల్లి మీద పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను శాస్త్రవేత్తలు స్లీపింగ్ మోడ్‌లోకి పంపించిన తర్వాత కూడా అక్కడ పరిశోధనలు ఆగలేదు. నాలుగేళ్ల క్రితం చంద్రునిపై ప్రయోగించిన చంద్రయాన్-2 ఉపగ్రహం సాఫ్ట్ ల్యాండింగ్ కాలేదు గాని అందులోని ఆర్బిటర్ ఇంకా పనిచేస్తూనే ఉంది. ప్రస్తుతం చంద్రయాన్-2 ఆర్బిటర్‌లోని డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చ్యూర్ రాడార్ (డిఎఫ్‌ఎస్‌ఎఆర్) తీసిన చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ ఫొటోను ఇస్రో శనివారం విడుదల చేసింది. ఈ నెల 6న ఈ ఫొటో తీసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ప్రదేశంలో నక్షత్ర మండలం మాదిరి మెరుపులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ ప్రదేశాన్ని శివశక్తిగా నామకరణం చేసిన తర్వాత వరుసగా అందుతున్న ఫొటోలలో ఇది ఒకటి. ఇదిలావుంటే ఈ నెల 22న చంద్రుడిపై సూర్యుని వెలుగు రేఖలు ప్రసరిస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మళ్లీ పనిచేస్తాయా, లేదా అన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

# ప్రపంచంలోనే ఖరీదైన నాణెం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కాయిన్‌ను బ్రిటన్‌లో ఆవిష్కరించారు. దివంగత క్వీన్ ఎలిజబెత్-12 గౌరవార్థం ఈ నాణేన్ని రూపొందించారు. ఇది అన్ని కాలాలలో అత్యంత విలువైనదని భావిస్తున్నారు. దాదాపు 4కిలోల బంగారం, 6400కంటే ఎక్కువ వజ్రాలతో తయారు చేసిన ఈ నాణెం విలువ సుమారు 23 మిలియన్ డాలర్లు అంటే రూ.192కోట్లు అని ఒక నివేదిక వెల్లడించింది. లగ్జరీ లైఫ్ స్టైల్ బ్రాండ్ ఈస్ట్ ఇండియా కంపెనీ తయారు చేసిన ఈ నాణేన్ని క్వీన్ ఎలిజబెత్-2 మొదటి వర్ధంతి సందర్భంగా విడుదల చేశారు. కామన్వెల్త్ దేశాల్లోని హస్తకళాకారులు 16 నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. దీన్ని మరింత ఘనంగా రూపొందించాలనుకున్నా, వజ్రాల కొరత కారణంగా సాధ్యం కాలేదు. ఆ నివేదిక ప్రకారం, 9.6 అంగుళాల కంటే ఎక్కువ వ్యాసం కలిగిన ఈ నాణెం బాస్కెట్‌బాల్ పరిమాణంలో ఉంది. దీనిపై ప్రఖ్యాత పోర్ట్రెయిట్ కళాకారులు మేరీ గిల్లిక్, ఆర్నాల్డ్ మచిన్, రాఫెల్ మక్లౌఫ్, ఇయాన్ ర్యాంక్-బ్రాడ్లీలు దివంగత చక్రవర్తి చిత్రాలను తీర్చిదిద్దారు. దీని మధ్య భాగంలో అమర్చిన నాణెం 2 పౌండ్లపైగా బరువుంటుంది. చుట్టూ ఉన్న చిన్న నాణేలు ఒక్కొక్కటి ఒక ఔన్స్ బరువు కలిగి ఉంటాయి. నాణెం అంచుల్లో క్వీన్ సూక్తులను ముద్రించారు. 2021 జూన్‌లో సోథెబైస్ న్యూయార్క్‌లో 18.9 మిలియన్ డాలర్లు పలికిన అరుదైన 1933యూఎస్ 'డబుల్ ఈగిల్' నాణెమే ఇప్పటి వరకు వేలంలో విక్రయించిన అత్యంత ఖరీదైనది. ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదైంది.



# మొరాకోలో తీవ్ర భూకంపం..802 మంది మృతి



**రబాత్, సెప్టెంబరు 9:** ఆఫ్రికా దేశమైన మొరాకో ప్రకృతి విపత్తుతో వణికిపోయింది. తీవ్ర భూకంపం సంభవించింది. దాంతో 802మంది దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం రాత్రి 11:11 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకోగా, భూకంపం లేఃనిపై తీవ్రత 6.8గా నమోదైంది. ఈ విపత్తులో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొరాకో ప్రభుత్వం ప్రాథమికంగా వెల్లడించిన నివేదిక ప్రకారం, ఈ భూకంపం ధాటికి 632 మంది మృతి చెందారు. అలాగే గాయపడిన వారి సంఖ్య 329కి చేరింది. ఇందులో దాదాపు మరో 50 మందికిపైగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అల్ హౌజ్, మర్రాకేశ్, క్వార్జజేట్, అజిలాల్ సహా పలు ప్రాంతాల్లో ఈ మరణాలు సంభవించాయి. మరో 153 మందికిపైగా గాయపడ్డారని ప్రభుత్వం వెల్లడించింది.' అకస్మాత్తుగా భూమి కంపించడంతో భవనాలు కదిలిపోవడం కనిపించింది. దాంతో ప్రజలు కేకలు వేసుకుంటూ మయటకు పరుగులు తీశారు. అప్పుడే సరిగ్గా విద్యుత్తు నిలిచిపోయింది. పది నిమిషాల పాటు అంధకారంలో మేం ఉండిపోయాం. ఏ నెట్‌వర్క్ పనిచేయలేదు' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాకు వెల్లడించారు. గాయపడిన వారితో సమీప ఆసుపత్రులు నిండిపోయాయి. శతాబ్దకాలంలో ఉత్తరాఫ్రికా ఈ స్థాయి భూకం పాన్ని చవిచూడలేదని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. మర్రాకేశ్‌కు నైరుతి దిశగా 71 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఈ విపత్తు సృష్టించిన విధ్వంసం దృశ్యాలు ఆన్‌లైన్‌లో వెలుగులోకి వచ్చాయి. మొరాకోలో భూకంపంపై ప్రధాని మోడీ స్పందించారు. ఈ భూకంపం వల్ల వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# ప్రజాస్వామ్య దేశాల్లో ఎప్పుడూ ఇలా జరగలేదు: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సును పురస్కరించుకుని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను ఆహ్వానించకపో వడం పై పార్టీశ్రేణులు భగ్గుమంటున్నాయి.ఈఅంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరంఅసంతృప్తి వ్యక్తంచేశారు.శనివారం ఆయన ట్విట్టర్ వేదికగా మోడీ ప్రభుత్వంతీరునువిమర్శించారు.విందుకు ప్రతిపక్షనేతను ఆహ్వా నించక పోవడాన్ని ఆయన తప్పుబట్టారు. 'ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జి-20సదస్సులో ఏర్పాటుచేసిన విం దుకు గుర్తింపుఉన్న ప్రతిపక్ష నాయకుడిని ఆహ్వానిం చకపోవడం బాధాకరం.ప్రజాస్వామ్యదేశాల్లో ఎక్కడా కూడా ఇలా జరిగి ఉండకపోవచ్చు. ఇలాంటి చర్య ప్రజాస్వామ్యంలేని దేశాల్లో మాత్రమే జరుగుతుంది.మన దేశంలో ప్రతిపక్షం ఉనికినికోల్పోయేదశకుచేరుకోలేదనే నేను భావిస్తున్నాను' అని ట్వీట్ చేశారు.


సత్యమేవ జయతే

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

## సామాజిక న్యాయం మరియు సాధికారతా విభాగం వారు 69 లక్షల షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు '2023-24 సంవత్సరానికి ఎస్.సి విద్యార్థుల, పోస్ట్-మెట్రిక్ విద్యార్థి ఉపకార వేతనముల పథకం' క్రింద ఉన్నత విద్య అభ్యసించడానికి విద్యార్థి ఉపకార వేతనాలు ప్రకటిస్తున్నారు

**అర్హత**
- 'తల్లిదండ్రులు'/ 'సంరక్షకుల' వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించకూడదు.
- గుర్తింపు పొందిన కాలేజీలు/ స్కూల్స్‌లో కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు

**పరిధి**
- 11వ తరగతి నుండి ఆపై అన్ని గుర్తింపు పొందిన కోర్సులకు
- దరఖాస్తులు రాష్ట్రప్రభుత్వం / కేంద్రపాలిత ప్రాంతాలచే నిజమని నిరూపించబడి మరియు అంగీకరించ బడవలెను
- అతి నిరుపేద కుటుంబాల యొక్క కవరేజ్

**పొందే హక్కులు**
- తిరిగి ఇవ్వవలసిన అవసరం లేని కంపల్సరీగా ఫీజుల సాకర్యం (ట్యూషన్ ఫీజుతో సహా)
- వార్షికంగా రూ.2500 నుండి రూ.13,500 రేంజ్‌లో విద్యాసంబంధిత అలవెన్స్ సొమ్ము
- దివ్యాంగ (ప్రత్యేక సమర్థులు) విద్యార్థులకు 10% అదనపు అలవెన్స్

- విద్యార్థులు, వారికి సంబంధిత రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్స్ పై దరఖాస్తు చేసుకొనవచ్చును.
- విద్యార్థి, చెల్లుబాటులోవున్న మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID) ఆధార్ సంధానం కలిగిన బ్యాంక్ ఖాతా, ఆదాయధృవీకరణ పత్రం, మరియు కులధృవీకరణ పత్రం తప్పక కలిగి వుండవలెను

- పథకం యొక్క మార్గదర్శకాలు మరియు సవివర అర్హతా ప్రమాణాలు http://socialjustice.gov.in/schemes/25 పై అందుబాటులో ఉన్నాయి

cbc 38101/11/0026/2324



శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# 100 రోజులు సోనియా మాల వేయండి

## సిడబ్ల్యుసి సమావేశాలు తెలంగాణకు దక్కిన గౌరవం

### టిపిసిసి చీఫ్‌గా జన్మ ధన్యమైంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల కోసం 100 రోజులు పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించండని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షుడు ఎ. రేవం త్‌రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమని చెప్పారు. దీంతో పీసీసీ అధ్యక్షుడిగా తన జన్మధన్యం అయిందన్నారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి, బిఆర్‌ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే రాష్ట్రంలో 90 సీట్లు గెలుచుకోవడం పెద్దకష్టమేమికాదన్నారు. 100 రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని సూచించారు. కెసిఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, రజాకర్లు కూడా ఇంత దోపిడీ, విధ్వంసానికి పాల్పడలేదని చెప్పారు. మొదట పెరేడ్‌గ్రౌండ్స్‌లో డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ మొదట అనుమతి ఇచ్చారని, ఆ తర్వాత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుట్ర చేసి టూరిజం సభ ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ అనుమతులు ఇవ్వలేదని, తుక్కుగూడలో సభ పెడుతుంటే ఆ భూమి ఎండోమెంట్స్ భూమి అంటూ అనుమతులు నిరాకరించారని మండిపడ్డారు. వక్ఫ్‌భూమిలో నాంపల్లి విజయనగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారని, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సిడబ్ల్యుసి సమావేశాలు పెట్టకుండా తెలంగాణకు అవకాశం ఇచ్చారని, రాష్ట్రానికి జాతీయ నాయకత్వం ఎంతటి ప్రాధాన్యతను ఇస్తుందో దీని వల్లఅర్థం చేసుకోవచ్చని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 43లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేసుకున్నామన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే 90అసెంబ్లీ సీట్లు ఖాయంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడూ రోజురోజు తెలంగాణ రాష్ట్రంలలో బలం పెరుగుతోందని, గెలుపును ఆపే ప్రసక్తేలేదని అన్నారు. సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఏఐసిసి ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి పరిశీలకురాలు దీపాదాస్ మున్షి, రోహిత్, మన్సూర్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, నగేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మందికి సీట్ల కేటాయింపు

## 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ సీట్ల కేటాయింపును శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 16,409 మంది ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 15,490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 919 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 13,181 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 2309 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఫీజు చెల్లించి ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సీటు పొందిన వారు ఈ నెల 11 నుంచి 15 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# రేపటి నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు : కూనంనేని

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ ఈ నెల 11 నుంచి 17 వరకు రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట ముగింపు వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. తాను సెప్టెంబర్ 11న ఖమ్మంలోని నల్లమల గిరిప్రసాద్ విగ్రహం వద్ద జరిగే ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. 11 నుంచి 17 వరకు నిర్వహించే సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిధ జిల్లాల్లో పాల్గొంటారని తెలిపారు.



చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు, జంగా శ్రీనివాస్ తదితరులు

# ఎస్సీవర్గీకరణను అడ్డుకుని తీరుతాం

## 18నుంచి 22వరకు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఊరుకునేది లేదని దేశవ్యాప్తంగా ఉన్న మాలలను ఐక్యంగా చేసి పెద్దఎత్తున ఉద్యమి స్తామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హాలో మాల-చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వ్యతిరేకంగా ఈ నెల 18నుంచి 22వరకు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు, ధర్నాలను చేపట్టనున్నటు తెలిపారు. నాలుగురోజులపాటు జరిగే నిరసన కార్యక్రమాలకు మాల మేధావులు, న్యాయవాదులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్‌రావు, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోకుల కళ్యాణ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రాకేష్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు జెట్టి గిరి, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన సౌలభ్యానికే పునర్వ్యవస్థీకరణ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సిఎం కెసిఆర్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేశామని పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పిఆర్ డివిజన్ కార్యాలయాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేసి సిఇ, సర్కిల్, డివిజన్, సబ్‌డివిజన్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు మరో నాలుగురోజుల్లో అందు బాటులోకి వస్తున్నాయని తెలి పారు. సిఇ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసి సర్కిల్ కార్యాలయాలు మంచిర్యాల, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, పెద్దపల్లి, మహ బూబ్‌నగర్, వనపర్తి, సూర్య పేట, నిర్మల్, హైదరాబాద్, వరంగల్, మహబూబాబాద్‌లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా డివిజన్ కార్యా లయాలు గజ్వేల్, తాండూర్, ఇబ్రహీంపట్నం, హన్మకొండ, భూపాలపల్లి, దేవరకొండ, కోదాడ, కరీంనగర్, మేడ్చల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ప్రారంభం కాబోతు న్నాయని తెలిపారు. కొత్త కార్యాలయా కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతి కల్పించామని, దీంతో ఎఇ స్థాయితోపాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 740 ఖాళీలు ఏర్పడినట్లు తెలిపారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఉప్పల్‌లో ఉన్న మూడెకరాల స్థలంలో కొత్త భవనం నిర్మించి ఇక్కడే అన్ని కార్యాలయాలు ఉండేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఇ సురేష్‌చంద్రారెడ్డిని సీటులో కూర్చోబెట్టి అభినందించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా,ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎ.జి. సంజీవరావు, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, సూపరిండెంట్ ఇంజనీర్ ఎం.సురేష్ చంద్రారెడ్డి, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు, డిప్యూటీ ఇంజి నీర్ డి.గంగాధర్, అరుంధతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పల్‌లో పంచాయతీరాజ్ ఎస్ఇ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

# పీపుల్స్‌మార్చ్ ప్రతిఅడుగు ప్రజావ్యతిరేక పాలనపై తిరుగుబాటు

## బిఆర్‌ఎస్, బిజెపిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన భట్టి

## పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర పుస్తకం ఆవిష్కరించిన మాణిక్‌రావ్‌ఠాక్రే



శనివారం హైదరాబాద్‌లో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరించిన ఎఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌లో వేసిన ప్రతి అడుగు బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు అని రానున్న ఎన్నికల్లో ప్రజలను కదలించి ఆ రెండు పార్టీలకు గుణపాఠం నేర్పడానికి ఆయన పాదయాత్ర ఒక ముఖ్య కారణం అవుతుందని ఎఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే అన్నారు. శనివారం ఇందిరాభవన్‌లో సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తకావిష్కరణ చేసిన అనంతరం ఠాక్రే మాట్లాడుతూ మండుటెండలను కూడా లెక్క చేయకుండా 110 రోజులు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశారని అన్నారు. భట్టీ చేసినది చాలా సహసోపేతమైన యాత్ర అని తెలం గాణలో ఇంతకుముందు ఏ నాయకుడు ఇలా నడవలేదని ఆయన అన్నారు. భట్టీ వేసిన ప్రతి అడుగు కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడుతుందని ఆయన చెప్పారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి పేదలతోపాటు అన్నివర్గాల ప్రజలను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సిల్‌ఎల్‌పి నేత భట్టీ విక్రమార్క మాట్లాడుతూ తన పాదయాత్రకు పీపుల్స్ మార్చ్‌గా నామకరణం చేసింది ప్రజాయుద్ధనౌక గద్దర్ అని గుర్తుచేసుకున్నారు. పీపుల్స్ మార్చ్ ప్రజావ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన గడిల పాలనపైన తిరగబడి ప్రజలు నడుస్తున్న లాంగ్‌మార్చ్ యాత్రగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023-24లో అఖండ మెజార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు.

పీపుల్స్ మార్చ్‌కు ఎఐసిసి ఇన్‌చార్జి మాణక్‌రావ్‌ఠాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ పిసిసి వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమారరెడ్డి అత్యధిక సహాయ సహకారాలు అందించారని ఆయన చెప్పారు. ఎఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భట్టి పాదయాత్ర 1300 కిమీ సాగిందని ఆయన వేసిన ప్రతి అడుగు ప్రజలను కాంగ్రెస్ అనుకూలంగా సమాయత్తం చేయడానికి వీలైందని అన్నారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సిఎల్‌పి నేత భట్టి పట్టువదలని విక్రమార్కుడు అని పాదయాత్రతో నిరూపిం చుకున్నారని ఆయన పాదయాత్ర వల్ల బిజెపి బిఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడే మార్గం ఏర్పాటైందని అన్నారు. కాళోజి నారాయణ జయంతి రోజున భట్టి పుస్తకాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మకంగా ఆయన పాదయాత్ర మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, బలరామ్ నాయక్, సిరిసిల్ల రాజయ్య, చల్లనరసింహారెడ్డి, రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు,వీరనారి చాకలి(చిట్యాల) ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని పేర్కొన్నారు. సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అని గుర్తు చేశారు. ప్రతి ఏడాది ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు.

# అనర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు?

## ఎమ్మెల్యేలబంధుగా మారిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## 'దళితబంధు'కు పారదర్శకత వర్తించదా?

### మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రతి సంక్షేమ పథకం గృహలక్ష్మి, బిసి, మైనార్టీ, దళితబంధు అనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేల బంధుగా మారిందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కేవలం డబుల్‌బెడ్ ఇళ్లకే కాకుండా కంప్యూటర్ ఆధారిత అర్హుల ఎంపిక అన్ని పథకాలను వర్తింపజేయాలని జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం జీవన్‌రెడ్డి మీ డియా సమావేశంలో మాట్లాడారు. కంప్యూటర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని చెబుతున్న మంత్రి కెటిఆర్ పారదర్శకత కేవలం డబుల్ బెడ్‌రూం పథకానికేనా అని సంక్షేమ పథకాలకు వర్తిస్తుందా లేదా మంత్రి సమాధానం చెప్పాలన్నారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ పథకం కనుమరుగైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అత్యధికంగా దగా చేయబడింది దళిత సమాజమేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ఎమ్మెల్యేనా, ఎంపియా సర్పంచా ఎవరో చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. దళితబంధు ఎంపికలో వితంతువులు ,ఒంటరి మహిళలకు,ఇప్పటి వరకు లబ్ధి పొందని కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేష్‌బాబు, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్,సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో భార్యభర్తలు మృతి



షకీరా బేగం, తన్వీర్ మజ్జా (ఫైల్)

**హైదరాబాద్(చాంద్రాయణగుట్ట), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** నల్లాకు బిగించిన మోటారుకు కరెంటు వేసే క్రమంలో షాట్ సర్క్యూట్‌కు గురైన భార్యను తప్పించబోయిన భర్తకు షాక్ తగలడంతో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన బండ్లగూడ పోలీస్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ బండ్లగూడ గౌస్‌నగర్‌కు చెందిన షకీరా బేగం(30), తన్వీర్ మజ్జా(36)లు భార్యభర్తలు, వీరికి ముగ్గురు సంతానం. శనివారం ఉదయం మంచినీరు వస్తుందని షకీరా బేగం నల్లా మోటారు స్విచాన్ చేయడానికి బయటకు వచ్చింది. పంపు ఐరన్‌మూత మీద నిల బడిన ఆమె స్విచ్ ఆన్ చేయగానే వైర్ తెగిపోయి కరెంట్ షాక్ తగిలింది. దాంతో భార్యను కాపాడబోయిన భర్త తన్వీర్‌కు షాక్‌తగిలి ఇద్దరు మృతి చెందారు. ఇంట్లోనే ఉన్న ముగ్గురు పిల్లలు నిద్రలేచి చూడగా తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెంది ఉండటంతో రోధనలు మిన్నంటాయి. స్థానికుల సమాచారం ద్వారా విషయం తెలుసుకున్న బండ్లగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన భార్యభర్తల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా కాళోజీ 109వ జయంత్యుత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** కర్ణాటకలో పుట్టినా తెలంగాణ గడ్డపై ఎదిగి కడదాకా జీవితాన్ని సాగించిన కాళోజీ నారాయణరావు తెలం గాణకు ద్రోహంచేస్తే పొలిమేరదాకా తరిమికొడ తామని, మనవాడే ద్రోహంచేస్తే ఇక్కడే పాతరేస్తామని గద్దించేగళంతో ఉద్యమాలే ఊపిరిగా జీవించి ప్రజాకవి అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖ మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత కాళోజీ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడమే కాక తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవంగా జరుపుకొంటున్నామని, ప్రతీయేటా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషిచేసిన ప్రముఖులను గుర్తించి కాళోజీ అవార్డుతో ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 109వ జయం తి, తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం వేడుకలు రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథి రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, గౌరవ అతిథులు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హారికృష్ణ, జూలూరి గౌరీశంకర్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, దీసికారెడ్డి, డా. అయాచితం శ్రీధర్, మంత్రి శ్రీదేవి తదితరులతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రముఖకవి జయరాజ్‌ను ఘనంగా సత్కరించి కాళోజీ నారాయణ రావు అవార్డును, లక్షా వెయ్యి నూటపదహారు రూపా యల చెక్కును అందజేసి సాహిత్యరంగానికి అందించిన సేవలను కొనియాడారు. ముందుగా డా. మామిడి హారికృష్ణ స్వాగతోపన్యాసం చేయగా అనంతరం తలసాని శ్రీనివాసయాదవ్ కాళోజీ నారాయణరావు స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాకవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా తన జీవితాన్ని తెలంగాణ ప్రజలకే అంకితం చేశారని, 1992లో భారతదేశ అత్యున్నత పద్మవిభూషణ్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. భౌతికంగా లేకపోయినా మరణించిన తర్వాత కూడా సదా ప్రజల మనస్సులో కలకాలం జీవించి ఉండేవారిలో కాళోజీ ఒకరని కొనియాడారు. ఆయన అవార్డును అందుకున్న జయరాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



కాళోజీ పురస్కారంతో జయరాజ్‌ను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, దేశపతి, మామిడి హారికృష్ణ, దీపికారెడ్డి, జూలూరి తదితరులు

# గణేశ నిమజ్జనంపై ఎలా ముందుకు వెళదాం?

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో గణేశ నిమజ్జనంపై ఈ ఏడాది కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. గత ఏడాది చివరి వరకు ఉత్కంఠ నెల కొనడం, చివరకు ఆంక్షలతో హైకోర్టు ఒక్క ఏడాది కోసం అనుమతులు ఇవ్వడం తెలిసిందే. ఈ ఏడాది ఇదే విషయమై శుక్రవారం హైకోర్టులో జరిగిన విచారణపై ధర్మా సనం గత ఏడాది వున్న నిబంధనలే వర్తిస్తాయని పిఒపి విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని స్పష్టం చేయడంతో ఈ అంశంపై వివాదం రాజుకునే వీలుంది. కాగా దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపై పోలీసు, బల్దియా అధికారులు ఇప్పటి నుంచే మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు ఈ విషయంలో సర్కారు ముందుగానే మేల్కొని భారీ విగ్రహాలకు బదులు ఐదు నుంచి పది అడుగులలోపు వుండే మట్టి విగ్రహాలనే ఏర్పాటయ్యేలా చూసి వుంటే ఇప్పుడు సమస్యలు వుండేవి కాదని పర్యావరణవేత్తలు అంటున్నారు.

గణేశ విగ్రహాల నిమజ్జనంపై మరోసారి సర్కారీ విభాగాల అధికారులకు టెన్షన్ తప్పేలా లేదు. ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో కొంత కాలంగా వివాదాలు తలెత్తడం, దీనిపై పర్యావరణవేత్తలు హైకోర్టులో పిటిషన్లు వేయడం, దీనికి ప్రతిగా సర్కారు కోర్టును ఆశ్రయించి అనుమతులు పొందడం తెలిసిందే. అయితే ఇదంతా గత ఏడాదికి ముందువరకు సాఫీగా సాగినా 2021, 2022లో హైకోర్టు ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం విషయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కఠిన ఆంక్షలతో ఒక్క ఏడాదికి మాత్రమే అనుమతులు ఇవ్వడం విదితమే. వాస్తవానికి ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై వివాదం ఈ నాటిది కాదు. రెండు దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వస్తున్న భారీ విగ్రహాల సంఖ్య వేలల్లో వుంటోంది. ఒకప్పుడు వీటి సంఖ్య మహా అయితే వెయ్యి నుంచి రెండు వేల వరకు మాత్రమే వుండేవి. కానీ నేడు వీటి సంఖ్య 20 వేల వరకు వుంటోంది. ఇదే సమయంలో మధ్య తరహా విగ్రహాలు మరో 30 వేల వరకు వుంటున్నాయి. దీనికి తోడుగా చిన్నా చితక విగ్రహాలు మరో 50 వేలకు పైగానే వుంటున్నాయి. ఈ లెక్కన ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతున్న విగ్రహాల సంఖ్య లక్షకు పైగానే వుంటున్నాయని చెప్పాలి. ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలు శివారు ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా వస్తుండడం గమనార్హం. శివార్లలో ప్రతిష్టిస్తున్న భారీ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌కు తేకుండానే సమీపంలోని మీర్ ఆలం చెరువుతో పాటు ఇతర చె రువుల్లో నిమజ్జనం చేసే వీలున్నా అనేకానేక కారణాల వల్ల వీటిని ట్యాంక్‌బండ్‌కు తీసుకువస్తున్నారు. దీంతో నిమజ్జనం రోజున ట్యాంక్‌బండ్ వద్ద తిరునాళ్ల జాతరను తలపించే విధంగా సందడి వుంటోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌ను ఒకటిచేసే అప్పర్ ట్యాంక్‌బండ్, లోయర్ ట్యాంక్‌బండ్ రహదారులను ఆ రోజున పూర్తిగా మూసి వేస్తుండడంతో సాధారణ ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు పోటీపడి మరీ భారీ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తుం డడం రాను రాను ఎక్కువవుతోంది. ఈ విగ్రహాలను ఆయా ప్రాంతాల వారు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేసేందుకు ఇష్టపడుతుండడం విశేషం. ఇలా జరగడానికి అనే క కారణాలు వున్నా ఎక్కడి విగ్రహాలను ఆయా ప్రాంతాలలోని చెరువులు కుంటలలోనే నిమజ్జనం చేసేలా అక్కడి ప్రజలను నాయకులు, పోలీసులు ఒప్పించలేక పోతు న్నారు. ఈ కారణాల వల్ల ట్యాంక్‌బండ్‌పై తాకిడి ప్రతీ ఏడాది పెరుగుతూనే వుంది. దీని కారణంగా ట్యాంక్‌బండ్ కలుషిత మవుతోందని పర్యావరణవేత్తలు అంటున్నా రు. వాస్తవానికి ఒక్క గణేష్ విగ్రహాల కారణంగానే ట్యాంక్‌బండ్ కలుషితం అవడం లేదని అందరికి తెలిసిందే. శివార్లలోని పారిశ్రామికవాడల్లోగల పరిశ్రమల నుంచి వె లువడుతున్న కలుషిత జలాలు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా ట్యాంక్‌బండ్‌లో కలుస్తున్నా దీనిని నివారించడంలో సర్కారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం అతిపెద్ద వెలితిగా చెప్పాలి. ట్యాంక్‌బండ్‌లోకి వచ్చే కలుషిత జలాలను శుద్ది చేసేందుకు ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రీట్‌మెంట్ ప్లాంట్ వుండగా నెక్లెస్ రోడ్, సంజీయ్య పార్క్ వద్ద పారిశ్రామిక వ్యర్థాలు, డ్రైనేజీ నీరు నేరుగా కలుస్తుండడం బహిరంగ రహస్యమే. ఈ కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ప్లాంట్ నిర్మించాలని చాలా కాల ంగా అనుకుంటున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఇలా ట్యాంక్‌బండ్ జలాలు కలుషితం కావడానికి అనేక కారణాలు వున్నా వినాయక విగ్రహాల వల్లే ఇదం తా జరుగుతుందని కొందరు చెబుతుండడాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తప్పుపడుతోంది. ఈ విషయాన్ని సర్కారు హైకోర్టుకు మరోసారి విన్నవించి ఈ ఏడాది కూడా నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని సమితి నిర్వాహకులు కోరుతున్నారు. ఈ యేడాది గణేశ ఉత్సవాలు ఈ నెల 18న మొదలుకానుండగా 28న నిమజ్జనం జరగనుంది. చాలాచోట్ల మండపాల ఏర్పాట్లు, విగ్రహాల తరలింపు కూడా మొదలయ్యాయి. ఈ క్రమంలో నిమజ్జనం విషయంలో గత యేడాది వున్నట్లుగానే ఆంక్షలు వుంటాయని హైకోర్టు వెల్లడించగా, వీటిని ఎవరైనా ఉల్లంఘించినట్లు ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామని కూడా ధర్మాసనం పేర్కొంది. ట్యాంక్‌బండ్ వద్ద సర్కారీ విభాగాలు ఎలాంటి ఏర్పాట్లు చేయరాదని నిర్ణయించాయని సమాచారం. దీనిపై చివరి నిమిషంలో ఏమైనా జరిగితే అప్పుడు ఆలోచించాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది.

**పిఒపి విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షలు**

**తదుపరి చర్యలపై పోలీసు, బల్దియా అధికారుల మల్లగుల్లాలు**

### మధ్యేమార్గమే మేలంటున్న పర్యావరణవేత్తలు

కాగా ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో సర్కారు మధ్యేమార్గం అనుసరించడం సబబని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ఈసారి కూడా ఎలాగూ భారీవిగ్రహాలు ప్రతిష్టించనున్నందున హైకోర్టును ఒప్పించి ప్రత్యేక అనుమతులు పొంది నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని వారు సర్కారును కోరుతున్నారు. అయితే వచ్చే యేడాది నుంచి కచ్చితంగా విగ్రహాల ఏర్పాటులో ఆంక్షలు విధించాలని, విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేకుండా చూడాలని, విగ్రహాల ఎత్తును తగ్గించేలా చూడాలని, ఎక్కడి విగ్రహాలు అక్కడే నిమజ్జనం అయ్యేలా చూడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ట్యాంక్‌బండ్‌కు విగ్రహాల రాకను పూర్తిగా తగ్గించాలని, ఇక్కడకు వచ్చే విగ్రహాలు మట్టివే వుండేలా ఆంక్షలు విధించాలని వారు కోరారు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వస్తున్న కలుషిత జలాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.




శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము ఇచ్చిన విందులో బైడెన్, మోదీ




శనివారం న్యూఢిల్లీలో జి-20 సదస్సులో బ్రిటన్ ప్రధాని సునాక్‌తో ప్రధాని మోదీ




జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో చర్చలు జరుపుతున్న ప్రధాని మోదీ




సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

## జి20 అతిథులకు రాష్ట్రపతి ముర్ము విందు

### విదేశీ అధినేతలను స్వయంగా ఆహ్వానించిన రాష్ట్రపతి, ప్రధానిమోదీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** జి20 శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకివచ్చిన దేశాధినేతలు, ఇతరఅతిథులకు భారత రాష్ట్రపతిద్రౌపది ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటుచేసారు. సదస్సు ప్రధాన వేదిక భారతమండపంలోప్రధానిమోదీతోకలిసి రాష్ట్రపతి అతిథులను స్వయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదిక బ్యాక్‌గ్రౌండ్‌లో నలంద విశ్వవిద్యాలయం చిత్రం ప్రదర్శించారు. విందులోభాగంగా ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచిచూపించారు. బంగారు వెండిపాత్రల్లో విందు వడ్డించనున్నారు. చిరుధాన్యాలు, పనసపండుతోచేసినకట్లెట్, గ్రేట్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రైస్, వివిధ రకాల బ్రెడ్‌లతోపాటు ముంబయి పావ్‌కూడా అందిస్తారు. డెజర్ట్‌లోయాలకులు, ఈడలతోచేసిన మధురిమ అనే పుడ్డింగ్; ఫిగ్‌పీచ్‌కంపోట్, అంబేమొహర్‌క్రిస్పీస్, పాలు గోధుమలతోచేసినస్వీట్స్ ఉన్నాయి.పానీయాల్లో కాశ్మీరీకావా, ఫిల్టర్‌కాఫీ, డార్జిలింగ్‌టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్లు ఏర్పాటుచేసారు.

## ఉక్రెయిన్‌పై రష్యా దాడిని పూర్తిగా వ్యతిరేకించిన జి-20

≫ ఇండోనేసియాలో చేసిన తీర్మానాల తరహాలో కాకుండా 2023 న్యూఢిల్లీలోజరిగిన జి20 సదస్సులో చేపట్టినన్యూఢిల్లీ డిక్లరేషన్ భిన్నంగా రూపొందించారు. రష్యాపేరును ప్రస్తావించకుండా యుద్ధం అన్న పదాలతోనే ప్రతిపాదనలు రూపకల్పన జరిగాయి. ఏదేశ ప్రాదేశిక సమగ్రతనయినా ఆక్రమించుకోవడం తగని చర్య అని పేర్కొన్నారు. జి20 సదస్సు వేదిక భౌగోళిక సమస్యలు, భద్రతా పరమైన అంశాలు చర్చించేందుకు వేదిక కాదని అయితేయ ఉద్రం వల్ల అంచనాలకు మించిన ఆర్థిక సమస్యలు సవాళ్లు ఎదురవుతాయని జి20లో నేతలు పేర్కొన్నారు.

## 'విమోచన' వేడుక అధికారికంగా జరపాలి

≫ వల్లభాయ్ పటేల్ త్రివర్ణ పతాకం ఎగురవేస్తే, ప్రస్తుతం అమిత్ షా చేతుల మీదుగా గత యేడాది హైదరాబాద్‌లో ఉత్సవాలు జరిగాయి అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి బిఆర్ఎస్ పార్టీ తెలంగణ ఉత్సవాలను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేసిందని, ఇప్పుడు కెసిఆర్ ఎందుకు విమోచన దినోత్సవాలను జరపకుండా ప్రజను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మజ్లీస్ పార్టీని సంతృప్తి పరిచేందుకు కెసిఆర్ ఈ ఉత్సవాలను నిర్వహించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ కలిసి, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలను కోరుతున్నానన్నారు.

# జి-20లోకి ఎయు

≫ 55దేశాలున్న ఒక ఖండాన్ని ఒక ప్రపంచశక్తిగా గుర్తించడమేనన్న అభిప్రాయం వివిధ దేశాధినేతలువెల్లడించారు. జి20లో సభ్యత్వం కల్పించడంవల్ల ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్యకేంద్రంగామారుతుంది. వాతావరణ మార్పులను ఎదుర్కొనడంలో ప్రపంచానికి అవసరమైన వనరులు ఈ ఖండంలో అపారంగా ఉన్నాయి. ప్రపంచంలో 60శాతం పునరుత్పాదకశక్తివనరులు, ఆఫ్రికా ఖండంలోఉన్నాయి 30శాతానికిపైగాఖనిజాలను కూడా ఆఫ్రికాదేశాలు నిలయంగా ఉన్నాయి. లిథియం అయాన్ బ్యాటరీల తయారీలో వినియోగించే కోబాల్ట్ రిపబ్లిక్‌ఆఫ్ కాంగోలో అత్యధికంగా లభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా లభించే కోబాల్ట్‌లో సగానికిపైగా కాంగోలోనే ఉంది. తమవనరులను వినియోగించుకుంటున్న అగ్రరాజ్యాలు తమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని సుదీర్ఘకాలంగా ఆక్కడినాయకులు కోరుతున్నారు. ఇప్పటివరకూ జి20లో ఆఫ్రికా ఖండంనుంచి ఒక్క దక్షిణాఫ్రికాకు మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. ఇపుడు ఎంతో విలువైన తమ సహజవనరులు కూడా వినియోగిస్తున్న అగ్రదేశాలు తమను పరిగణనలోనికి తీసుకోవాలని కెన్యా అధ్యక్షుడు విలియంరుటో కూడా విజ్ఞప్తిచేసారు. ఆఫ్రికాయూనియన్ దేశాల్లో ఏకాభిప్రాయానికి తీసుకురావడం పెద్ద సవాలే. ఒకేమాట మీద కొనసాగుతాయా అన్నదే. ఏడాదికొకసారి ఆఫ్రికన్‌యూనియన్‌కు జి20కోసం ప్రత్యేకఅధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఆనాయకుడే జి20లో తమ గళం వినిపించాలి. ఇలాంటి సమిష్టచర్యలకు ముందుకువస్తున్న ఆఫ్రికన్ నాయకులు కోవిడ్‌మహమ్మారి అనుభవంతో ఏకతాటిపైకి వచ్చారు. వసుదైక కుటుంబంపేరుతో ఒకేభూమి, ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ నిర్వహిస్తున్న ఈసదస్సులోనే ఆఫ్రికా దేశాల చిరకాల కోరిక నెరవేరింది. వసుదైక కుటుంబంలో జి-20 లక్ష్యమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. జి20 కూటమిలో శాశ్వత సభ్యత్వం సాధించింది. ఇక ఆఫ్రికాలో వివాదాలతో ఉన్న పశ్చిమసహారా, ఐక్యరాజ్యసమితితోపాటు ఇతర అంతర్జాతీయ వేదికల్లోప్రాతినిధ్యంకోసం ఒత్తిడిపెంచింది. ప్రపంచబ్యాంకు వంటి సంస్థల్లో సంస్కరణలు రావాలని వాదిస్తోంది. అమెరికాయేకాకుండా ఐరోపా దేశాలుకూడా పెట్టుబడులకు ఆసక్తితో ఉన్నాయి. చైనా ఇప్పటికే ఆఫ్రికాకు అతిపెద్దభాగస్వామిగా ఉంది. భారీస్థాయిలోరుణాలిస్తోంది. ఇక రష్యాకూడా ఆఫ్రికా దేశాలకు ఆయుధసరఫరాదారుగా ఉంది. గల్ఫ్‌దేశాలుకూడా అక్కడ భారీస్థాయిలోపెట్టుబడులుపెడుతున్నాయి. ఇక టర్కియే దేశం అయితే ఒక విదేశీ గడ్డపై అతిపెద్ద మిలిటరీబేస్ సోమాలియాలో ఏర్పాటుచేసింది. ఇజ్రాయిల్, ఇరాన్‌లు కూడా ఆఫ్రికా ఖండంలో తమభాగస్వాములకోసం అన్వేషణలో ఉన్నాయి. మొత్తంగాచూస్తే ఆఫ్రికాదేశాలకు జి20లో శాశ్వత భాగస్వామ్యం కల్పించడంలో భారత్ దే కీలక పాత్ర. ఆదిశగా ప్రధానిమోదీ విజయంసాధించినట్లేనని ప్రపంచదేశాలు కొనియాడుతున్నాయి.

# బిఆర్ఎస్ పతనం

≫ నిర్వహణ కోసం పరేడ్ గ్రౌండ్‌ను అడిగాము కానీ, బిజెపి ప్రతిష్టను కాపాడుకోవడానికి కిషన్‌రెడ్డి ప్రభుత్వ కార్యక్రమం పోటీగా నిర్వహించడానికి పూనుకొన్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి కుట్ర చేసి పరేడ్‌గ్రౌండ్ ఇవ్వకుండా చేశారని రేవంత్ ఆరోపించారు. గచ్చిబౌలి స్టేడియం అడిగితే ట్రాఫిక్ సమస్యలు ఉంటాయని స్పోర్ట్స్ అథారిటీ తిర్కస్కరించినది అని ఆయన తెలిపారు. తుక్కుగూడలో దేవాదాయశాఖ భూముల్లో నిర్వహించడానికి అనుమతి ఇవ్వలేదు. కాంగ్రెస్ సభ జరిగితే బిఆర్ఎస్ పతనం ఖాయమని దేవుడిని అడ్డుపెట్టుకొని అనుమతి రాకుండా చేశారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుక్కుగూడ రైతులు ముందుకు వచ్చి కాంగ్రెస్ సభకు భూములు ఇచ్చారన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ ఇచ్చిన నాయకురాలు సోనియా వస్తుంటే సహకరించాలనే విజ్ఞతన విజ్ఞానం కూడా కెసిఆర్‌కు లేవని రేవంత్ విమర్శించారు. ప్రజాస్వామిక విలువలు కాపాడాలనే ఆలోచనలు ముఖ్యమంత్రిలో లేవని నిందించారు. సిడబ్ల్యుసి సమావేశాలకు మేం హోటల్ మాట్లాడుకుంటే హోటల్ వాళ్ళను బెదిరించారని ఆయన ఆరోపించారు. ఇవేం చిల్లర రాజకీయాలు తెలంగాణ సమాజం గమనిస్తున్నదని ఆయన హెచ్చరించారు. ఈనెల 16న తాజ్‌లో సిడబ్ల్యుసి సమావేశం ఉందని దేశరాజకీయాలను మలుపు తిప్పే కీలక సమావేశం అది అని ఆయన అన్నారు. ఖమ్మం సభకు ఇలాగే అనేక ఆటంకాలు కల్పించారని అయినా విజయవంతమైందని ఆయన అన్నారు. విజయభేరి సభకు యువకులు రైతులు, నిరుద్యోగులు పదిలక్షల మంది స్వచ్ఛందంగా హాజరు కావడానికి నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. మోదిపై భారత్ జోడో ప్రభావం పడింది. అందుకే ఇండియా పేరు తొలగించి భారత్ పేరు పెడుతున్నాడు. ఏడాది కిందనే భారత్ జోడో అంటూ భారత్ ఔనత్యాన్ని రాహూల్ పెంచారు. ఇండియా కూటమి చూసి భయపడి మోడీ ఆ పేరునే లేకుండా చేద్దామని ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి కెసిఆర్ కలిసి ఎన్నిక కుట్రలు చేసినా బహిరంగసభను అడ్డుకోరు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:09/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 563642
2nd Prize Rs.7000/- 56630
3rd Prize Rs.3500/-
05273 09656 34218 45738 49457
51981 53028 58851 76717 79376
4th Prize Rs.200/-
0401 4713 4747 5520 6352 6776 6824
7088 8277 8999
5th Prize Rs.100/-
0718 1009 1148 1224 1921 2810 3643
7117 7667 9460
6th Prize Rs.50/-
0009 1470 2245 4541 5750 7459 8862
0171 1504 2550 4607 5865 7658 8911
0338 1573 3033 4631 5972 7771 9143
0402 1600 3362 4653 6156 7870 9157
0430 1602 3375 4663 6232 7995 9237
0701 1612 3393 4814 6404 8068 9262
0702 1613 3512 4829 6423 8069 9368
0722 1684 3574 4839 6571 8189 9553
0833 1714 3684 5032 6576 8237 9624
0945 1827 3823 5039 6784 8326 9955
1172 1836 3905 5195 6890 8448
1267 1858 4285 5232 6927 8464
1297 1929 4311 5558 7301 8509
1316 1943 4377 5589 7446 8593
1338 2202 4491 5656 7458 8723

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 658120
2nd Prize Rs.7000/- 96301
3rd Prize Rs.3500/-
10393 13851 25013 32416 36367
40519 41142 55862 81040 94139
4th Prize Rs.200/-
0133 0162 0849 2403 2861 3378 7136
8071 8677 9545
5th Prize Rs.100/-
0355 0606 1805 3200 3580 5375 5484
6787 8000 9636
6th Prize Rs.50/-
0254 1962 3422 4400 6474 7962 9549
0258 1967 3518 4530 6537 7969 9627
0422 2174 3532 4684 6583 8044 9634
0447 2194 3721 4811 6603 8200 9674
0764 2520 3727 4825 6904 8379 9684
0831 2559 3769 4841 6956 8392 9742
0951 2946 3829 4864 6962 8485 9791
0976 2966 3840 4932 6978 8505 9910
0983 3023 3934 5103 7144 9087 9939
1014 3070 3959 5599 7287 9112 9987
1048 3184 3993 5717 7324 9122
1453 3225 4217 5735 7472 9143
1461 3258 4234 6079 7484 9252
1474 3314 4260 6114 7578 9412
1797 3359 4367 6235 7676 9418

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:09/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 491172
2nd Prize Rs.7000/- 76282
3rd Prize Rs.3500/-
22751 24038 31905 38540 51821
60938 74398 77493 87071 95831
4th Prize Rs.200/-
0123 2918 4605 5121 7417 7767 8564
9557 9777 9962
5th Prize Rs.100/-
0314 4669 4965 6062 7516 7644 8776
8806 8927 9767
6th Prize Rs.50/-
0033 1538 3037 4510 5750 7902 8530
0073 1654 3157 4606 5869 7952 8590
0095 1689 3268 4676 5876 7962 8607
0316 2053 3473 4741 5912 8110 8720
0346 2091 3600 4810 6064 8128 9183
0751 2118 3608 4871 6760 8135 9262
0871 2130 3732 5015 6990 8154 9569
0890 2208 3924 5109 7086 8175 9608
0979 2279 3959 5359 7117 8184 9848
1000 2531 4053 5376 7181 8219 9880
1129 2551 4086 5549 7233 8271
1147 2572 4107 5578 7529 8284
1221 2651 4213 5611 7601 8370
1424 2743 4310 5705 7646 8450
1509 2793 4463 5707 7789 8523

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 942800
2nd Prize Rs.7000/- 05453
3rd Prize Rs.3500/-
15877 43767 51879 52986 53189
72743 88817 95089 97449 99308
4th Prize Rs.200/-
0763 2240 3977 4769 5973 6726 7172
7650 7747 8513
5th Prize Rs.100/-
1945 4402 5507 6382 7723 8168 8276
8694 8896 9498
6th Prize Rs.50/-
0076 1679 3320 4763 5933 7725 9378
0114 2007 3489 4859 5983 7753 9552
0436 2013 3635 4965 6161 7849 9611
0598 2033 3697 5098 6211 7909 9612
0658 2035 3895 5122 6335 8125 9674
0667 2268 3905 5124 6371 8126 9736
0892 2429 4152 5209 6456 8387 9768
0956 2436 4166 5256 6501 8418 9862
0998 2472 4250 5330 6599 8517 9871
1172 2500 4349 5371 6640 8648 9885
1197 2882 4362 5547 6759 8761
1370 2978 4389 5641 6917 8852
1380 3098 4603 5671 7204 8906
1415 3173 4701 5804 7218 9068
1561 3271 4709 5863 7642 9187

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:09/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 858267
2nd Prize Rs.7000/- 82873
3rd Prize Rs.3500/-
10893 12969 15103 23870 34343
40059 55811 73342 91035 98011
4th Prize Rs.200/-
1336 4432 4682 4886 5231 5486 6573
6925 8726 8802
5th Prize Rs.100/-
0068 0085 0772 1215 2752 3806 4260
4500 5631 8458
6th Prize Rs.50/-
0054 1191 3055 4612 5977 7699 8857
0104 1204 3149 4723 6083 7744 8894
0200 1589 3461 4756 6295 7882 9104
0218 1590 3640 4909 6591 8041 9152
0225 1616 3668 5098 6616 8059 9182
0272 1641 3728 5408 6635 8240 9339
0315 1942 3748 5500 6690 8241 9427
0467 2126 4021 5615 6771 8339 9451
0567 2258 4111 5685 6984 8372 9506
0711 2331 4185 5696 7141 8575 9566
0850 2556 4282 5719 7161 8639
0853 2702 4304 5747 7239 8652
0873 2751 4360 5753 7269 8706
0895 2833 4531 5758 7338 8759
0905 2870 4578 5893 7515 8817

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672999
2nd Prize Rs.7000/- 52441
3rd Prize Rs.3500/-
01805 23007 23773 59780 63377
65712 75594 76474 77091 77143
4th Prize Rs.200/-
1165 1743 3378 3501 4888 5303 6956
7934 8386 9506
5th Prize Rs.100/-
1021 2545 2592 3438 4092 6941 7601
7915 9123 9695
6th Prize Rs.50/-
0096 0956 2556 3877 5101 6874 8941
0155 0961 2572 4065 5278 7425 8996
0168 0996 2657 4077 5348 7436 9064
0181 1092 2712 4234 5394 7480 9089
0217 1129 2795 4241 5429 7488 9225
0252 1394 2909 4277 5539 7503 9271
0312 1591 2921 4313 5874 7635 9516
0389 1729 3032 4392 5985 7873 9793
0507 1842 3055 4497 6038 7931 9852
0630 2006 3089 4519 6165 8222 9859
0684 2077 3210 4723 6230 8246
0724 2163 3241 4738 6254 8300
0835 2237 3368 4884 6308 8338
0836 2314 3800 4901 6364 8706
0930 2465 3864 5019 6800 8724

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:09/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 137530
2nd Prize Rs.7000/- 72322
3rd Prize Rs.3500/-
20960 27298 38867 40764 41600
49123 50713 74642 83029 86515
4th Prize Rs.200/-
0263 0958 1091 1958 2232 2569 3947
8594 8667 9184
5th Prize Rs.100/-
1535 3009 3555 3806 4159 4324 5132
5133 9389 9620
6th Prize Rs.50/-
0076 1816 3008 3931 6293 7870 9069
0197 1858 3054 3952 6457 8011 9237
0259 1897 3109 4220 6494 8065 9486
0378 1907 3134 4307 6633 8173 9503
0425 1945 3276 4355 6673 8272 9719
0457 1969 3485 4471 6879 8516 9750
0492 2158 3540 4482 6975 8532 9799
0737 2200 3543 4485 7045 8615 9851
0966 2329 3634 4533 7384 8645 9852
1048 2611 3693 5185 7475 8648 9876
1384 2696 3753 5491 7522 8720
1468 2843 3770 5611 7548 8820
1529 2884 3791 5660 7580 8860
1552 2935 3874 5675 7640 8985
1640 2950 3907 6240 7772 9034

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 494327
2nd Prize Rs.7000/- 89627
3rd Prize Rs.3500/-
12753 13367 14882 19237 29413
32160 80405 83511 89797 98351
4th Prize Rs.200/-
1299 1550 1644 2928 3993 5142 6510
6887 7784 8754
5th Prize Rs.100/-
0276 2520 4070 5693 6953 7206 7817
7978 9259 9433
6th Prize Rs.50/-
0052 1380 2863 4466 5945 7297 8746
0099 1415 2895 4671 6032 7504 8807
0139 1614 2977 4799 6146 7513 8843
0485 1620 3059 4807 6151 7637 8941
0572 2032 3177 5008 6162 7687 9267
0629 2350 3185 5021 6269 7725 9575
0693 2526 3282 5229 6275 7756 9743
0703 2552 3324 5273 6414 7869 9768
0932 2557 3371 5413 6459 7891 9848
1013 2642 3715 5481 6564 7953 9868
1101 2650 3924 5482 6587 8084
1151 2682 3967 5535 6624 8194
1204 2717 4097 5637 6783 8498
1298 2757 4243 5673 7109 8545
1379 2768 4396 5871 7274 8687

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:09/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 333335
2nd Prize Rs.7000/- 25944
3rd Prize Rs.3500/-
01519 07574 23252 25766 25796
37212 51208 62331 73573 85028
4th Prize Rs.200/-
0758 1006 1169 1831 1859 2134 2197
3429 4873 8859
5th Prize Rs.100/-
0808 0912 2600 2929 3561 4185 4557
4569 5278 7549
6th Prize Rs.50/-
0027 1307 2668 4658 5795 7452 9071
0086 1358 2698 4726 5973 7502 9367
0091 1367 2986 4850 6003 7554 9369
0149 1446 3090 5069 6022 7616 9486
0206 1629 3175 5076 6116 7748 9524
0289 1752 3198 5162 6152 7758 9566
0338 2109 3758 5170 6279 8178 9583
0494 2225 3927 5370 6297 8290 9597
0638 2235 3959 5425 6404 8357 9700
0844 2261 4184 5563 6578 8534 9985
0945 2287 4399 5582 6778 8558
1019 2290 4408 5609 7043 8736
1053 2380 4549 5660 7047 8791
1205 2405 4566 5686 7080 8796
1287 2647 4625 5691 7136 9048

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 867175
2nd Prize Rs.7000/- 53985
3rd Prize Rs.3500/-
03068 20783 25687 28501 31968
42943 53141 59437 81715 95137
4th Prize Rs.200/-
1258 2041 2643 2675 2966 4019 5716
7429 9036 9057
5th Prize Rs.100/-
0791 0894 2557 2889 3343 4497 5474
6266 7396 8042
6th Prize Rs.50/-
0089 1796 3208 4954 5954 7807 9005
0143 1799 3324 4987 5970 8081 9115
0329 1892 3419 5096 5971 8146 9171
0347 2086 3534 5124 6292 8196 9409
0390 2140 3903 5190 6496 8271 9506
0658 2182 3905 5271 6531 8310 9691
0690 2234 3977 5345 6678 8349 9753
0709 2240 4309 5349 7197 8359 9819
1301 2324 4434 5400 7371 8381 9926
1315 2352 4466 5468 7513 8449 9958
1445 2481 4535 5519 7560 8553
1677 2619 4690 5532 7680 8555
1713 2655 4704 5558 7697 8615
1722 2784 4828 5594 7707 8745
1737 3151 4855 5832 7741 8951

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:09/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 527805
2nd Prize Rs.7000/- 49728
3rd Prize Rs.3500/-
16844 27141 38913 49219 51406
51731 62322 73402 84646 95728
4th Prize Rs.200/-
0207 0849 0931 1620 3876 4784 5618
8059 8263 8799
5th Prize Rs.100/-
0635 2376 3981 5463 5702 6548 6785
6991 8539 9598
6th Prize Rs.50/-
0083 1439 2673 4119 6020 7499 9252
0097 1543 2797 4160 6144 7569 9560
0114 1739 2799 4376 6221 7597 9582
0167 1854 2809 4511 6308 7886 9610
0210 1876 2851 4686 6357 7972 9695
0228 1903 2855 4871 6373 8062 9722
0450 1923 2937 4892 6474 8152 9742
0485 1942 3057 5117 6774 8219 9786
0545 2019 3258 5161 6858 8410 9815
0854 2064 3438 5207 6895 8529 9978
0885 2274 3536 5393 7045 8725
0967 2397 3594 5465 7143 8798
1042 2552 3679 5471 7259 8957
1055 2566 3864 5596 7375 9018
1315 2597 3865 6011 7461 9111

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672270
2nd Prize Rs.7000/- 61511
3rd Prize Rs.3500/-
15405 26617 37659 48794 59616
61399 61878 72642 83594 94459
4th Prize Rs.200/-
1480 1793 2962 5223 5282 6737 6888
8252 9177 9539
5th Prize Rs.100/-
0776 0881 1246 2161 5542 6591 8112
8437 8501 9585
6th Prize Rs.50/-
0086 1079 2626 4254 5684 7482 8828
0121 1459 2645 4378 5844 7525 8947
0135 1495 2663 4458 5938 7699 9099
0177 1542 2690 4544 6136 7848 9170
0182 1686 2904 4661 6274 8079 9279
0222 1976 3077 4888 6296 8091 9427
0366 2074 3249 4958 6530 8106 9668
0369 2172 3372 5074 6786 8212 9688
0538 2179 3470 5337 6878 8216 9707
0686 2205 3617 5376 6965 8328 9848
0855 2206 3750 5418 7035 8456
0865 2269 3809 5427 7095 8578
0922 2306 3961 5462 7300 8647
1056 2354 3983 5489 7335 8723
1074 2601 4016 5560 7365 8737

## 'పాలమూరు'తో లక్షల ఎకరాలకు సాగునీరు

≫ అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రజల పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు అన్నారు. అనేక అడ్డంకులను దాటుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ పట్టుదలతో పూర్తయిన ప్రాజెక్టు అన్నారు. 16వతేదిన జరిగే పాలమూరు రంగారెడ్డి జిల్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఇంత గొప్ప సందర్భాన్ని గొప్పగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబురాలు చేసుకోవాలన్నారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర విభాగాల అధికారులతో కులంకుషంగా చర్చించినట్లు, మంత్రులు సంబంధిత ఎమ్మెల్యేలతో సభకు అవసరమైన ఏర్పాట్లను స్థానికంగా సమన్వయం చేసుకుంటారన్నారు.

# చంద్రబాబు అరెస్టు

≫ ఏ-2గా అచ్చెన్నాయుడు ఇతరులు ఉన్నట్లు తెలిపారు.అంతే కాకుండా ఈ స్కామ్‌లో ప్రమేయం ఉన్న ఒకప్పటి ఆర్థిక శాఖా కార్యదర్శి ,ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ ఇచ్చిన వాంగూలమ్మంగా ఆధారంగానే కేసులో మిమ్మలిన్ కీలక ముద్దాయిగా చేర్చామని సీఐడీ అధికారులు చంద్రబాబుకు వివరించారు.రమేష్ అప్రూవర్‌గా మారారని చంద్రబాబుకు తెలిపారు.ఆయన వద్దు అన్నా మీరు ఈ స్కామ్‌కు అవకాశం కల్పించారని అభియోగించారు.కేసులో మీరు కీలక లబ్దిదారుగా ఉన్నారని తెలిపారు.అందుకే కేసులో చంద్రబాబును ఏ1గా చేర్చినట్లు తెలిపారు.ఆయనపై 120(బి),166,167,418,420,465,201,109, రెడ్‌విత్ 34,37 ఐపీసీ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.దీంతో చంద్రబాబు మీరు ఏ సెక్షన్లు పెట్టుకుంటే ఏంటీ ,తనకు ఈ కేసుతో సంబంధం లేదని చంద్రబాబు సీఐడీ అధికారులకు బదులు ఇచ్చారు.తన న్యాయవాదులను లోపలికి పిలిపించాలని ఆయన సీఐడీ అధికారులను కోరినట్లు సమాచారం అందుకు సీఐడీ అధికారులు నిరాకరించడంతో చంద్రబాబు తన న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్,పోసాని వెంకటేశ్వర్లు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు,ఎం.లక్ష్మీనారాయణ, జవ్వాజి శరత్‌చంద్రలను కలిసేందుకు అనుమతిని కోరారు.ఏపీ సీఐడీ.సీట్ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి లోపలికి వచ్చారు.ఈ విషయాన్ని చంద్రబాబు లేవనేత్తూ తన న్యాయవాదులకు అనుమతినివ్వాలని కోరారు.చంద్రబాబును ఏపీ సీఐడి కార్యాలయం తీసుకుని ఎళ్ళిన తరువాత విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకుని వెళ్ళనున్నట్లు సీఐడీ అధికారులు చంద్రబాబుకు తెలిపారు.సీఐడీ అధికారులు చంద్రబాబు ముందు 20 ప్రశ్నలు పెట్టారు.వాటికి చంద్రబాబుకు బదులివ్వలేదు.ఆయన విచారణకు సహకరించాలని సీఐడీ అధికారులు కోరారు.దాదాపు రెండుగంటల పాటు సీఐడీ అధికారులు,చంద్రబాబు నడమ ఉత్కంఠ వాతావరణం నెలకుంది.చంద్రబాబు సీఐడీ కార్యాలయంలో ఉండగానే ఆయన భార్య భువనేశ్వరి,కుమారుడు నారా లోకేష్ అక్కడి వచ్చారు.అయితే చంద్రబాబు అయిదవ ఫ్లోరులో ఉన్నందున కొంత సేపు ఆగాలని సీఐడీ అధికారులు వారిని కోరారు.అంతవరకు ఫోర్త్‌ఫ్లోర్‌లో కూర్చోవాలని కోరారు.ఈ సందర్భంలో పోలీసుల వైఖరి పట్ల లోకేష్ అసహనం వ్యక్తం చేసారు.ఈ పరిణామాల నడుమ సీఐడీ అధికారులు చంద్రబాబు తన న్యాయవాదుల వస్తేనే సీఐడీ విచారణకు స్పష్టం చేసారు.ఈ క్రమంలో న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్‌ను ఆయనను కలిసేందుకు అనుమతించారు.కనకమేడల రవీంద్రకు చంద్రబాబును కలిసేందుకు అనుమతి లభించింది. చంద్రబాబు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నందున ఆయనను కలుసుకునేందుకు తరువాత అక్కడకు చేరుకున్న ఇతర కుటుంబ సభ్యులు తదితరులను అనుమతినిస్తామని సీఐడీ అధికారులు వారికి తెలిపారు. చంద్రబాబును విజయవాడ జీజీహెచ్‌కు వైద్య పరీక్షలకు తీసుకుని వెళ్ళేందుకు సీఐడీ సన్నద్ధమవుతుందని సమాచారం.శాంతి భద్రతల దృష్ట్యా జీజీహెచ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు అనంతరం ఆయన విజయవాడ అడిషనల్ జిల్లా కోర్టు(3),ఏసీబీ ప్రత్యేక కోర్టు జడ్జి వద్ద హాజరు పరిచారు.ఆయనకు సీఐడీ తరపు న్యాయవాదులు కోర్టులో రిమాండ్ ఇవ్వాలని కోరనున్నారు.లభిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఈ రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత చంద్రబాబును కోర్టు హాజరు పరుస్తారంటున్నారు.ఇప్పటికే ఢిల్లీ నుంచి వచ్చిన సిద్దార్థ లూథ్రా చేరుకుని ఉన్నారు.న్యాయమూర్తి సైతం తన ఛాంబర్‌లోనే ఎదురు చూస్తున్నారు.చంద్రబాబు న్యాయవాది చంద్రబాబును నంద్యాలల్లో ఈ ఉదయం ఆరుగంటలకు అరెస్ట్ చేసారు.నిబంధనలను అనుసరించి రేపు ఆరుగంటలలోపుగా చంద్రబాబును కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.



శనివారం విజయవాడలో లాయర్లతో చంద్రబాబు

## వారం - వర్జ్యం

10-9-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.09-50; పునర్వసు సా.5.06
వర్జ్యం రా.2.04-3.52
దుర్ముహూర్తం సా.4-34-5.23
శుభ సమయం ఉ.7.30-8.20
రాహుకాలం సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**వృషభం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. అన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్య సమాచారం అందుతుంది.

**మిథునం:** ఆస్తి తగాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభ వార్తలు అందుకొంటారు.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. రుణాలు తీరుస్తారు. కీలక సమాచారం అందుతుంది.

**కన్య:** పెట్టుబడులకు అనుకూలం. గృహ, వాహన యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వ్యాపారాలు అభివృద్ధి.

**తుల:** కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా ఉండండి. స్వల్ప ధన లాభం. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. అరుదైన ఆహ్వానాలు అందుకుంటాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయం అవుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. సొంత నిర్ణయాలు శ్రేయస్కరం.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు లాభం.

**మీనం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా దామోదర

≫ అసెంబ్లీలో పోటీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించింది. ఆగస్టు చివరి వారం సెప్టెంబర్ తొలి వారం పిఇసి సమావేశమైంది. స్క్రీనింగ్ కమిటీ మురళీధరన్ కూడా తన ఇద్దరు సభ్యులతో వచ్చి అభ్యర్థుల ఎంపిక విషయమై పిఈసితో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో, అనుబంధసంస్థల అధ్యక్షులతో ఆయన సమాలోచనలు చేశారు.అభ్యర్థుల ఎంపిక కోసం మళ్ళీ ఓ మారు సమావేశం కావాలని ములీధరన్ ఎటు తేల్చకుండా సీల్డ్‌కవర్ పట్టుకొని ఢిల్లీకి పోయారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కమిటీ చైర్మన్‌గా దామోదర రాజనర్సింహను నియమిస్తూ ప్రకటన ఏఐసిసి చేశారు. దామోదర రాజనర్సింహా ఇప్పటికే సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులుగా నియమితులైనారు. సభ్యులుగా వంశీ చందర్‌రెడ్డి , ఈర్ల కొమురయ్య, జానేశ్వర్ ముదిరాజ్, నమిడ్ల శ్రీనివాస్, జగన్లాల్ నాయక్, సుప్రభాత్‌రావు, భారత్ చవాన్,ఫక్రుద్దిన్ నియమిస్తూ ఏఐసిసి ఉత్తర్వులు జారీచేసింది. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును వైస్ చైర్మన్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించారు. సభ్యులుగా దామోదరరాజనర్సింహా, పొన్నాల లక్ష్మయ్య, బలరామ్‌నాయక్, ఆర్ దామోదర్‌రెడ్డి, జి.చిన్నారెడ్డి, సంభాని చంద్రశేఖర్, పోట్లనాగేశ్వరావు, రమేష్ ముదిరాజ్, బబ్బైదుల్లా కోత్వాల్, తాహెర్‌బబిన్‌హమ్దాన్, యర్రాశేఖర్, జి.నాగయ్య, జి.సుజాత, రవళీరెడ్డి, వెంకటస్వామి, మర్రి ఆదిత్యరెడ్డి లను నియించారు.

# హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ చేస్తాం

## నగరాభివృద్ధికి ఇది కేవలం ట్రైలర్ మాత్రమే..ముందుంది అసలు సినిమా: హైటెక్స్ మెగా ప్రాపర్టీ షోలో పాల్గొన్న మంత్రి కెటిఆర్




హైటెక్స్‌లో శనివారం జరిగిన మెగా ప్రాపర్టీ షోలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** ప్రభుత్వాలు,పాలకులు సరైన ప్రణాళికలతో ముందుకు వెళితే ఆయా నగరాలు అద్భుతంగా చెందుతాయని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ దార్శనికతతో కృష్ణా,గోదావరి నుంచి వందల కిలోమీటర్ల నుంచి నీటిని తీసుకువచ్చి హైదరాబాద్ నగర ప్రజల దాహా ర్తిని తీరుస్తున్నారని వెల్లడించారు. హైటెక్స్‌లో శనివా రంనాడు జరిగిన మెగా ప్రాపర్టీ షోలో మంత్రి కెటిఆర్ పాల్గొ న్నారు. ప్రభుత్వం నిర్మించిన భారీ ప్రాజెక్టుల నుంచి హైదరాబాద్ నగరానికి తాగునీటి అవసరాల కోసం ప్రత్యేకంగా నీటిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ ప్రఖ్యాతి కలిగిన రియల్ ఎస్టేట్ సంస్థలు కూడా నగరాభివృద్ధిని ప్రత్యేకంగా తమ నివేదికలో పేర్కొంటున్నాయని అన్నారు. రియల్ ఎస్టేట్ అంటే కేవలం అమ్మకం కొనుగోలు మాత్రమే కాదని... ఈ రంగంపై రాష్ట్రంలో 30లక్షల మంది ఆధారపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటి దాకా జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే... ఇంకా అనేకమైన ప్రాజెక్టులతో గొప్ప విజన్‌తో చేసే అసలు సినిమా ముందుందని తెలిపారు. వినూత్నమైన ఆకృతులతో అద్భుతమైన భవనాలను నిర్మాణం చేయాలని రియల్ ఎస్టేట్ సంస్థలను కోరారు. పెరుగుతున్న భూముల ధరలు,జరుగుతున్న అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని అన్నారు. ఏ నగరమైనా,రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.సిఎం కెసిఆర్ ఆధ్వ ర్యంలో రాష్ట్రంలో సమిష్టిగా, బ్యాలెన్సింగ్ పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సాగునీరు,తాగునీరు, వ్యవసాయం రంగం,పరిశ్రమలు, విద్యుత్... ఇలా అన్ని రంగాలపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం ముందుచూపుతో దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాక ముందు ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉండేదని, పవర్ హాలిడేస్‌తో పరిశ్రమలకు సెలవులు కూడా ఇచ్చే వాళ్లని చెప్పారు. జిరాక్స్ సెంటర్ నడవాలన్నా కరెంట్ ఉండేది కాదన్నారు.

కానీ,నేడు రాష్ట్రంలో 26వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. గతంలో తాగునీరుకు హైదరాబాద్ నగరంలో ఎప్పుడూ ఇబ్బంది ఉండేదని,సిఎం కెసిఆర్ దార్శనికతతో కృష్ణా,గోదావరి నదుల నుంచి వందల కిలోమీటర్లు నీళ్ల తీసుకువచ్చి నగరవాసులకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఇటు కాళేశ్వరం,అటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 10 శాతం తాగు నీటిని అందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రతి ఒక్కరూ చెబుతూ ఉంటారని, సినీ హీరో రజనీకాంత్ లాంటి వాళ్లు కూడా ఇది న్యూయార్కా లేక హైదరాబాదా అనే సందేహం వచ్చిందని గుర్తు చేశారు. విశ్వనగరంగా పోటీపడాలంటే మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వరకు మెట్రో టెండర్లు కూడా పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నగరం చుట్టూ కనెక్టివిటీ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని తెలిపారు.

# యూరియా కొరత తీర్చండి

## 30బస్తాల యూరియా అవసరమైన రైతుకు ఐదు బస్తాలా? సీనియర్ ఐఏఎస్ అధికారులకు పంపిణీ బాధ్యత ఇవ్వండి సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని టిపిసిసి అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి కోరారు. రైతులకు ఉచితంగా యూరియా ఇస్తామని ప్రగతిభవన్‌లో 2017 ఏప్రిల్ 13న మీరు వాగ్ధానం చేసినా కూడా ఇంతవరకు దానిని నిలుపుకోలేదని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ గుర్తుచేశారు.ఆరు నూరు అవుతుందేమోకానీ మీరు మాట మీద నిలబడరు అని మరోమారు నిరూపితమైంది ఉచిత ఎరువులు అని మీరు రైతుల చెవిలో పెట్టిన గులాబి పూలు అలాగే వాడిపోకుండా తాజాగా వున్నాయి అని రేవంత్ ఎద్దేవా చేశారు. కోరి తెచ్చుకున్న తెలంగాణలో ఉచిత ఎరువు సంగతేమోకానీ పైసలిచ్చి కొందామన్నా ఎరువులు దొరకక రైతులు అల్లాలాడి పోతున్నారు. కోఆపరేటివ్, సొసైటీలు వ్యవసాయ సహకారసంఘాల ఆఫీసు వద్ద రైతులు ఉదయం నుంచి బారులు తీరి నిల్చుంటున్నారు.నల్లగొండ జిల్లాలో యూరియా కొరత అధికంగా వుంది. నాట్లు నాటిని 20 ,25 రోజులకు యూరియా మొదటి డోస్ అందించాలి లేదంటే వరి పచ్చబడదు పత్తి కూడా పూత, కాత దశలో ఉంది పత్తికి కొమ్మలు వచ్చే దశ ఇది కాంప్లెక్ యూరియా వాడాల్సిన అవసరం వుంది ఇలాంటి సమయంలో నల్లగొండలో యూరియా దొరకడంలేదు. ఒక్కోరైతుకు 20 నుంచి 30 బస్తాల యూరియా అవసరం వుంది స్టాకు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతుకు ఐదు బస్తాలు ఇస్తుండటంతో రైతులు విలపించే పరిస్థితి నెలకొంది. మంత్రి జగదీశ్‌రెడ్డి సొంత జిల్లాలో సూర్యాపేట, కోదాడ హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నాగార్జున సాగర్ ఆయకట్టు నేరడుచెర్ల మండలం కలూరు, మేడారం, దాసారం ఎల్లారం, నాగార్జున సాగర్ పరిధిలో హాలియా ప్రాంతాల్లో అన్నదాతలు సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. లైన్లో చెప్పులు పెట్టి వేచి చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో మూడు వందల రైతులకు గాను 100 మంది రైతులకు మాత్రమే యూరియా పొందినారు. వారం పదిరోజులుగా రైతులు ఇబ్బంది పడుతుంటే రైతుబాంధవుడు అని చెప్పుకునే మీరు కానీ మీ మంత్రులు కానీ మీ ఎమ్మెల్యేలు గానీ రైతులకు బాసటగా నిలువలేకపోతున్నారని రేవంత్ దుయ్యబట్టారు. రైతుబంధు పేరుతో రైతుల సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. యూరియా కొరత రాకుండా అదే విధంగారైతులకు సజావుగా పంపిణీ జరిపేందుకు ఐఏఎస్ అధికారుల కు పంపిణీ భాద్యత ఇవ్వాలని ఆయనకోరారు. కెసిఆర్ ఓట్లు సీట్లు రాజకీయాలు మాని రైతల గోస తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

**డెంగ్యూకు ఉచిత వైద్యం అందించండి : ట్విట్టర్‌లో రేవంత్ ట్వీట్:** తెలంగాణలో డెంగ్యూ కేసులు నానాటికి పెరిగి పోతున్నాయనీ డెంగ్యూ బాధితులకు ఉచితంగా వైద్యసేవలు అందించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టిట్టర్‌లో ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి డెంగ్యూ నివారణకు అధికార యంత్రాంగంను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలకు డెంగ్యూ వల్ల వైద్యఖర్చులు భారం పెరుగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డెంగ్యూ చికిత్స కోసం మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వ దవఖానాలో అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు: వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎరువుల కొరత ఎక్కడా లేదని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.50 లక్షల టన్నుల ఎరువులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. సచివాలయంలో శనివారం ఎరువుల కొరతపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని సహకార సంఘాలు, డీలర్ల ద్వారా యూరియా పుష్కలంగా సరఫరా అవుతోందన్నారు. ఎరువులకు కృత్రిమ కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. ఈ వానాకాలం సీజనుకు 9.14 లక్షల టన్నుల యూరియా కేటాయింపు జరిగితే ఇప్పటి వరకూ 7.79 లక్షల టన్నులను సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 9.93 లక్షల టన్నుల యూరియాను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఒక్క శుక్రవారం నాడు రాష్ట్రంలో 15,838 టన్నుల యూరియాను ఖరీదు చయడం జరిగిందని వెల్లడించారు. కేవలం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 4 సహకార సంఘాల్లో కృత్రిమ యూరియా కొరతను సృష్టించి రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేదని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది రుతుపవనాల జాప్య కారణంగా 10 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ప్రత్యేక కార్యదర్శి హన్మంతు, అదనపు డైర్టర్ విజయకుమార్ తదితరులు ఉన్నారు.

## క్యాచ్‌పిట్, మ్యాన్‌హోల్స్ కవర్లు తెరిస్తే కఠిన చర్యలు

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** వర్షాల నేపథ్యంలో జిహెచ్‌ఎంసి పరిధిలోని మ్యాన్‌హోల్, క్యాచ్‌పిట్ కవర్లను తెరిసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్చరించారు. ఇటీవల మ్యాన్‌హోల్స్, క్యాచ్‌పిట్ కవర్లు తెరిచి ఉండటంం ప్రమాద సంఘటనలు జరిగాయని తెలిపారు. నగరంలో వర్షాలు పడి, వరదలు వచ్చినప్పుడు రోడ్డుపై నీరు నిలిచినప్పుడు, మ్యాన్‌హోల్స్ మూతలు తెరిచి ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అనధికార వ్యక్తులు మ్యాన్‌హోల్ మూతలను తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వరద నీటి సమస్యలు ఉంటే జిహెచ్‌ఎంసి హెల్ప్ లైన్ నెంబరు 040 21 11 11 11 నెంబరు ఫోన్ చేయాలన్నారు. జిహెచ్‌ఎంసి సిబ్బంది, మ్యాన్‌హోల్స్, క్యాచ్ పిట్స్ మూతలు ఉంటే తెరిచి దానిని శుభ్రం చేసి మూసివేస్తారన్నారు. ప్రైవేటు వ్యక్తులు తెరిచి వదిలి వేయడం వల్ల మ్యాన్‌హోల్స్‌లో పడి మరణించే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో నగరవాసులు సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ కోరారు. మ్యాన్ హోల్స్‌పై 22వేలకుపైగా సేఫ్టీ గ్రిల్స్ బిగించినట్లు జలమండలి ప్రకటించింది. ప్రస్తుత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలమండలి ఇప్పటికే అన్ని రకాల ముందు జాగ్రత్త తీసుకుంటున్నా మన్నారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్‌తో సీల్స్ చేసి, రెడ్ మ్యార్క్ ఏర్పాటు చేశామన్నారు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, మాన్‌సూన్ సేఫ్టీ టీమ్, సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్, వాహనాలను రంగంలోకి దింపామన్నారు. సెక్షన్‌కు ఒక బృందం ఏర్పాటు చేశామన్నారు.

### తెలంగాణ సిఐడి మరో ఘనత

## జాతీయ స్థాయిలో టాప్ 10 ర్యాంకులు సాధించిన ఫింగర్ ప్రింట్ బ్యూరో

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ సిఐడి విభాగం మరో ఘనతను సొంతం చేసుకుంది. ఈ వి భాగం ఆధ్వర్యంలో పనిచేసే ఫింగర్ ప్రింట్ బ్యూరో కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన అఖిల భారత బోర్డు ఎగ్జాంలో మొదటి పది ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో నంబర్ వన్‌గా నిలిచింది. జాతీయ క్రైం రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రతీయేటా ఈ పరీక్షలు నిర్వహిస్తుంటుంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పో లీసు విభాగాలకు చెందిన ఫింగర్ ప్రింట్ బ్యూరో కు చెందిన అధికారులు ఇందులో పాల్గొని తమ ప్రతిభను చూ పాల్సి వుంటుంది. ఈసారి జరిగిన పరీక్షలో రాష్ట్ర ఫింగర్ ప్రింట్ బ్యూరో నుంచి 24 మంది ఏఎస్‌ఐలు పాల్గొనగా ఇందులో పది మంది మొదటి పది స్థానాల్లో నిలిచి రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టను పెంచారు. ఈ సం దర్భంగా డిజిపి అంజనీ కుమార్ శనివారం నాడు తన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పది మంది ఏఎస్‌ఐలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రదర్శను అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రా ణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయిలో టాప్ 10 ర్యాంకులు సాధించిన ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్‌ఐలతో డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులున్నారు

## ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), సెప్టెంబరు 9ప్రభాతవార్త:** ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోర(టిఎంహెచ్‌డి) వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ డిమాండ్ చేశారు. శనివారం జవహర్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో టిఎంహెచ్‌డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జన్ను కనకరాజ్ మాట్లాడుతూ మాదిగలకు ప్రత్యేకంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించాలని, ప్రైవేట్‌రంగంలో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని, పారిశుద్ధ్య కార్మికులకు పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12శాతం అత్యధిక జనాభా గల మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు, అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రిని కలవాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రంలో దశాబ్దాలుగా విద్య,ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అన్ని కులాలకంటే వెనుకబడి ఉన్న మాదిగజాతి ఐక్యత కోసం ఉద్యమించాలని సమావేశం నిర్ణయించింది. మాదిగల పోరాటాన్ని గుర్తించి మాదిగల వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి, ఈ జాతి అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదిగ ఓట్లతోనే సికింద్రాబాద్, అదిలాబాద్, నిజామాబాద్ ఎంపి స్థానాల్లో గెలిచారని గుర్తు పెట్టుకోవాలన్నారు.ఎస్సీ వర్గీకరణ చేయిస్తామని చెప్పిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రిజర్వేషన్ గురించి మాట్లాడడం లేదని, చేయకపోతే కేంద్రమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు సాధించడం కోసం ఛలో పార్లమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మల్లేష్‌మాదిగ, కందుల సాయినాథ్ మాదిగ, యాకయ్య, లింగయ్య, రేగుంట నర్సయ్య, కె.రవి, శ్యామ్యుల్, జెరిపోతుల శ్రీనివాస్, మాట్ల బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్

# ఒకే రోజు 1603 దరఖాస్తులు

### దరఖాస్తుల సమర్పణకు నేడే తుది గడువు

### దరఖాస్తు చేస్తున్న పలువురు సీనియర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** బిజెపి అసెంబ్లీ ఎన్నికల టిక్కెట్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల టికెట్ల కోసం దరఖాస్తు గడువు సెప్టెంబర్ 10తో లాస్ట్ డేట్ కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. అనుచరులతో నాయకులు తరలివస్తుండటంతో కార్యాలయం కిక్కిరిసి పోయింది. సెప్టెంబర్ 9న(శనివవారం రోజు) 1603 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు మొత్తం 3223 దరఖాస్తులు వచ్చాయి. సెప్టెంబర్ 10(ఆదివారం) ఏకాదశి,పునర్వసు నక్షత్రం ఉండటంతో ఎక్కువ దరఖాస్తులు వస్తాయని తెలుస్తోంది. శనివారం కారణంగా పలువురు ముఖ్యనేతలు దరఖాస్తులు పెట్టలేదని సమాచారం. భువనగిరి నుంచి సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, షాద్‌నగర్ నుంచి మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కుమారుడు మిధున్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. కంటోన్మెంట్ టికెట్ కోసం మాజీ మంత్రి శంకర్‌రావు కుమార్తె సుస్మిత దరఖాస్తు చేసుకున్నారు. నారాయణ్‌ఖేడ్ నుంచి సంగప్ప,పరిగి నుంచి మారుతికిరణ్, నర్సాపూర్ నుంచి గోపి,జనగామ నుంచి ఓయు జేఏసీ నేత సంతోష్ ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. 4వ తేదీన 182 దరఖాస్తులు, 5వ తేదన 178 దరఖాస్తులు, 6వ తేదీన 306 దరఖాస్తులు,7వ తేదీన 333 దరఖాస్తులు, 8వ తేదీన 621 దరఖాస్తులు, 9వ తేదీన 1603 దరఖాస్తులు సమర్పించారు.

# టెట్ పేపర్-1కి 1139 పరీక్షా కేంద్రాలు.. పేపర్-2కి 913

### అందుబాటులో టెట్ హాల్ టికెట్స్


### తప్పలను సరిచేసుకోవడానికి పరీక్షా కేంద్రంలోనే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు సంబంధించిన హాల్ టికెట్స్ అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకో వచ్చని అధికారులు ప్రకటించారు. ఈ నెల 15న టెట్ పరీక్షను నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. పరీక్ష నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. పేపర్-1కి రాష్ట్ర వ్యాప్తంగా 1139 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,69,557 మంది పరీక్షకు హాజరు కానున్నారు. ఇక పేపర్-2కి సంబంధించి 913 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,08,498 మంది పరీక్షకు హాజరు కానున్నట్టు అధికారులు తెలిపారు. పరీక్ష అనంతరం ఈ నెల 27న ఫలితాలను సైతం విడుదల చేస్తామని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. అయితే అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌లో పేరులో స్వల్ప అక్షర దోషాలు, తండ్రిపేరు, తల్లి పేరు, పుట్టిన తేది, కులం, జెండర్ మరియు డిసెబులిటీ వంటి వివరాల్లో తప్పులు ఉంటే వాటిని పరీక్ష హాల్‌లో నామినల్ రోల్ కమ్ ఫోటో ఐడెంటిటీలో సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. హాల్ టికెట్‌లో ఫోటో, సంతకం సరిగా లేకపోతే అభ్యర్థులు ఇటీవల తీయించుకున్న ఫోటోను హాల్‌టికెట్స్‌పై అతికించుకొని గెజిటెడన ఆఫీసర్స్ అటెస్టేషన్ చేయిం చుకొని ఫోటో ఐడీతోసంబంధితజిల్లా డీఈవోను సంప్రదించాలని సూచించారు.

## ఆసియా టోర్నీనుంచి బంగ్లాదేశ్ ఔట్!

### 21 పరుగుల తేడాతో శ్రీలంక జట్టు గెలుపు

**కొలంబో:** ఆసియాకప్ 2023లో బంగ్లాదేశ్ కథ ముగిసింది. సూపర్‌ఫోర్‌లో మరో ఓటమిని నమోదుచేసింది. శ్రీలంకతో జరిగిన పోరులో బంగ్లాదేశ్ 21 పరుగుల తేడాతో ఓడిపోయింది ఫలితంగా టోర్నీనుంచి నిష్క్రమించింది. 258 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 48.1 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌట్ అయింది. హృదోయ్ 97 బంతుల్లో 82 పరుగులు చేసాడు. ఆతడికి ఇతర ప్లేయర్లనుంచి సహకారం అందకపోవడం గమనార్హం. కెప్టెన్ షనక, తీక్షణ, పతిరణలు తలా మూడు వికెట్లు సాధించారు. సూపర్‌ఫోర్‌లో శ్రీలంకకు ఇది తొలివిజయం. సూపర్4లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన బంగ్లాదేశ్ టోర్నీనుంచి నిష్క్రమించింది. తన చివరిమ్యాచ్‌ను భారత్‌తో ఆడాల్సి ఉంది. లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఓపెనర్లు మెహదీ హాసన్ మిరాజ్(28), నైమ్ 21లు శుభారంభంచేసారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 55 పరుగులుజోడించారు. శ్రీలంకపై ఒకదశలో బంగ్లాజట్టు గెలిచేలా కనిపించింది. కెప్టెన్ షనక వీరిద్దరినీ ఔట్‌చేసాడు. ఆ తర్వాతవచ్చిన షకీబుల్ హాసన్‌మూడు, లిట్టన్‌దాస్ 15పరుగులతో నిరాశప రిచారు. అయితే హృదోయ్ ఒంటరిపోరాటంచేసారు. ముష్పకర్ రహీంతో కలిసి ఐదో వికెట్‌కు 72 పరుగులుజోడించాడు. ఇదే సమయంలో శ్రీలంక జట్టులో తీక్షణ, పతిరణలు వికెట్లు తీయడంతో బంగ్లాజట్టు వరుసగా వికెట్లు నష్టపో యింది. హృద్రోయ్ మరో ఎండ్‌లో ఒంటరిపోరాటం చేయడంతో గెలు పుపై ఆశలు పోయాయి. తీక్షణ బౌలింగ్‌లో హృద్రోయ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. చివరిలో హాసన్ మహ్మద్ నసుమ్ అహ్మద్‌లు అడపాదడపా షాట్స్ ఆడినా అది విజయానికి సరిపోలేదు.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 257 పరుగులుచేసింది. సదిర సమర విక్రమ 73 బంతుల్లో 93 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లతో రెచ్చిపోయాడు. కుశాల్‌మెండీస్ 763 బంతుల్లో 50 పరుగులుచేసి అర్థసెంచరీతోమెరిసాడు. నిసంక 60బంతుల్లో 40 పరుగులుచేసి రాణించాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో హాసన్ మహ్మద్‌మూడు వికెట్లుతీసాడు. షోరిపుల్ ఇస్లామ్ రెండువికెట్లు తీసాడు. మంచి ఫామ్‌లో ఉన్న సదిర సమర విక్రమ మరోసారి జట్టుకు ఆపద్భావందవుడిగా నిలిచాడు.అసలంక పదిపరుగులు, షనక 24పరుగులతో కీలక భాగస్వామ్యాలు చేసారు. చివరిలో సమర విక్రమ మరింతగా సిక్సర్లుఫోర్లతో రెచ్చిపోయాడు. దీనితో శ్రీలంక వేగంగా పరుగులు రాబట్టింది.




# బలహీనపడిన అల్పపీడనం

### రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడిందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే బంగాళా ఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం స్థిరంగా ఉంది. వీటి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలియజేసింది. ఇందులో భాగంగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రకటించింది. ఈ నెల 12 వ తేదీ వరకూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీగా వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాష్ట్రంలో ప్రధానంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట్, కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అంతేకాకుండా గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. కాగా ఈసారి ముందస్తుగానే ఈశాన్య రుతుపవనాల రాక మొదలు కావచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య బస్సులు నడుస్తున్నాయి, పుకార్లను నమ్మొద్దు: ఆర్టీసీ

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్ట్ చేసిన క్రమంలో రెండు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆందో ళనలు జరుగుతున్నాయి. అయితే ఈ ఆందోళనల సందర్భంగా ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై రెండు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు స్పందించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. అన్ని సర్వీసులు యథావిధిగా తిప్పుతున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నిత్యం వేలాది బస్సులు తిరుగుతుంటాయని, ఇవన్నీ పూర్తి సర్వీసులుగా పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం బస్సులన్నింటినీ నడుపుతున్నామని, దూర ప్రాంత ప్రయాణీకులు ఎవరూ సోషల్ మీడియాలోని వార్తలు, పుకార్లను పట్టించుకోవద్దని తెలిపారు. హైదరాబాద్, విజయవాడ మధ్య టిఎస్‌ఆర్టీసీ, ఎపిఎస్‌ఆర్టీసీ బస్సు లన్నీ షెడ్యూల్, టైం ప్రకారం నడుస్తున్నాయని, ఏ సర్వీసును నిలిపివేయ లేదని, ప్రయాణీకులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'బలగం'

### తెలంగాణ చిత్ర పరిశ్రమ సంఘాల హర్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** చిన్న సినిమాగా విడుదల అయిన సంచలనం సృష్టించిన బలగం సినిమా మరో అంతర్జాతీయ పురస్కారం పొం దనుంది. సంగీతానికి సంబంధించి ఇచ్చే అవార్డులను చేజికించుకునేందుకు సిద్ధమైంది. తెలంగాణ సంస్కృతి, కుటుంబ బంధాల నేపథ్యంలో తెరకెక్కి మంచి విజయం సాధించిన బలగం చిత్రం ఇంటర్నేషనల్ సౌండ్ అండ్ ఫిల్మ్ మ్యూజిక్ ఫెస్టివల్‌కు చేరింది. ఇక్కడ హాలీవుడ్ సినిమాలతో ఈ చిత్రం పోటీపడుతోంది. బెస్ట్ ఒరిజినల్ స్కోర్ ఫీచర్ కేటగిరీలో ఈ సినిమాకు నామినేషన్ దక్కింది. అవతార్ ది వే ఆఫ్ వాటర్ (బెస్ట్ సౌండ్ ఎడిటింగ్), టాప్‌గన్ మావెరిక్ (బెస్ట్ సౌండ్ ఎడిటింగ్) లాంటి సినిమాలుపోటీపడుతున్న అంతర్జాతీయ ఫెస్టివల్‌కు బలగం చిత్రం నామినేట్ కావడంపై చిత్ర పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో 82 దేశాలనుండి 1,074సినిమాలు పలు విభాగాల్లో పోటీ పడుతున్నాయి. అక్టోబరు 14వ తేదీన క్రొయేషియా దేశంలో జరుగనున్న ఈ అంతర్జాతీయ ఫెస్టివల్ వేడుకల్లో విజేతలను ప్రకటించనున్నారు. ప్రియదర్శి, కావ్యాకల్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి,మురళీధర్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన ఈ బలగం చిత్రాన్ని యెల్దండి వేణు తెరకెక్కించారు. అంతర్జాతీయ పోటీల్లో నామినేట్ కావడం పట్ల చిత్ర నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్‌తో పాటు, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేసిన్ రాష్ట్రఅధ్యక్షులు కర్ణకోట వెంకటేశ్, వైస్ ప్రెసి డెంట్ బోగ చంరదశేఖర్, తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ వద్దేకరుణాకర్‌రెడ్డి,జనరల్ సెక్రటరీ సిహెచ్ మూర్తి హర్షంవ్యక్తం చేశారు.

## విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు దిగుమతి సరికాదు

### బొగ్గు, విద్యుత్ కార్మిక సంఘాలు అభ్యంతరం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** విదేశీ బొగ్గును 4 శాతం చొప్పున దిగుమతి చేసుకోవాలని కేంద్రం అన్ని రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేయడం పట్ల పలు బొగ్గు, విద్యుత్ కార్మిక సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. తగినంత ఇంధనం ఉందని బొగ్గు మంత్రిత్వ శాఖ చెబుతుండగా, దిగుమతి చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ కోరింది. అన్ని దేశీయ బొగ్గు ఆధిరిత (డిసిబి) విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో) 2024 మార్చి 31వ తేదీ వరకూ బహిరంగ బిడ్డింగ్ ద్వారా తప్పనిసరిగా 4 శాతం బొగ్గును దిగుమతి చేసుకోవాలని, దీన్నిస్వదేశీ బొగ్గులో కలపాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తప్పుపట్టాయి. రెండు కేంద్ర శాఖల ఆదేశాలు,ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయని, తప్పుదారి పట్టించే, మోసపూ రితమైనవని ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐసిడబ్ల్యుఎఫ్), ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్‌ఐ), పవర్, బొగ్గు గనుల రంగాల్లోని వివిధ యూనియన్లతో కూడిన ఫెడరేషన్‌లు వ్యతిరేకించాయి. కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రైవేటుకంపెనీలకు అనుకూలంగా ఉన్నాయన్నాయి తెలిపింది. కేంద్ర నిర్ణ యానికి వ్యతిరేకంగా న్యాయపోరాటానికి ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశాయి.

## నాబార్డులో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లోని 150 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు ఒక ప్రకటనలో 21 నుండి 30 సంవత్సరాల వరకూ ఉయస్సు ఉండాలని తెలిపింది. దరఖాస్తు చేసుకునే పోస్టును అనుసరించి 60 శాతం మార్కులో జనరల్ డిగ్రీ, సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఎస్సీ, బీబీఏ, బీఎంఎస్, పీజీ డిప్లొమో, ఎంబీఏ, ఐసీఏఐ, సీఎఫ్ఏ, ఏసీఎంఏ, ఎఫ్‌సీఎంఏ, ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణులై ఉండాలి. అర్హు లైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 23వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని, ప్రిలిమ్స్ అక్టోబరు 16వతేదీన నిర్వహించనున్నట్లు ఆప్రకటనలో నాబార్డు తెలిపింది.

## తెలంగాణ,చత్తీస్‌గఢ్‌లో 8 చోట్ల ఎన్ఐఏ అధికారుల సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** తెలంగాణ,చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. రాష్ట్రంలో వరంగల్ జిల్లాల్లో 5 ప్రాంతాల్లో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 చోట్ల అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ ఒక ప్రాంతంలో సోదాలు చేసిన అధికారులు... కీలక పత్రాలు,డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. జూన్‌లో చెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిని అరెస్ట్ చేసిన స్థానిక పోలీసులు... భారీగా పేలుడు పదార్థాలు,డ్రోన్లు,తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేసుతో సంబంధం ఉన్న మరో 12 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా ఆగస్ట్‌లో మరో కేసు నమోదు చేసిన ఎన్ఐఏ అధికారులు దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తెలంగాణా,చత్తీస్‌గఢ్‌లో కలిపి మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు చేశారు. కీలక పత్రాలు,డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ప్రస్తుతం నిపుణులు విశ్లేషిస్తున్నారు. గతంలో పట్టుబడిన ముగ్గురి ప్రాథమిక విచారణలో పీపుల్స్‌వార్ పేరుతో మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. దేశవాళీ తుపాకలను తయారు చేసి వాటిని మావోయిస్టులకు పంపుతున్నారని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి సిపిఐ మావోయిస్టు పార్టీ యువకులను రిక్రూట్‌మెంట్ చేసినట్లు ఎన్ఐఏ పేర్కొంది. ఈ వామపక్ష తీవ్రవాద సంస్థకు లాజిస్టిక్ మద్దతును అందించడంలో నిందితుడి ప్రమేయాన్ని తెలుసుకునేందుకు స్వాధీనం చేసుకున్న పరికరాలు, పత్రాలు ఉపయోగపడతాయని... వాటిని వివరణాత్మక పరిశీలన జరుగుతోందని ప్రకటించింది. జూన్ నెలలో పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. దేశంలో అంతర్ రాష్ట్ర భద్రతా పరమైన అంశాల దృష్ట్యా ఈ కేసును ఎన్ఐఏకి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కూలికెళ్తూనే కెమిస్ట్రీలో పిహెచ్‌డి..

ఆకలి కష్టపడటాన్ని అలవాటు చేస్తుంది. ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది. లక్ష్యం జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది. ఇందుకు నిలువెత్తు నిదర్శనం ఆమె.. దినసరి కూలీగా ఎండనకా, వాననకా చెమటోడ్చింది. చదువుపై ఉన్న ఆసక్తితో ఆహోరాత్రాలూ శ్రమించింది. ఉన్నతంగా నిలబడాలన్న తపనతో.. రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి సాధించింది. ఇదంతా ఏదో సినిమా కథ కాదు.. సాకే భారతి జీవితం.

అది అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగులగుడ్డం అనే ఓ మారుమూల పల్లె. ఆ ఊరు చివర ఓ చిన్న రేకుల షెడ్డు ముందు పెద్ద ఎత్తున జనాలు. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం. మరింత సంతోసం. ఎందుకా అని ఆరాతీస్తే నిత్యం తమతో పాటు కూలి పనులకొచ్చే భారతి డాక్టర్ అయ్యిందని సంబరపడిపోతున్నారు కొందరు. కోచింగ్‌లూ, అదనపు తరగతులు సాయం లేకుండా రసాయన శాస్త్రాన్ని ఔపోసన ఎలా పట్టిందని ఆశ్చర్యపోతున్నారు మరికొందరు. ఈ భావోద్వేగాలన్నీ శుభాకాంక్షలుగా వెల్లువెత్తిన క్రమంలోనూ ఆ చదువుల తల్లి భారతిలో అదే నిలకడ.

**రెండో సందర్భం:..** అది అనతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం. పిహెచ్‌డి పట్టా అందుకునవడానికి వేదిక మీదకు భర్త, కూతురుతో కలిసి వచ్చింది భారతి. పారగాన్ చెప్పులూ, ఓ సాద చీర కట్టుకొచ్చిన ఆమె ఆహార్యాన్ని చూసి వేదికమీది పెద్దలూ, అతిథుల ముఖాల్లోనూ ఒకటే ఆశ్చర్యం. పేదరికం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని రుజువు చేస్తూ నడిచొస్తున్న ఆ చదువుల సరస్వతిని చూసి అబ్బుర పడిపోయారు. అయినా సరే, ఆమెలో ఇసుమంతైనా గర్వం కనిపించలేదు.

చిన్నప్పటి నుంచీ బాగా చదువుకోవాలనుకునేది భారతి. పదో తరగతి వరకూ శింగనమల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ పామిడి జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. తల్లిదండ్రులకు



భర్త, కుమార్తెతో సాకే భారతి

ముగ్గురాడపిల్లలు. వారిలో ఈమే పెద్దది. వీరందరి బాధ్యతల భారం, కుటుంబ ఆర్థిక స్థితి బాగోలేక మేనమామ శివప్రసాద్‌తో తనికి పెళ్లి చేశారు. భవిషత్తు గురించి ఎన్ని కలలున్నా.. ఆవిషయం భర్తకు చెప్పలేకపోయింది. అతడే ఆమె కోరికను అర్థం చేసుకున్నాడు. పై చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించాడు. భారతి కూడా తమ జీవితాలను బాగు చేసుకోవడానికి ఇదో అవకాశం అనుకుంది. భర్త ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమే. అందుకే కొన్ని రోజులు కాలేజీకి వెళ్లా, మరికొన్ని దినాలు కూలీపనులు చేస్తూనే అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ, పిజి పూర్తి చేసింది. అప్పటికే తనకో కూతురు గాయత్రి. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే చదువూ, పనులూ సమన్వయం చేసుకునేది. రోజూ రాత్రి పద్దుపోయే వరకూ, మళ్లీ కోడి కూయక ముందే లేచి పుస్తకాలతో కుస్తీ పట్టేది. కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి కనీసం 28కిలో మీటర్లు ప్రయాణించాలి. రవాణా, ఖర్చులు భరించలేని పరిస్థితి. అందుకే. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె వరకూ నడిచి వెళ్లి అక్కడ బస్సెక్కేది. ఇన్ని కష్టాల మధ్యా భారతి డిగ్రీ, పిజి మంచి మార్కులతో పూర్తి చేసింది. అది చూసి భర్త, టీచర్లూ పిహెచ్‌డి దిశగా ఆలోచించమన్నారు. ప్రయత్నిస్తే ప్రొఫెసర్ డా. ఎంసిఎస్ దగ్గర బైనరీ మిక్చర్స్ అంశంపై పరిశోధనకు అవకాశం లభించింది. ఇందుకోసం వచ్చే ఉపకార వేతనం భారతికి కొంత సాయపడింది. అయినా తను కూలి పనులు మానలేదు. డాక్టరేట్ చేస్తే వర్సిటీ స్థాయిలో ఉద్యోగం అందుకోవచ్చు. అది మా జీవితాల్ని బాగు చేస్తుంది. నేను నేర్చుకున్న జ్ఞానాన్ని మరెంతో మందికి పంచొచ్చు. నేను సాధిస్తే అది మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుంది. ఇవన్నీ నన్ను నడిపించాయనే భారతి జీవిత పయనం స్ఫూర్తిదాయకం కదూ ! ❑



# మర్దనతో మరిన్ని లాభాలు..

**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!**

ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.**

**మాడుకు మర్దన** చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.


**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

## లి చిట్కా



నిమ్మ పండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండా లంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# సులువుగా మెరిసిపోండి !



**పండగలు, వ్రతాలేవైనా మనకు మాత్రం పనులు ఉదయాన్నే మొదలవుతాయి. శ్రావణ మాసమంటే మనమూ లక్ష్మీదేవిలా పట్టుచీరలతో సిద్ధమవుతాం. అలసిన ముఖంతో ఏం అందంగా కనిపిస్తాం? ఈ సహజ చిట్కాలు పాటించండి. పేరంటం వేళకి కళకళలాడిపోవచ్చు.**

- టేబుల్ స్పూను కొబ్బరి నూనెకు పావు చెంచా చక్కెర కలిపి ముఖానికి పట్టించండి. కొద్దిసేపు మృదువుగా రుద్ది అయిదు నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి ముఖం మెరుస్తుంది.
- ముఖం కళ తప్పిందా? పచ్చి పాలల్లో దూదిని ముంచి ముఖాన్ని తుడవండి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే సరి. చర్మరంధ్రాల్లో పేరుకున్న మురికి పోవడమే కాదు. కావాల్సిన తేమ అంది. ముఖం నిగనిగలాడుతుంది.
- ముఖాన్ని శుభ్రం చేసుకొని, కాస్త తడిగా ఉన్నప్పుడే తేనెను పట్టించాలి. ఆపై కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దితే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు అలసిన చర్మాన్ని పునరుత్తేజం చేస్తుంది. బాగా పండిన బొప్పాయి ముక్కను కాస్త చిదిమి. దానిపై అరస్పూను తేనె వేసి ముఖమంతా రుద్దిలి. అయిదు నిమిషాలయ్యాక కడిగిన మెరిసే చర్మం మీ సొంతమవుతుంది.
- మేకప్‌తో ఎంత మాయ చేసినా అలసిన కళ్ల అందాన్ని తగ్గించేస్తాయి కదూ! మెత్తటి వస్త్రంలో ఐసు ముక్కను ఉంచి, కళ్లపై మృదువుగా అద్దాలి. చల్లని నీటిలో ముంచిన దూదిని కళ్లపై అయిదు నిమిషాలపాటు ఉంచినా మంచిదే ఆపై దోసిలిలో కొన్ని నీళ్లను పట్టి కళ్లను కొన్ని సెకన్లపాటు తెరచి ఉంచాలి. నిద్రలేమి కారణంగా కళ్లపై పడే ఒత్తిడి తగ్గుతుంది. కళ్ల ఉబ్బడం వంటివీ తగ్గి తిరిగి ఆరోగ్యంగా కనిపిస్తాయి.

❑

# అప్పటికప్పుడు చేసుకునే పచ్చళ్లు

అప్పటికప్పుడు చేసుకునే ఇతర తాత్కాలిక పచ్చళ్ల తయారి తెలుసుకుందాం. అవి కూడా ఎప్పుడూ చేసుకునే టొమాటోలూ.. నిమ్మకాయలతో అనుకునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్, బీట్‌రూట్ వటి వాటతో చేసి చూద్దాం.

## బీట్ రూట్ తో..



**కావల్సినవి:** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం-అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్న ముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు బాణలలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పొయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.

## క్యాబేజీతో..



**కావాల్సినవి :** క్యాబేజీ-చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి-మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవ పిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ పూరిన తర్వాత ఇందులో కలపాలి. దీనిపై ఆవాలూ, ఎండుమిర్చితో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీబాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన వారు పల్లీలు కూడా వేసుకోవచ్చు.

## దొండకాయతో..



**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు-రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం-నాలుగు చెంచాలు, పసుపు-పావుచెంచా, ఆవాలు-అరచెంచా, ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావుచెంచా.

**తయారీ :** దొండకాయల్ని చిన్నముక్కలుగా తరిగి పసుపూ, నిమ్మరసం పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండి, మెంతుపిండి ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్లు ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.

## కూరగాయలతో..



**కావల్సినవి :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒకోకటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్ద చెంచా, ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి మూడు-నిమ్మకాయ - ఒకట ఆవాలు -చెంచా.

**తయారీ :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పు మరోసారి కలపాలి తరవాత నిలువుగా తరిగిన పచ్చిమర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ ఎండుమిర్చి వెలుల్లి ముక్కలు వేయించి. ఈ కూరముక్కలకు చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరం లేదు.

## క్యాలీఫ్లవర్‌తో...



**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం- రెండు చెంచాలు, నువ్వుల నూనె- అరగ్లాసు, మెంతిపిండి-చెంచా, ఇంగువ, పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో క్యాలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాట్టి.. అదనంగా తాలింపు వేయాల్సి అవసరం లేదు. ❑

# యేసు సర్వాధికారి

'నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను' (23:6). ఇది దావీదు మహారాజు అనుభవం. నిజమే మనం జీవిస్తున్నాం అంటే అది దేవుడి కృపాక్షేమంతోనే. మన గొంతులో ఊపిరి ఉందంటే అనుదినం, అనుక్షణం దేవాదిదేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాడు. 'ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. యెహోవాయే నిన్ను కాపాడువాడు' (కీర్తన 121:4). 'నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు' (కీర్తన 91:10). ఇలా మనల్ని కాపాడేందుకు దేవుడు అనేక వాగ్దానాలను బైబిల్‌లో పొందుపరిచాడు. దేవుడి వాక్యం చదివి, దాన్ని విశ్వసించడమే కాదు, ఆయన ప్రేమను నిత్యం అనుభవించే అనుభూతి కలిగి ఉండడమే గొప్ప ధన్యత. దేవుడు సృష్టికర్త, ఆయన గొప్పదేవుడు, ఆయన సర్వాంతరామి, సర్వశక్తిమంతుడు, సార్వభౌమాధికారం గలవాడు, అద్వితీయసత్తదేవుడు, సమస్త సృష్టి ఆయన ఆజ్ఞానుసారంగా నడుచుకుంటాయి. ఆయన గొప్ప దేవుడని అనుకోవడం కాదు, ఏదో మాటలతో చెప్పడం కాదు. ఆయన అసలు మనకు ఏమై ఉన్నాడు. మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఆయన గొప్ప దేవాదిదేవుడు. 'రక్షకుడు'. నిజంగా యేసుక్రీస్తు మనకు రక్షకుడేనా? ఆయన రక్షణను రుచిచూడాలి. విశ్వాసంతో 'మారుమనసు' లేదా 'నూతన జీవితం' కలిగి ఉండాలి. అప్పుడే యేసుక్రీస్తు ఎంత గొప్ప కాపరో అర్థం చేసుకోగలం. మనల్ని ఎంతగా కనిపెట్టుకుని, కాపాడుతున్నాడో గ్రహించగలం. అందుకే దావీదు 'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి' (కీర్తన 34:8) చెప్పాడు. గుడ్డిగా తనను విశ్వసించమని దేవుడు చెప్పడు. తన ప్రేమను, ఆశ్చర్యకార్యాలను అనుభవపూర్వకంగా తెలుసుకుని, తనవైపు తిరగమని చెబుతున్నాడు. దేవుడిని విశ్వసించిన తర్వాత లోకంతో రాజీపడి జీవించడం కాదుకానీ, ప్రత్యేకమైన జీవనవిధానాన్ని మనం కలిగి ఉండాలి. దేవుడి మందిరంపై ఆసక్తి కలిగి ఉండాలి, ఆయన సేవ పట్ల భారం ఉండాలి. మనకోసం ప్రాణం పెట్టిన దేవుడికి మనం ఏది చేసినా అది తక్కువే. ఏది చేసినా అది గొప్ప ధన్యతగా భావించాలి. అప్పుడే మనం అన్నివిషయాల్లోనూ దేవుడిని మహిమపరచగలం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# మనసు తేలికపరచుకోండి !

పంచుకోండి.. ఆలోచనైనా, బాధైనా మనలో చాలా మందికి లోపలే దాచుకోవడం అలవాటు. చెబితే ఏమనుకుంటారో, హేళన చేస్తారేమోననే భయం. కానీ మాట్లాడండి. చిన్నచూపు చూస్తారనిపిస్తే జనరల్ అంశంగా అయినా చర్చించండి.

**పెయింటింగ్ ..** అయ్యో నాకు రాదే! అనుకోకండి. పోటీలకేం వెళ్లడం లేదు. సరదాకి ప్రయత్నిస్తున్నారంతే తోచిందల్లా గీయండి ఇది మనసును అనవసర విషయాలవైపు వెళ్లకుండా ఆపుతుంది. మనసునూ ప్రశాంతంగా ఉంచడం మీరే గమనిస్తారు.

**ధ్యానం, సంగీతం..** వీటి గొప్పదనం ప్రయత్నిస్తేనే తెలుస్తుంది. తరచూ చేస్తోంటే మనసు తేలికవుతుంది. నచ్చిన సంగీతం వినొచ్చు. శాస్త్రీ యమే కావాల్సిన పని లేదు. అయితే విషాద గీతా లను మాత్రం వినొద్దు. హుషారైన, మనసును తేలికపరిచే సాహిత్యాలను ఎంచుకోవచ్చు. కాలూ కదిపితే ఇంకా మంచిది.

**స్వీయ శ్రద్ధ...** అందంగా కనిపించడమూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉద్దేశం మేకప్ వేసుకోమని కాదు. స్కిన్ కేర్, డ్రెసింగ్ మీద దృష్టి పెట్టండి చిన్న చిన్న వ్యాయామాలు చేయండి. నడక, చిన్నచిన్న స్ట్రెచెస్ సరిపోతాయి.

**గార్డెనింగ్.. మానసికమే కాదు..** శారీరక సమస్యలకూ ఇది మంచి పరిష్కారం. తేలిగ్గా పెంచగలిగే మొక్కల్ని తెచ్చిపెట్టుకోండి. వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి. తేడా మీకే తెలుస్తుంది. ❑

# సూపర్‌ఫోర్‌కోసం పాక్ ఇండియా రెడీ



## నేడు కొలంబోలో భారత్,పాక్‌జట్ల మధ్య మ్యాచ్

**కొలంబో:** పాకిస్థాన్‌తో మరోసారి తలపడేందుకు భారత జట్టు రెడీ అవుతోంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలోజరిగే సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఈరెండుదేశాలు పోటాపోటీగా తలపడనున్నాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లోచేసినట్లే పక్కాప్లాన్‌తో కోహ్లీని బుట్టలోవేసుకోవాలనిపాక్ టీమ్‌ప్లాన్‌చేస్తోంది. గొప్ప బ్యాటర్ అయినా కొత్త బంతిని ఎదుర్కొనడంలో తడబడతాడని కోహ్లీకూడా అంతేనని సాధ్యమైనంతగా క్రీజులోకి తీసుకురావాలని పాక్‌ప్లాన్‌చేస్తోంది. పవర్‌ప్లేలోనే ఆతడు ఔట్ అయ్యాడు. బంతి కొంచెం పాతది అయినా కూడా క్రీజులో కోహ్లీ నిదానంగా ఆడి రాణిస్తాడు. పేసర్లతోపాటు లెగ్‌స్పిన్నర్లను ఎదుర్కొనడంలో కోహ్లీ దిట్ట. ముఖ్యంగా వన్డేల్లోకుడిచేతి వాటం లెగ్‌బ్రేక్, ఎడమచేతివాటం చైనామన్ బౌలర్లపై కోహ్లీ మంచి స్ట్రైకింగ్ ఉంది. కోహ్లీని ఇబ్బంది పెట్టాలని భావిస్తే పాక్‌జట్టు షాదాబ్‌ఖాన్‌ను దూరంగా ఉంచాల్సిందేనని చెపుతున్నారు. మొదటి మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించడంతో డెక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఓవర్లను కుదించి మొదటిపోరు నిర్వహించారు. ఆ మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఇపుడు రెండో మ్యాచ్‌లో ఎలాగైనా భారత్‌ను ఓడించాలన్న కసితో పాక్‌జట్టు ఉంది. ఇందు కోసమే తమ ప్రాక్టీస్‌ను కూడా మరింత పదునుపెడు తున్నారు. షాహీన్ అఫ్రిదితోపాటు మరికొందరుపేసర్లను రంగంలోకి దించుతున్నారు. లీగ్‌దశలో ఇరుజట్లమధ్యజరిగిన మ్యాచ్‌వర్షం కారణంగా రద్దుకావడంతో ఈసారి మ్యాచ్‌కు సైతం వర్షం ఆటంకం కలిగిస్తే రిజర్వుడేను ప్రకటించారు. మరుసటిరోజు ఆమ్యాచ్‌ను ఎక్కడ వదిలేసారో ఆ ఓవర్, ఆ పరుగుల సంఖ్యనుంచే మ్యాచ్‌నుప్రారంభించేందుకు ఇసాయి క్రికెట్‌కౌన్సిల్ నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో ఇపుడు సూపర్‌ఫోర్ మ్యాచ్‌పై భారత్‌పాక్ క్రికెట్‌ఫ్యాన్స్‌లో అత్యంత ఉత్కంఠ నెలకొంది.



## రెండుజట్లకోసం రిజర్వుడే అవమానం

### మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లోభాగంగా ఈనెల 10వ తేదీ కొలంబో వేదికగా జరిగే భారత్ పాక్ మధ్య సూపర్‌ఫోర్‌మ్యాచ్‌కు రిజర్వుడే ఉన్నట్లు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. పదవ తేదీ మ్యాచ్ ఆడుతుండగా వర్షం అంత రాయం కలిగించి ఆటను నిలిపివేస్తే ఎన్ని ఓవర్లవద్దమ్యాచ్ ఆగిపోయిందో ఆమరు సటిరోజు అక్కడినుంచే మ్యాచ్ తిరిగి ప్రారంభం అవుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ స్పష్టంచేసింది. అయితే సూపర్‌ఫోర్‌లో మరే మ్యాచ్‌కు రిజర్వుడే లేదని స్పష్టంచేసింది.

ఈ నిర్ణయంపై భారత మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్‌ప్రసాద్ విమర్శించాడు.

నిర్వాహకులు కేవలం రెండుజట్లకోసం ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఇతర జట్లను అవమానించారన్నాడు. ఇలా చేయడం అనైతికం సిగ్గుచేటు అని ఇలాంది దురుద్దేశ్యకరమైన ప్రణాళికలు విజయవంతం కావని వెంకటేశ్‌ప్రసాద్ ట్వీట్‌చేసాడు.

భారత్ పాక్ మ్యాచ్‌కు రిజర్వుడే కేటాయించడంపై శ్రీలంక బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డులు కూడా సంప్రదించాయి. తమతో సంప్రదింపులు జరిపి మేం అంగీకరించిన తర్వాతమాత్రమే ఎసిసి ఈనిర్ణయం తీసుకున్నదని తెలిపాయి.



## నెట్‌బౌలర్లుకావాలని నెదర్లాండ్స్ జట్టు ఆహ్వానం

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో భారత బౌలర్లకు భారీ డిమాండ్ వచ్చింది. భారత్‌లోజరిగే ఈమెగా టోర్నీకి సాధనకోసం భారత బౌలర్లకోసం పలు జట్లు ఆసక్తిచూపిస్తున్నాయి. మెగాటోర్నీల సాధనకోసం ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి మేటిజట్లు ఆయా దేశాలకు చెందిన బౌలర్లను నెట్‌ప్రాక్టీస్‌కోసం ఉపయోగించుకోవడం ట్రెండ్‌గా మారింది. ఈక్రమంలోనే నెదర్లాండ్స్‌జట్టు ఏకంగా నెట్‌ప్రాక్టీస్‌కోసం భారత బౌలర్లు కావాలని ప్రకటననే ఇచ్చింది. నెదర్లాండ్స్‌జట్టు ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. సన్నాహకాలు మరింత మెరుగ్గా ఉండేందుకు భారత నెట్‌బౌలర్లతోనే ప్రాక్టీస్‌చేయాలన్న నిర్ణయానికివచ్చింది. 18 ఏళ్లు నిండినా భారత పౌరులు మంచి అనుభవం ఉన్నవారు కావాలని దరఖాస్తుతోపాటు ఒక ఓవర్ బౌలింగ్‌చేసిన విడియో అప్‌లోడ్‌చేయాలనిసూచించింది. అవి ఒరిజినల్ విడియోల ఉండాలని, కట్‌చేసి ఎడిట్‌చేసిన విడియోలను గుర్తించమని చెప్పింది. ఈనెల 17నాటికి విడియోలు పంపించాలన్నారు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగల పేసర్ల 80 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరే స్పిన్నర్లకున రపాధాన్యం ఉంటుందని నెదర్లాండ్స్ క్రికెట్‌బోర్డు ట్వీట్‌చేసింది. కర్ణాటకలోని ఆలూరులో ఈనెల 20నుంచి 2ఇవరకూ నెదర్లాండ్స్ జట్టు ఐదురోజుల శిక్షణ శిబిరం నిర్వహిస్తోంది. నెదార్లండ్స్ దేశవాళీ ఆడే క్రికెట్లు తక్కువ కావడంతో నెట్‌బౌలర్లను తెచ్చుకోలేదు.

## వన్డే సెంచరీల్లో వార్నర్ రికార్డు



**బ్లోంఫోంటెయిన్(ఆఫ్రికా):** ఆస్ట్రేలియాస్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌తన బ్యాట్‌ను మరోసారిఝుళిపించాడు. బోమ్‌ఫోంటెయిన్ వేదికగా దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో వార్నర్ అద్భుత సెంచరీచేసాడు. ఈమ్యాచ్‌లో ఓవరాల్‌గా 93 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 106 పరుగులుచేసాడు. వార్నర్‌కు ఇది 20వ వన్డేసెంచరీ. ఓవరాల్‌గా వార్నర్‌కు ఇది 46వ అంతర్జాతీయ సెంచరీకావడం విశేషం. ఈమ్యాచ్‌లో సెంచరీచేసిన వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోఓపెనర్‌గా అత్యధికసెంచరీలుచేసిన ఆటగాడిగా వార్నర్ రికార్డులకెక్కాడు. ఇప్పటివరకూ ఓపెనర్‌గా 46 సెంచరీలు వార్నర్ నమోదుచేసాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ 45 రికార్డును వార్నర్ బ్రేక్‌చేసాడు. ఓపెనర్‌గా ఆరువేల పరుగుల మైలురాయిని వార్నర్ అందుకున్నాడు. అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్ అందుకున్న నాలుగో ఓపెనర్‌గా వార్నర్ నిలిచాడు. వార్నర్ 140 ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు.

## సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం అసాధ్యమే

### పాక్‌మాజీ పేసర్ షోయబ్ అక్తర్



**కరాచి:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టోర్నీ టైటిల్‌ఫేవరేట్లలో పాకిస్థాన్‌కూడా ఒకటని పాక్ మాజీ పేసర్ షోయబ్‌అక్తర్ అనానడు. అయితే పాక్‌జట్టులో స్పిన్ విభాగం బలహీనంగా ఉందని, స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నాడు. టీమిండియాను భారత్‌లో ఓడించడం అసాధ్యమన్నాడు. పాకిస్థాన్ స్పిన్‌విభాగం బలహీనంగా ఉంది. షాదాబ్‌ఖాన్ మంచి బౌలరే కాని, జట్టులోస్పిన్ బౌలింగ్‌చేసే ఆల్‌రౌండర్‌లేదు. రానున్న వన్డే ప్రపంచకప్‌లో టైటిల్‌ఫేవరేట్లలో పాక్ ఒకటి. ఆసియాకప్‌లోకూడా పాకిస్థాన్ ఫేవరేటే. నిజాయితీగా చెప్పాలంటే భారత్‌ను భారత్‌లో ఓడించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలని, అలాగే భారత్‌లో పాకిస్థాన్‌ను ఓడించడంకూడా దాదాపు అంతేనని ఎందుకంటే రెండుజట్లలో మంచి పేస్ బౌలర్లు ఉన్నారు. టీమిండియా స్పిన్ విభాగంకూడా బలంగా ఉంది. రెండుజట్లు ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని అన్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ గతంలో బలహీనంగా ఉండేదని, ఇపుడు జట్టు బలమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉందని వారిని ఔట్‌చేయడం తేలిక కాదనిషోయబ్ ఒక క్రీడా ఛానల్‌తోమాట్లాడుతూ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు వచ్చేనెల 14వ తేదీ తలపడుతున్నాయి.

## సంజూశాంసన్‌ను అవమానించిన బిసిసిఐ

### ఆసియాకప్‌నుంచి గెంటేసిందని ఫ్యాన్స్ ఫైర్



**న్యూఢిల్లీ:** సీనియర్‌క్రికెటర్ సంజూశాంసన్‌ను బిసిసిఐ ఘోరంగా అవమానించిందన్న విమర్శలు వెల్లువెతాయి. ఆసియాకప్‌లో సంజూసామ్సన్ బ్యాకప్ ప్లేయర్‌గా వచ్చాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌నెస్ సాధించి జ.ట్టుతో చేరడంతో సంజూను బిసిసిఐ ఇంటికి పంపింది. సంజూశాంసన్‌ను ఇలా ఉన్న పళంగా ఇంటికి పంపించడంపై ఆతడి ఫాన్స్ ఆగ్రహంతో ఉన్నారు. బిసిసిఐపై ఘాటు విమర్శలుచేస్తున్నారు. కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్‌లకంటే కూడా సంజూ ఎంతో బెటర్ అనిఅయినా ఆతడి కెరీర్‌తో ఆడుకుంటున్నారంటూ నెట్టింట పోస్టులు వెల్లువెత్తించారు. 13 వన్డేల్లో 390 పరుగులుచేసాడు. సగటు 55.71గా ఉంది. మూడు అర్ధసెంచరీలున్నాయి. అదే సమయంలో సూర్యకుమార్‌యాదవ్ 26 వన్డేల్లో 511పరుగులుచేసాడు. సగటు కేవలం 24.33గా ఉంది. అయినా కూడా ఆసియాకప్‌తోపాటు వన్డేప్రపంచకప్‌కు ఎంపికచేసారు. ఎలాంటి ఫామ్‌చూపించని కెఎల్‌రాహుల్‌ను ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లకు ఎంపికచేసారు. ప్రస్తుతం రాహుల్‌ఫిట్‌నెస్ సమస్యలతోకూడా ఇబ్బందిపడుతున్నాడు. అయినా రాహుల్‌ను సూర్యకుమార్‌లను ప్రపంచకప్‌కు ఎంపికచేసిన బిసిసిఐ సంజూశాంసన్‌ను మాత్రం ఉన్నట్లుండి ఇండియాకు పంపించిందని ఆగ్రహావేశాలువ్యక్తంచేస్తున్నారు.

## భయపెడుతున్న ద్రవ్యోల్బణం..!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో పెరుగుతోన్న ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది. ఆగస్టులో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుకున్నదాని కంటే ఎక్కువగానే ఉంది. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం మధ్య ఉంచాలని టార్గెట్ పెట్టుకుంది. సెప్టెంబరు 4-7తేదీల్లో 45 మంది ఆర్థికవేత్తల రాయిటర్స్ పోల్ అంచనా ప్రకారం వినియోగదారుల ధరల సూచిక ఆగస్టులో 7.00శాతం పెరిగింది. ఇది జులైలో 7.44 శాతంగా ఉంది. అంచనాలు 6.50 శాతం నుంచి 7.65శాతం మధ్య ఉన్నాయి. దాదాపు మూడింట రెండువంతుల ప్రతివాదులు ద్రవ్యోల్బణం 7.00శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉండవచ్చని అంచనా వేశారు. భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం లేదా సిపిఐ జులైలో 15 నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. ఆగస్టు నెల ద్రవ్యోల్బణం గణాంకాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేయనుంది. ప్రభుత్వ రాయితీల తర్వాత కూరగాయల ధరలు తగ్గడం, కొన్ని తృణధాన్యాల ఎగుమతులపై నిషేధం కారణంగా మొత్తం






ద్రవ్యోల్బణం బుట్టలో దాదాపు సగం ఆహార ధరలు ఉన్నందున ప్రధాన ద్రవ్యోల్బణాన్ని తగ్గించే అవకాశం ఉంది. అయితే పెరుగుతున్న ఇంధన ధరలు క్షీణతను పరిమితం చేసే అవకాశం ఉంది. రాయిటర్స్ సర్వే కూడా టోకు ధరల ద్రవ్యోల్బణం, నిర్మాత ధరలలో మార్పు, గత నెలలో 1.36శాతం క్షీణత తర్వాత ఆగస్టులో సంవత్సరానికి 0.60శాతం ఉండవచ్చు. దేశీయ ద్రవ్యోల్బణం కనీసం అక్టోబరు వరకు ఆర్‌బిఐ యొక్క లక్ష్య శ్రేణి ఎగువ పరిమితి కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ, 2025 నాటికి సెంట్రల్ బ్యాంకు 4శాతం మధ్యకాలిక లక్ష్యం కంటే ఇది ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు.

## యేడాదిలోనే మళ్లీ రూ.85వేలకు వెండి

**ముంబై, సెప్టెంబరు 9:** ఇటీవలి కాలంలో వెండి ధరలు ఎలా పతనం అయ్యాయో చూసే ఉంటారు. బంగారం ధరలకు మించి వెండి పడిపోయింది. సెప్టెంబరు నెలలో అసలు వెండి రేటు పెరిగిందే లేదు. వారం రోజుల్లో భారీగా పడిపోయింది. దీంతో ఒక్కసారిగా జీవన కాల గరిష్టాల నుంచి అందుబాటు ధరల్లోకి వచ్చింది. హైదరాబాద్ మార్కెట్లో చూస్తే వారం వ్యవధిలో 5 రోజులు పడిపోయి మరో రెండు రోజులు స్థిరంగా ఉంది. ఈ క్రమంలో కిలోపై ఏకంగా రూ.3200 దిగొచ్చింది. ఇక ఢిల్లీ మార్కెట్లో చూస్తే ఇంకా ఎక్కువగా తగ్గింది. 7 రోజుల వ్యవధిలో 6 రోజులు నేలచూపులు చూడగా, ఒక్కరోజు స్థిరంగా ఉంది. ఇక్కడ ఈ మధ్యకాలంలో కేజి సిల్వర్ ఏకంగా రూ.3600 పడిపోవడం గమనించొచ్చు. ఆగస్టు 31న కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.80,700 వద్ద ఉండగా, ఇప్పుడు రూ.77,500కు చేరింది. ఇక జీవనకాల గరిష్ట విలువ ఈ యేడాది మేలో రూ.83,700 వద్ద నమోదైంది. అక్కడి నుంచి భారీగా పడిపోవడం మనం చూడొచ్చు. అక్కడి నుంచి చూస్తే దాదాపు 4 నెలల వ్యవధిలో ఏకంగా రూ.6వేల వరకు తగ్గింది. అయితే ఇంతలా పడిపోయిన వెండి ధర రానున్న కాలంలో మళ్లీ భారీ స్థాయిలో పెరుగుతుందని తెలుస్తోంది. ఈ మేరకు ఒక నివేదిక అంచనా వేసింది. రానున్న 12 నెలల్లో సిల్వర్ రేటు ఏకంగా కిలోకు రూ.85వేల మార్కును చేరుతుందని తెలిపింది. 2023లో ఇండస్ట్రియల్ డిమాండ్ పెరుగుతుందన్న అంచనాల మధ్య సిల్వర్ ధరలు డీసెంట్ ర్యాలీ కనబరిచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే జరిగితే సామాన్యులకు వెండి కొనాలన్నా గగనమే అవుతుంది. ఈ యేడాది ఇప్పటికే తొలి 4 నెలల్లో వెండి ధరలు 11శాతం పెరిగాయి. రానున్న కొన్ని త్రైమాసికాల్లో వెండి ధరలు మరో 15శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరో సంవత్సరం వ్యవధిలో కేజి సిల్వర్ ధర రూ.85వేలకు చేరుతుందని వెల్లడించింది. ప్రస్తుతం రూ.70,500ల వరకు పడిపోవచ్చని, తర్వాత మాత్రం వరుసగా పెరిగి రూ.85వేలకు చేరే అంచనాలున్నాయని వివరించింది.



## సౌండ్ బాక్స్‌తో పేటిఎం కార్డు చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 9:** మనదేశంలో యుపిఐ ఆధారిత పేమెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వినియోగదారులు తమ ఫోన్ నుంచి క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా లావాదేవీలు చేసేస్తున్నారు. కరోనా తర్వాత పరిణామాల్లో ఈ వ్యవస్థ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అందులో పేటిఎం ప్రధాన పాత్ర పోషించింది. డిజిటల్ ఇండియా నినాదానికి ఆర్థిక లావాదేవీల పరంగా పేటిఎం తన వంతు పాత్రను సమర్థంగా పోషించింది. దీంతో మన చేతుల్లో చిల్లిగవ్వ లేకపోయినా, కేవలం ఫోన్ ఉండి, దానిలో ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం వంటి యాప్ ఉంటే చాలా ఎంచక్కా ఏది కావాలంటే అది కొనుగోలు చేసుకోవచ్చు. అయితే ఇప్పటి వరకూ ఈ తరహా లావాదేవీలు చేయాలంటే కేవలం పలు యాప్‌లద్వారా మాత్రమే సాధ్యమైంది. మీ బ్యాంకు అకౌంట్‌ను పేటిఎం వంటి వాటితో అనుసంధానించి, ఖాతాలోని నగదును వాడుకోవచ్చు. అయితే ఇకపై మన కార్డు ఆధారిత పేమెంట్లు కూడా చేసే విధంగా పేటిఎం సరికొత్త విధానాన్ని ఆవిష్కరించింది. ఇందుకోసం పేటిఎం కార్డు సౌండ్ బాక్స్‌ను లాంచ్ చేసింది. ఇప్పుడు ఎంచక్కా ఎటిఎం కార్డుతోనే మీరు లావాదేవీ పూర్తి చేయొచ్చు. దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం..పేటిఎం తీసుకొచ్చిన ఈ కార్డు సౌండ్ బాక్స్ ద్వారా మీరు అన్ని ఎటిఎం కార్డులు అంటే వీసా, మాస్టర్‌కార్డ్, రూపేకార్డులతో లావాదేవీలు చేయొచ్చు. క్యూఆర్ కోడ్ ఆధారిత మొబైల్ చెల్లింపులకు అదనంగా ఈ ఫీచర్ వినియోగదారులు తమ కార్డును ఉపయోగించి పేమెంట్ పూర్తి చేయొచ్చు. ఇది యూజర్లతో పాటు వ్యాపారులకు కూడా ప్రయోజనకంగా ఉంటుంది. పేటిఎం సౌండ్ బాక్స్ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. వ్యాపారుల వద్ద మనం చేసిన లావాదేవి వివరాలు వాయిస్ నోటిఫికేషన్ రూపంలో అక్కడ వినిపిస్తుంది. మీరు చేసిన చెల్లింపు విజయవంతం అయితే పేటిఎం పేమెంట్ ఆఫ్ రూపీస్ 100 అంటూ వినిపించే వాయిస్ ఉంటుంది. దీంతో ఫోన్ ఓపెన్ చేసి నగదు చెల్లింపు జరిగిందా లేదా అని తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇది సమయాన్ని ఆదా చేస్తుంది. వ్యాపారులకు చాలా ప్రయోజనకంగా ఉంటుంది. 2019లోనే పేటిఎం ఈ సౌండ్ బాక్స్‌ను తీసుకొచ్చింది. మన దేశంలో మొట్టమొదటిగా ఇలా ఆడియో నోటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది పేటిఎం సంస్థ.





## మహిళలకు రూ.3 లక్షలు వడ్డీలేని రుణం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** తమ కాళ్ల మీద తాము నిలబడాలని, మంచి వ్యాపార ఆలోచనలు ఉన్న మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే చాలా మంది ఆర్థిక సహకారం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి మహిళలు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన నిరుద్యోగి పథకం గురించి తెలుసు కోవాల్సిందే.

దీనిని తొలుత కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తర్వాత దేశవ్యాప్తంగా దీనిని కేంద్ర ప్రభుత్వం ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద అందుబాటులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద నిర్దేశించిన 88 రకాల వ్యాపారాల్లో దేనికోసమైనా మహిళలు రుణాన్ని పొందేందుకు వీలు ఉంటుంది. వితంతువులు, అంగవైకల్యం కలిగిన మహిళలకు మాత్రం ఎలాంటి రుణ పరిమితిని విధించలేదు. వారు ఈ పథకం కింద ఎలాంటి వడ్డీలేకుండా మహిళలకు రూ.3 లక్షల వరకు లోన్ పొందేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే మిగిలిన వర్గాలకుచెందిన మహిళలకు మాత్రం 10-12 శాతం వడ్డీకి రుణాలను అందిస్తోంది. బ్యాంకులను బట్టి వడ్డీరేట్లలో మార్పులు ఉంటుండగా, వారి కుటుంబవార్షిక ఆదాయం ప్రకారం రుణ మొత్తంలో గరిష్టంగా 30శాతం వరకు సబ్సిడీని పొందుతారు. ఈ స్కీమ్ కింద సదరువ్యాపారంలో రాణించడానికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 48వేల మందికిపైగా మహిళలు స్కీమ్ కింద రుణాలను పొంది లబ్ధిని పొందారు. 18-55 యేళ్ల మధ్య మహిళలు ఈ రుణాన్ని పొందటానికి అర్హులు. వీరి కుటుంబ ఆదాయం యేడాదికి లక్షన్నర రూపాయలకు మించకూడదు. దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డు, ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్, కుల నివాస ధృవీకరణ పత్రాలు అవసరం ఉంటుంది.





## వాణిజ్యం


### కొరియర్ ద్వారా విదేశాలకు ఆభరణాల ఎగుమతి

**ముంబై, సెప్టెంబరు 9:** అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేసే చొరవలో భాగంగా దేశీయ జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) మొట్టమొదటి ఆభరణాల ఎగుమతులను ప్రారంభించింది. ముంబై నుంచి కొరియర్ ద్వారా దీన్ని మొదలుపెట్టింది. ఎయిరిండియా ద్వారా అమెరికాకు కేరట్‌లేన్ ప్లాట్‌ఫామ్ నుంచి మొదటి 4 ఆభరణాలను జిజెఇపిసి ఎగుమతి చేసింది. ఈ ఎగుమతి విలువ 1,000డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ.83వేలు. కొరియర్ విధానంలో ఎగుమతులను ప్రకటించిన యేడాదిలోనే దీన్ని వేగంగా అమలు చేయడం ఆభరణాల రంగం వృద్ధిపై ప్రభుత్వ మద్దతును సూచిస్తుంది. కొరియర్ విధానంలో ఆభరణాల ఎగుమతులు కొత్త మార్కెట్లకు తలుపులు తెరుస్తుంది. అంతే కాకుండా విదేశాల్లోని రిటైల్ స్టోర్, వినియోగదారులను నేరుగా చేరుకునేందుకు వీలవుతుందని జిజెఇపిసి చైర్మన్ విపుల్ షా పేర్కొన్నారు. కొరియర్ ద్వారా ఆభరణాలను ఎగుమతి చేస్తే కార్గో విధానం కంటే 70 శాతం ఖర్చులు తగ్గించే అవకాశం ఉంది. తద్వారా దేశవ్యాప్తంగా అనేక ఆభరణాల వ్యాపారాలు ఇ-కామర్స్ రంగంలోకి ప్రవేశించేందుకు వీలు కల్పిస్తుందని చెప్పారు.



## ఐపిఒకు 'సంహీ హోటల్స్'

**ముంబై, సెప్టెంబరు 9:** ఈ నెల 14న మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ మద్దతుగల సంహీ హోటల్స్ ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 14న పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం ఐపిఒ సెప్టెంబరు 13న తెరవబడుతోంది. రిటైల్‌ఇన్వెస్టర్ల కోసం మూడు రోజుల పాటు అందుబాటులో ఉండనున్న ఐపిఒ సెప్టెంబర్ 18న ముగుస్తుంది. గురుగావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రైస్ బ్యాండ్ ఇంకా ప్రకటించలేదు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం కంపెనీ ఐపిఒ నుంచి రూ.1,200 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. దీనికి ముందు కంపెనీ రూ.1000 కోట్లు సమీకరణను లక్ష్యంగా పెట్టుకుంది. సంహీ హోటల్స్ రూ.1,200 కోట్ల ఐపిఒలో తాజా ఈక్విటీ షేర్ల ఇష్యూతో పాటు ప్రస్తుత ఇన్వెస్టర్లకు చెందిన 1.35 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్‌ఎస్) కూడా ఉంటుందని వెల్లడైంది. ఒఎఫ్‌ఎస్‌లో బ్లూ చంద్ర ప్రైవేట్ లిమిటెడ్ 84.28 లక్షల ఈక్విటీ షేర్లు, గోల్డ్‌మన్ శాక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ 49.31 లక్షల ఈక్విటీ షేర్లు, జిటిఐ కేపిటల్ ఆల్ఫా ప్రైవేట్ లిమిటెడ్ 1.4 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నాయి. 2019లో ఐపిఒకు అనుమతులు పొందినప్పటికీ, కంపెనీ దాదాపు ముందుకు తీసుకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో రూ.750 కోట్లను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.